www.peoplesnews.in

హైదరాబాద్

# పీపుల్స్ న్యూస్

ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 15 సంచిక : 44 సోమవారం, నవంబర్ 10, 2025, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## కేటీఆర్ జీవితంలో అధికారం అనే రేఖ లేదు

**- శ్రీలీల ఐటమ్ సాంగ్ గుర్తుకొస్తోంది: సీఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్ నవంబర్ 09:-** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కేటీఆర్ జాతకంలో అధికార యోగం అనే రేఖే లేదని, ఆయన దశ బాగోలేనప్పుడు తండ్రి కేసీఆర్ ఎన్ని దిశలు మార్చినా ప్రయోజనం ఉండదని ఎద్దేవా చేశారు. పుత్ర వాత్సల్యంతో కేసీఆర్ ధృతరాష్ట్రు డిలా మారారని ఆయన అభివర్ణించారు. రేవంత్ రెడ్డి ఇవాళ హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ మిగతా2లో...





## న్యాయం అందరికీ దక్కే హక్కు..

**- సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్**

## పథకాలు రద్దు చేయడానికి నీ అబ్బ సొమ్మా..?

**- రేవంత్ రెడ్డిని నిలదీసిన కేటీఆర్**




**హైదరాబాద్ నవంబర్ 09:-** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను రద్దు చేయడానికి అది ఏమైనా నీ అయ్య సొమ్మా..? నీ అబ్బ సొమ్మా..? అని కేటీఆర్ నిలదీశారు. ప్రజల సొమ్మును ప్రజలకు ఇవ్వకపోతే రేవంత్ రెడ్డి గల్లాపట్టి యూసుఫ్‌గూడ నడి బజార్లకు గుంజి మీ పైసలు ఇప్పించే జిమ్మేదారి మాది అని కేటీఆర్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భాగంగా యూసుఫ్‌గూడలో నిర్వహించిన బీఆర్ఎస్ రోడ్ షోలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. కొంత మంది ఆకురౌడీలు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని బెదిరిస్తున్నారాట. గెలవ్వక ముందు ఇన్ని నకరాలు ఇస్తున్నారు.. పొరపాటున గెలిస్తే ఈ నేరచరిత్ర వారు మనల్ని బతకనిస్తారా..? భర్తను కోల్పోయిన మాగంటి సునీతను ఓడగొట్టేందుకు మిగతా2లో...

## బిల్ గేట్స్ సహకారంతో వైద్య సేవలు

**● పేదల కోసమే సంజీవిని.. ● ఇంటి వద్దనే చికిత్స: సీఎం చంద్రబాబు**

**గుంటూరు నవంబర్ 09:** "బిల్ గేట్స్ సహకారంతో 'సంజీవిని' పథకాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించాం. రోగులకు ఇంటి వద్దనే చికిత్స అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది" అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. గుంటూరు జిల్లా పెదకాకానిలో శంకర్ కంటి ఆసుపత్రి నూతన భవనం, సూపర్ స్పెషాలిటీ ఐ కేర్ సెంటర్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, "ప్రతి మనిషికి ఆరోగ్యం.. ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత. నాణ్యమైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం ప్రైవేట్ ఆసుపత్రులతో భాగస్వామ్యం చేస్తోంది" అని సీఎం తెలిపారు.కంచి కామకోటి మిగతా2లో...



## శ్రీశైలం వెళ్తుండగా కారు దగ్ధం

**- త్రుటిలో ప్రాణాలతో బయటపడ్డ హైదరాబాద్ కుటుంబం**




## పవన్ కళ్యాణ్‌కు సెల్యూట్ చేసిన కుంకీ ఏనుగులు

**చిత్తూరు జిల్లా పలమనేరులో పర్యటించిన పవన్ కళ్యాణ్**

**కుంకీ ఏనుగుల శిక్షణా శిబిరాన్ని సందర్శన**

**ఏనుగులకు స్వయంగా ఆహారం అందించిన డిప్యూటీ సీఎం**





**చిత్తూరు నవంబర్ 09:-** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ క్షేత్రస్థాయి పర్యటనలను ప్రారంభించారు. ఇందులో భాగంగా ఆదివారం ఆయన చిత్తూరు జిల్లా, పలమనేరులోని కుంకీ ఏనుగుల శిక్షణా శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన శిబిరంలోని ఏనుగులతో ప్రత్యేకంగా గడిపారు. వాటికి స్వయంగా ఆహారం అందించి, గజరాజుల నుంచి మిగతా2లో...

## మోదీ సామ్రాజ్యంపై మా పోరాటం

**- బ్రిటిషర్లపై గాంధీజీ చేసిన యుద్ధం లాంటిదే: ప్రియాంక గాంధీ**






**బీహార్ నవంబర్ 09:-** ప్రధాని నరేంద్ర మోదీ సామ్రాజ్యంపై తమ పార్టీ చేస్తున్న పోరాటం ఒకప్పుడు మహాత్మా గాంధీ బ్రిటిషర్లపై చేసిన స్వాతంత్ర్య సంగ్రామం లాంటిదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా సంచలన వ్యాఖ్యలు చేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం లో భాగంగా శనివారం సీమాంచల్ ప్రాంతంలోని కతిహార్, పూర్నియా, బరారీలలో నిర్వహిం చిన సభల్లో ఆమె ప్రసంగించారు. ప్రధాని మోదీ 'కట్టా' (నాటు తుపాకీ) వంటి పదాలు వాడటంపై ఆమె తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. "ఒకవైపు అహింసకు మిగతా2లో...

## బీహార్ ఎన్నికల ప్రచారానికి తెర..

**న్యూఢిల్లీ: నవంబర్ 09:-** బీహార్ అసెంబ్లీ ఎన్నికల రెండవ దశ ఎన్నికల ప్రచార ఘట్టం ఆదివారం సాయంత్రం ముగిసింది. ఈ దశ పోలింగ్ మంగళవారం జరగనుండగా శుక్రవారం ఫలితాలు వెలువడనున్నాయి. 20 జిల్లాల వ్యాప్తంగా 122 నియోజకవర్గాలలో ఓటింగ్ జరగనున్నది. రెండవ దశలో మొత్తం 1,302 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. వీరిలో 136 మంది(దాదాపు 10 శాతం) మిగతా2లో...

**122 నియోజక వర్గాలకు రేపు పోలింగ్**




## కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌తో ఏపీ మంత్రి నారా లోకేశ్ భేటీ

**పాట్నాలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో లోకేశ్ భేటీ**

**బీహార్ ఎన్నికల వ్యూహాలపై చర్చించిన నేతలు**

**బీహార్ నవంబర్ 09:-** ఎన్డీయే తరఫున బీహార్ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో పాట్నాలో సమా వేశమయ్యారు. బీహార్ ఎన్నికల నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్ప డింది. ఇది కేవలం మర్యాదపూర్వక సమావేశమేనని లోకేశ్ వెల్ల డిం చారు. ఈ భేటీకి సంబంధించిన వివరాలను ఆయన స్వయంగా పం చుకున్నారు.బీహార్ బీజేపీ ఎన్నికల ప్రచార బాధ్యతలు మిగతా2లో...



హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



## మోదీ సామ్రాజ్యంపై మా పోరాటం

(మొదటి పేజీ తరువాయి)

ప్రతీక అయిన 'వందే మాతరం' అంటూనే, మరోవైపు తన పదవి గౌరవానికి భంగం కలిగించేలా ప్రధాని మాట్లాడుతున్నారు. ఇది ఆయన హెూదాకు తగదు" అని ప్రియాంక విమర్శించారు. బీహార్‌లోని ప్రస్తుత దుస్థితికి ఎన్డీయే ప్రభుత్వమే కారణమని ప్రియాంక ఆరోపించా రు. "రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు లేకపోవడం వల్లే యువత ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సి వస్తోంది. పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీని తప్పుగా అమలు చేయడం వల్ల చిన్న, మధ్య తరహా పరిశ్రమలు కుప్పకూలిపోయి ఉద్యోగాలు లేకుండా పోయాయి" అని ఆమె అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రధాని మోదీ తన ఇద్దరు కార్పొరేట్ మిత్రులకు కట్టబెడుతున్నారని ఆమె ఆరోపించారు."70 ఏళ్ల కాంగ్రెస్ పాలన గురించి మాట్లాడే ఎన్డీయే నేతలు ఒకటి గుర్తుంచుకోవాలి. దేశంలో ఐఐటీలు, ఐఐఎంలు, ఎయిమ్స్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలను నిర్మించింది కాంగ్రెస్ ప్రభుత్వాలే" అని ప్రియాంక స్పష్టం చేశారు. ఎన్నికలకు ముందు మహిళలకు రూ.10,000 ఇచ్చి ఓట్లు కొనుగోలు చేసేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని, ఇది వారికి లంచం ఇవ్వడమేనని ఆమె విమర్శించారు. "కార్పొరేట్ సంస్థల రుణాలను మాఫీ చేస్తున్నారు, కానీ పేదలు మాత్రం తమ పిల్లల చదువుల కోసం తీసుకున్న అప్పులకు జీవితాంతం వడ్డీలు కడుతూనే ఉన్నారు" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.దేశ ప్రజలు బీజేపీ, దాని మిత్రపక్షాలపై విసిగిపోయారని, అందుకే అధికారంలో నిలిచేందుకు ఆ పార్టీ ఎన్నికల అక్రమాలకు పాల్పడుతోందని ప్రియాంక ఆరోపించారు. బీహార్‌లో ఏకంగా 65 లక్షల మంది ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించారని ఆమె సంచలన ఆరోపణ చేశారు. ఈ 'ఓట్ల దొంగతనం'లో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, కమిషనర్లు వివేక్ జోషి, ఎస్ఎస్ సంధులకు కూడా భాగస్వామ్యం ఉందని, ప్రజాస్వామ్యాన్ని అణచివేస్తున్నందుకు ప్రజలు వారిని కూడా జవాబుదారీ చేస్తారని హెచ్చరించారు.ఇదిలా ఉండగా, కాంగ్రెస్ ఎంపీ ప్రమోద్ తివారీ మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికల తొలి దశలో ఎన్డీయే భారీగా నష్టపోయిందని, విపక్ష కూటమి 75 నుంచి 80 స్థానాలు గెలుచుకోబోతోందని ధీమా వ్యక్తం చేశారు. చాలా మంది బీజేపీ అభ్యర్థులు ఓటమి పాలవడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు.

## కేటీఆర్ జీవితంలో అధికారం అనే రేఖ లేదు

(మొదటి పేజీ తరువాయి)

ఆధ్వర్యంలో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేటీఆర్ ఎన్నికల ప్రచారం చూస్తుంటే 'పుష్ప' సినిమాలోని శ్రీలీల ఐటమ్ సాంగ్ గుర్తుకొస్తోందని అన్నారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అధోగతి పాలు చేశారని ఆరోపించారు. "వ్యవసాయం, విద్య, వైద్యం.. ఇలా ఏ రంగంలోనూ బీఆర్ఎస్ ప్రభుత్వం విజయం సాధించలేదు. వేల కోట్లు ఖర్చు పెట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఒక్క ఎకరానికైనా నీళ్లు ఇచ్చారా? కానీ మా ప్రభుత్వం కాళేశ్వరం లేకుండానే రికార్డు స్థాయిలో వరి ఉత్పత్తి చేసి చూపించింది" అని తెలిపారు. కల్వకుర్తి, ఎస్-ఎల్‌బీసీ, భీమా, నెట్టెంపాడు వంటి కీలక ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని, ప్రజలకు ఉపయోగపడని కమాండ్ కంట్రోల్ సెంటర్, ప్రగతిభవన్, సచివాలయం వంటి భవనాలు మాత్రమే నిర్మించారని విమర్శించారు.తాము అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ ప్రవేశపెట్టిన ఏ పథకాన్నీ రద్దు చేయలేదని, వాటిని కొనసాగిస్తూనే కొత్త హామీలను అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఎస్సీ వర్గీకరణ, కులగణన, రాష్ట్ర గీతం వంటి హామీలను నెరవేర్చామని గుర్తుచేశారు. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేపట్టిన తొలి రాష్ట్రంగా తెలంగాణను నిలిపామని, ఎవరూ సాహసించని కులగణనను ప్రారంభించామని గర్వంగా చెప్పారు.రాష్ట్రంలోని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై కూడా రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఈ రెండు పార్టీలది ఫెవికాల్ బంధమని, రాష్ట్రానికి వచ్చిన పరిశ్రమలను గుజరాత్‌కు తరలించేం దుకు బీజేపీ నేతలు ప్రయత్నిస్తున్నారని ఆరోపిం చారు. సెమీ కండక్టర్ కంపెనీ తరలింపునకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కాళేశ్వరంపై సీబీఐ విచారణకు ఆదేశించినా, కేంద్రం ఎందుకు దర్యాప్తు ప్రారంభించడం లేదని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ డిపాజిట్ తెచ్చుకుంటే దేశం మొత్తం గెలిచినట్లేనని సవాల్ విసిరారు. "రాసిపెట్టుకోండి.. తెలంగాణలో మరో 8 ఏళ్ల పాటు మా కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుంది. 2028 డిసెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు రావు, 2029 జూన్‌లో దేశవ్యాప్తంగా జమిలి ఎన్నికలు వస్తాయి. 2034 జూన్ వరకు మేమే పాలిస్తాం" అని రేవంత్ రెడ్డి పూర్తి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన పలువురు జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు

## శ్రీశైలం వెళ్తుండగా కారు దగ్ధం

● తృటిలో ప్రాణాలతో

బయటపడ్డ హైదరాబాద్ కుటుంబం

**నాగర్‌కర్నూల్ నవంబర్ 09:-** శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వెళ్తున్న భక్తులు పెను ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకున్నారు. వారు ప్రయాణిస్తున్న కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో అది పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటన నాగర్‌కర్నూల్ జిల్లా, అమ్రాబాద్ మండలం, కృష్ణగిరి (ఈగలపెంట) సమీపంలో చోటుచేసుకుంది. అదృష్టవశాత్తు కారులో ప్రయాణిస్తున్న వారంతా సురక్షితంగా బయటపడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని చిక్కడపల్లికి చెందిన ఆకుల ప్రణవ్‌కుమార్ తన కుటుంబ సభ్యులతో కలిసి కారులో శ్రీశైలం బయలుదేరారు. ఆయనతో పాటు భార్య, కుటుంబ సభ్యులు జయశ్రీ, తేజశ్రీ, శ్రీవల్లి, వాంగ్మయి ఉన్నారు. వారి వాహనం కృష్ణగిరి గ్రామ సమీపానికి రాగానే ఇంజిన్ నుంచి పొగలు రావడం మొదలైంది.దీన్ని గమనించిన ప్రణవ్‌కుమార్ వెంటనే అప్రమత్తమై కారును రోడ్డు పక్కన ఆపి, కుటుంబ సభ్యులందరినీ కిందకు దించేశారు. వారు కిందకు దిగిన కొద్దిసేపటికే కారు నుంచి పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. చూస్తుండగానే కారు పూర్తిగా కాలి బూడిదైంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. డ్రైవర్ అప్రమత్తత వల్లే పెను ప్రమాదం తప్పిందని ఎస్సై జయన్న తెలిపారు.

## న్యాయం అందరికీ దక్కే హక్కు..: సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్

**న్యూఢిల్లీ, నవంబర్ 09:** న్యాయం అనేది కొద్ది మందికి మాత్రమే దక్కే ప్రత్యేకాధికారం కాదని, అది అందరికీ దక్కే హక్కని భారత ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ అన్నారు. సమాజంలోని అంచులలో నిలబడి ఉన్న చివరి వ్యక్తికి కూడా న్యాయం వెలుగు చేరేలా చూడటం న్యాయమూర్తులు, న్యాయవాదుల విధి అని ఆయన నొక్కి చెప్పారు. మీరు ఒక్క రోజు ఏదైనా గ్రామాన్నో, జైలునో సందర్శించి అక్కడి వారితో మాట్లాడండి.అప్పటి వరకు ఎవరూ తమ వద్దకు రాని, బాధలో ఉన్న ఆ వ్యక్తుల జీవితాన్ని మీ మాటలు మార్చేసే అవకాశం ఉందని ఆయన అన్నారు. అందరికీ న్యాయ సహాయం, న్యాయం అందుబాటులోకి తీసుకురావడంలో శాసనసభ, కార్య నిర్వాహక వ్యవస్థ, న్యాయ వ్యవస్థ ఉమ్మడి బాధ్యత ఉందన్న విషయాన్ని ప్రధాని మోదీ ఈ సభకు హాజరు కావడం పునరుద్ఘాటిస్తున్నదని సీజేఐ అన్నారు.**న్యాయం పొందడం వివేకవంతమైన హక్కు** న్యాయం పొందే అవకాశం అనే భావన ఒక నిర్జీవమైన, కల్పిత సిద్ధాంతం కాదని, అది నిరంతరం సంరక్షించాల్సిన సంస్థాగత బలం, వృత్తి నైపుణ్యం, కరుణతో కూడిన సంబంధాల ద్వారా పోషించాల్సిన ఒక వివేకవంతమైన హక్కు అని ఈ నెలలో భారత ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించనున్న జస్టిస్ సూర్య కాంత్ అన్నారు.'న్యాయాన్ని అందించే విధానాన్ని పటిష్ఠం చేయడం' అనే జాతీయ సదస్సు ముగింపు సమావేశంలోప్రసంగిస్తూ న్యాయ సహాయ విభాగం (నల్సా) చేపట్టిన కొత్త కార్యక్రమాన్ని ప్రశంసించారు. ఈ వ్యవస్థ వ్యక్తిగతంగా, తరచుగా, విభిన్నంగా జరిగే న్యాయ ప్రతినిధిత్వ విధానాన్ని వదిలి బాధ్యతాయుతమైన రక్షణ వ్యవస్థ వైపు మార్పుకు సూచిక అని అన్నారు.

## బిల్ గేట్స్ సహకారంతో వైద్య సేవలు

(మొదటి పేజీ తరువాయి)

పీఠాధిపతి జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతి స్వామీజీ ఆశీస్సులతో నడుస్తున్న ఈ ఆసుపత్రి పేదలకు ఉచిత కంటి చికిత్స అందించడంలో విశేష సేవలు అందిస్తోందని ముఖ్య మంత్రి ప్రశంసించారు.అసుపత్రి ప్రాంగణాన్ని సందర్శించిన చంద్రబాబు, నూతన సూపర్ స్పెషాలిటీ విభాగంలో లభ్యమయ్యే లేజర్ చికిత్సలు, రెటినా సర్జరీలు, కార్నియా ట్రాన్స్‌ప్లాంటేషన్ వంటి అధునాతన సౌకర్యాలను పరిశీలించారు. 100 పడకల సామర్థ్యంతో రూపొందిన ఈ భవనం రోజుకు వందలాది మంది రోగులకు సేవలందించగలదని పేర్కొన్నారు.శంకర్ ఐ ఫౌండేషన్ ప్రతి సంవత్సరం 30,000 కంటి పరీక్షలు, సర్జరీలు నిర్వహించడమే కాకుండా ఐ బ్యాంక్ ద్వారా కార్నియా దానాలను ప్రోత్సహించడం అభినందనీయమని ముఖ్యమంత్రి ప్రశంసించారు. జగద్గురు శ్రీ విజయేంద్ర సరస్వతి స్వామీజీ, ఫౌండర్ , మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ ఆర్.వి. రమణి, కేంద్ర సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర రావు, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర, కలెక్టర్ తమీం అన్సారియా, ఆసుపత్రి డైరెక్టర్లు మురళీకృష్ణ, జెకె రెడ్డి పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికీ 'సైబర్ సింబా'



**హైదరాబాద్ నవంబర్ 09:-** సైబర్ నేరగాళ్లు సృష్టించే ఉచ్చులో చిక్కుకుని అమాయక ప్రజలు ఏటా వేల కోట్లు నష్టపోతున్నారు. ఒక్క తెలం గాణలోనే లక్షల సంఖ్యలో సైబర్ నేరాలు నమోదవ ుతుండగా, ఆర్థిక, మానసిక నష్టాలను ఎదుర్కొంటున్న వారి సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది.ఈ నేపథ్యం లో, పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజల్లో అప్రమత్తత పెంచేందుకు హైదరాబాద్ సిటీ పోలీసులు ప్రత్యేక అవగాహన డ్రైవ్‌ను ప్రారంభించారు. భాగంగా సిటీ కమిషనర్ వి.సి. సజ్జనార్ , తెలంగాణ డీజీపీ బి.శివధర్ రెడ్డి కలి సి "జాగృత హైదరాబాద్ - సురక్షిత హైదరాబాద్" పేరుతో సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా 'సైబర్ సింబా' లోగో, క్యూ.ఆర్. కోడ్ ను ఆవిష్కరించారు. ఈ 'సైబర్ సింబా' లోగో డిజిటల్ విజిలెన్స్ కు ప్రతీకగా నిలుస్తుందని వారు తెలిపారు. అలాగే, ఈ అవేర్‌నెస్ కార్యక్రమంలో పాల్గొన్న ఉత్సాహభరిత వాలంటీర్లకు సైబర్ సింబా బ్యాడ్జ్‌లును అందజేశారు.ప్రతి ఇంట్లో ఒక 'సైబర్ సింబా' ఉండేలా చూడడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు ఒక డిజిటల్ రక్షకుడిగా మారేలా ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ అవగాహన కార్యక్రమం చేపట్టినట్లు తెలి పారు. డిజిటల్ ప్రపంచంలో భద్రత పట్ల అలసత్వం వీడి, సైబర్ భద్రతను రోజువారీ అలవాటుగా మార్చు కుందాం అని ప్రజలకు పిలుపునిచ్చారు. అక్టోబర్‌లోనే 55 మంది కేవలం అక్టోబర్ నెలలోనే హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు దేశవ్యాప్తంగా ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహించారు. ఈ దాడుల్లో మొత్తం 55 మంది నిందితులను అరెస్టు చేసి, బాధితులకు రూ. 62,34,4 46/- భారీ మొత్తాన్ని రిఫండ్ చేశారు. అరెస్టు చేసిన నిందితుల వద్ద 61 బ్యాంక్ ఖాతాలు గుర్తించగా, వాటి ద్వారా దాదాపు రూ.107 కోట్లు విలువైన లావాదేవీలు జరిగినట్లు దర్యాప్తులో తేలింది.

## పవన్ కల్యాణ్‌కు సెల్యూట్ చేసిన కుంకీ ఏనుగులు

(మొదటి పేజీ తరువాయి)

ఆశీర్వాదం తీసుకున్నారు.పవన్ పర్యటన సందర్భంగా, కుంకీ ఏనుగులతో పరేడ్ నిర్వహించారు. కుంకీ ఏనుగులు పవన్ కు సెల్యూట్ చేశాయి. పవన్ కూడా గజరాజుల నుంచి వందనం స్వీకరించి, వాటికి అభివాదం చేశారు. కాగా, పవన్ కుంకీ శిబిరంలోని ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం అటవీ శాఖ ఉన్నతాధికారులతో ప్రత్యేకంగా సమీక్షా సమావేశం నిర్వహించారు. కుంకీ ఏనుగుల సంరక్షణ, శిక్షణ, వాటి బాగోగుల కోసం తీసుకుంటున్న చర్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అటవీ ప్రాంతాల్లో వన్యప్రాణుల దాడులను నివారించేందుకు కుంకీ ఏనుగు లను వినియోగిస్తున్న తీరు, వాటికి కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు శిబిరం పనితీరును, తాము చేపడుతున్న కార్యక్రమాలను మంత్రి పవన్ కల్యాణ్‌కు వివరించారు. రాష్ట్రంలో అటవీ సంరక్షణ, వన్యప్రాణుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై మంత్రి అధికారులకు పలు సూచనలు చేసినట్లు సమాచారం.

## కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌తో ఏపీ మంత్రి నారా లోకేశ్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

చూస్తున్న ధర్మేంద్ర ప్రధాన్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయినట్లు లోకేశ్ తెలిపారు. బీహార్‌లో ఎన్డీఏ కూటమి విజయం కోసం ప్రధాన్ అహరహం శ్రమిస్తున్నారని ఆయన కొనియాడారు. "గతేడాది జరిగిన హర్యానా, ఒడిశా ఎన్నికల్లో బీజేపీ గెలుపులో ప్రధాన్ గారు కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు బీహార్‌లో మరోమారు ఎన్డీఏ సర్కారును గెలిపించేందుకు ఆయన చేస్తున్న నిర్మాణాత్మక కృషిని ఈ సందర్భంగా అభినందించాను" అని లోకేశ్ పేర్కొన్నారు.బీహార్‌లో మరోసారి ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని నారా లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు ఎన్డీఏ పాలన వైపే మొగ్గు చూపుతున్నారని, ఎన్నికల ఫలితాలు కూటమికి అనుకూలంగా ఉంటాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

## బీహార్ ఎన్నికల ప్రచారానికి తెర..

(మొదటి పేజీ తరువాయి)

మహిళలు ఉండగా 45,399 పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ జరగనున్నది. రెండవ దశలో పోలింగ్ జరగనున్న 122 స్థానాలు బీహార్‌లోని మధ్య, పశ్చిమ, ఉత్తర ప్రాంతాల్లో ఉన్నాయి.బీజేపీకి సంప్రదాయకంగా తిర్హుత్, సారణ్, ఉత్తర మిథిలాంచల్ ప్రాంతాలలో గట్టి పట్టు ఉంది. బీజేపీ మిత్రపక్షమైన జేడీయూకు భాగల్‌పూర్ ప్రాంతంలో మంచి ఆదరణ ఉంది. ఇక విపక్ష మహాఘట్‌బంధన్‌కు మగధ్ ప్రాంతంలో బలమైన పునాది ఉంది. ఈ ప్రాంతం పరిధిలో గయ, ఔరంగాబాద్, నావడ, జెహనాబాద్, అర్వాల్ ఉన్నాయి.

## పథకాలు రద్దు చేయడానికి నీ అబ్బ సొమ్మా..?

(మొదటి పేజీ తరువాయి)

అనేక ప్రయత్నాలు చేస్తున్నాడు రేవంత్ రెడ్డి. ఇప్పటి వరకు 250 కోట్లు ఖర్చు పెట్టిందదు. షేక్ పేటలో 6 వేలు, యూసుఫ్‌గూడలో 5 వేలు, ఎర్రగడ్డలో 4 వేలు, బోరబండలో 6 వేలు ఇంటింటికి పంపుతున్నా డు. గమ్మత్తు ఏంటంటే ఈ డబ్బుల్లో కూడా కిందిస్థాయి నేతలు కమీషన్లు కొట్టి 2 వేలు ఇచ్చారట. ఈ పైసలు నాలుగు రోజుల్లో అయిపో తాయి.. వీటి కోసం ఆలోచించొద్దు.. మీ జీవితం గురించి ఆలోచించండి అని కేటీఆర్ సూచించారు.కాంగ్రెస్ ఓడిపోతుందని సర్వేల్లో తేలేసరి కి 14 మంది మంత్రులు తిరుగుతున్నారు. సీఎం కాలికి బలపం కట్టుకుని తిరుగుతున్నడు.. ఇవాళ మీట్ ది ప్రెస్ పెట్టి ఆయన ఫ్రస్టేషన్ అంతా తీసుకుంటుండు. జూబ్లీహిల్స్‌లో గెలిచినా, ఓడినా 2034 దాకా ఆయనే సీఎం అట. రాసిపెట్టుకోండి కాంగ్రెస్ ఉంటంది అంటుండు. నువ్వు గుర్తు పెట్టుకో రేవంత్ రెడ్డి.. నవంబర్ 14న జూబ్లీహిల్స్ కొట్టే దెబ్బతో నీకు ఏమైతదో, నీ కుర్చీ ఉంటదో, ఊడిపోతదో యాదిపెట్టుకో. రేవంత్ రెడ్డి ఇచ్చే నాలుగు వేలు, ఆరు వేలకు ఆశపడితే మీరే మోసపోతరు గోస పడుతరు. రెండేండ్ల కింద మోసపోయాం.. ఇప్పటికే అవస్థలు పడుతున్నాం. కుక్కర్లు పంచుతున్నారట. చీరలు పంచుతున్నారట. పైసలు పంచుతున్నారట.. ప్రభుత్వాన్ని నడిపితే సీదా కొట్లాడు.. ఆ దమ్ము లేదు.. దిగజారి పోయి మాట్లాడుతున్నడు అని కేటీఆర్ ధ్వజమెత్తారు.

## అభివృద్ధి కోసం చంద్రబాబు, వైఎస్ విధానాలను ఫాలో అవుతున్నాం: రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ నవంబర్ 09:-** తెలంగాణ అభివృద్ధికి ఉమ్మడి రాష్ట్రంలో నాటి ముఖ్యమంత్రులు చంద్రబాబు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి అవలంభించిన విధానాలను తమ ప్రభుత్వం కొనసాగిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొ న్నారు. వారి హయాంలో ఐటీ, ఫార్మా రంగాలకు విశేష ప్రాధా న్యం దక్కిందని గుర్తుచేశారు. ఐటీ రంగానికి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి వేసిన పునాది హైదరాబాద్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిం చిందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ఆదివారం హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిం చిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమం లో రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు.కాంగ్రెస్ ముఖ్యమంత్రుల నిర్ణయాలు హైదరాబాద్ అభివృద్ధికి బాటలు వేశాయని రేవంత్ రెడ్డి చెప్పారు. నగరం నాలెడ్జ్ సిటీగా మారిందంటే కారణం గతంలో కాంగ్రెస్ సీఎం లు తీసుకున్న నిర్ణయాలేనని అన్నారు. అభివృద్ధిలోనే కాదు.. సంక్షేమంలోనూ కాంగ్రెస్ ముఖ్యమంత్రులు తమ ముద్ర వేశారని వివరించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో వచ్చిన శంషాబాద్ ఎయిర్‌పోర్టు, ఓఆర్ఆర్ కూడా కీలకంగా మారాయన్నారు.

# మేడారం రైతులకు ఇంచర్లలో ఇళ్ల స్థలాలు



ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 09(పీపుల్స్ న్యూస్):మేడారం మాస్టర్ ప్లాన్ లో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు ములుగు మండలం ఇంచర్ల శివారులో ఇళ్ల స్థలాలు కేటాయించాలని అధికారులు నిర్ణయించారు గద్దెల విస్తరణ ఇతర నిర్మాణాల కోసం సుమారు 40 మంది భూములు అవసరం పడ్డాయి వారికి పరిహారంతో పాటు 120 గజాల చొప్పున స్థలం ఇవ్వాలని నిర్ణయించారు మండలంలోని 1/70 యాక్ట్ అమల్లో ఉండడంతో అక్కడ స్థలం కేటాయించడం వీలు కాలేదు దీంతో ఇంచర్ల వద్ద సర్వే నెం 31 లోని ప్రభుత్వ స్థలాన్ని ఎంపిక చేశారు

# ఎమ్మెల్యే గండ్రకు శుభాకాంక్షలు తెలిపిన విద్యార్థి బండి నితిన్ గౌడ్



రేగొండ,నవంబర్9(పీపుల్స్ న్యూస్): భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు బర్త్ డే వేడుకలను పురస్కరించుకొని రేగొండ మండల కేంద్రానికి చెందిన విద్యార్థి బండి నితిన్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఎమ్మెల్యే గండ్ర బర్త్ డే వేడుకలను తెలుసుకున్న విద్యార్థి బండి నితిన్ గౌడ్ తన మిత్రబృందంతో వెళ్లి బర్త్ డే విషెస్ తెలిపారు. ప్రజా సంక్షేమమే ముందుకు నడుస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్తన్న నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ దేవుళ్లను కోరుకున్నట్లు తెలిపారు. నితిన్ గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గండ్ర రాజకీయాల్లో యువతకు ఆదర్శంగా నిలుస్తూ యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపునిస్తున్న సందర్భంగా ఎందరో యువకులు ఆకర్షితులై ఎమ్మెల్యే గండ్ర పార్టీ అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని కోరడం తనకు స్ఫూర్తినిస్తుందన్నారు.

# చియా సీడ్స్ వల్ల వచ్చే సైడ్ ఎఫెక్ట్స్, సరిగ్గా వాడకపోతే సమస్యలు తప్పవు

చియా సీడ్స్ లో ఎన్నో పోషకాలుంటాయి. వీటిని రెగ్యులర్ గా తీసుకుంటే ఆ పోషకాలన్నీ శరీరానికి అందుతాయి. ముఖ్యంగా బరువు తగ్గాలనుకునే వారు వీటిని రోజూ తీసుకుంటే ఫలితాలు త్వరగా కనబడతాయి. ఇన్ని ప్రయోజనాలు ఉన్నప్పటికీ చియా సీడ్స్ తో మాత్రం తప్పనిసరిగా అప్రమత్తంగా ఉండాలని ఎక్స్ పర్ట్స్ వారిస్తున్నారు. ఎక్కువ మోతాదులో తీసుకోవడం వల్ల సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయని చెబుతున్నారు. మరి చియా సీడ్స్ అతిగా తీసుకోవడం వల్ల వచ్చే అనర్థాలేంటో వివరంగా తెలుసుకోండి.ఈ మధ్య కాలంలో ఆరోగ్యకరమైన ఆహారం తీసుకునేందుకు చాలా మంది ఆసక్తి చూపిస్తున్నారు. కొలెస్ట్రాల్, బరువు తగ్గించుకునేందుకు అన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ ప్రయత్నంలో భాగంగానే డైట్ లో మార్పులు చేర్పులు చేసుకుంటున్నారు. ముఖ్యంగా రకరకాల సీడ్స్ కి ప్రాధాన్యం ఇస్తున్నారు. అందులో తప్పనిసరిగా కనిపించేవి చియా సీడ్స్.ఇందులో ఎన్నో పోషకాలున్నాయి. ముఖ్యంగా బరువు తగ్గడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. నీటిలో నానబెట్టి తీసుకుంటే మలబద్ధకం సమస్య కూడా తీరిపోతుంది. ఇన్ని ఉపయోగాలు ఉన్నప్పటికీ సరైన విధంగా వీటిని వాడడం తెలియకపోతే సైడ్ ఎఫెక్ట్స్ తప్పవు అని హెల్త్ ఎక్స్ పర్ట్స్ వారిస్తున్నారు. మోతాదు మించి వాడడం వల్ల లాభాల కన్నా నష్టాలే ఎక్కువగా ఉంటాయని చెబుతున్నారు. మరి చియా సీడ్స్ కారణంగా వచ్చే దుష్ప్రభావాలు ఏంటో తెలుసుకుందాం.?చియా సీడ్స్ అనగానే అందరూ చెప్పేమాట ఇదో సూపర్ ఫుడ్ అని. అలా అనడానికి కారణాలున్నాయి. ఎందుకంటే చియా సీడ్స్ లో ఫైబర్ అధికంగా ఉంటుంది. దీంతో పాటు ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్స్, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. ఇన్ని పోషకాలున్నాయి కదా అని ఎక్కువ మోతాదులో తీసుకుంటే మాత్రం సైడ్ ఎఫెక్ట్స్ తప్పవు. ముఖ్యంగా ఎలా తీసుకోవాలో ఓ అవగాహన లేకుండా తింటే చాలా సమస్యలు వస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.అందుకే వీటిని తినే విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. చియా సీడ్స్ వల్ల వచ్చే సైడ్ ఎఫెక్ట్స్ లో ముందుగా మాట్లాడుకోవాల్సింది జీర్ణ సమస్యల గురించే. మామూలుగా అయితే ఇందులో ఫైబర్ ఉంటుంది. ఆహారం త్వరగా జీర్ణం కావడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. కానీ ఎక్కువగా తీసుకుంటే మాత్రం ఇబ్బందులు తప్పవు. ముఖ్యంగా సరిగ్గా నీరు తీసుకోకుండా కేవలం చియా సీడ్స్ ని అధికంగా తినడం వల్ల పొట్ట ఉబ్బరం, గ్యాస్, మలబద్ధకం లాంటి సమస్యలు వచ్చే అవకాశాలున్నాయి. పొట్టలో నొప్పి వచ్చి ఇబ్బంది పడాల్సి వస్తుంది.సాధారణంగా చియా సీడ్స్ ని నీటిలో నానబెట్టి మాత్రమే తినాలని సూచిస్తుంటారు వైద్యులు. అందుకు ఓ కారణం ఉంది. నీటిలో ఈ సీడ్స్ వేసినప్పుడు మెల్లగా అదో జెల్ మాదిరిగా తయారవుతుంది. అప్పుడు తిన్నా ఎలాంటి ఇబ్బంది లేకుండా సులువుగా జీర్ణం అవుతుంది. కానీ..కొంత మంది తెలియకుండా నీటిలో నానబెట్టకుండా నేరుగా వీటిని తింటూ ఉంటారు. ఇలా తిన్నప్పుడు అవి సరిగ్గా జీర్ణం కావు. పదేపదే గొంతులోకి వచ్చినట్టుగా అవుతాయి. అంతే కాదు. ఇలా పొడిగా తినడం వల్ల నాలుక కోసుకుపోయినట్టుగా కూడా అవుతుంది. అందుకే తప్పనిసరిగా వీటిని నీటిలో నానబెట్టాల్సి ఉంటుంది. ఇక చియా సీడ్స్ ని చాలా మంది పాల ఉత్పత్తులతో కలిపి తింటూ ఉంటారు. మామూలుగానే నీటిలో వేసినప్పుడు ఈ గింజలు ఉబ్బుతాయి. జెల్ గా మారతాయి. అయితే..పాలు, లేదా పాల ఉత్పత్తులతో కలిపినప్పుడు ఇవి మరింత మందంగా తయారవుతాయి. ఫలితంగా వీటిని తినడానికి చాలా ఇబ్బందిగా అనిపిస్తుంది. అంతే కాదు. ఇవి మందంగా తయారవడం వల్ల తొందరగా జీర్ణం కూడా కావు. ఫలితంగా పొట్ట అంతా పట్టేసినట్టుగా తయారవుతుంది.ఇందాకే చెప్పుకున్నట్టుగా చియా సీడ్స్ లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవి గుండెకి చాలా మంచి చేస్తాయి. ఎందుకంటే..బ్లడ్ ప్రెజర్ ని తగ్గించడంలో ఇవి ఎంతో తోడ్పడతాయి. చియా సీడ్స్ అందరికీ మంచివే అయినా లోబీపీతో ఇబ్బందులు పడుతున్న వారిలో మాత్రం సైడ్ ఎఫెక్ట్స్ కి దారి తీస్తుండవచ్చు. ఎందుకంటే చియా సీడ్స్ కారణంగా బ్లడ్ ప్రెజర్ తగ్గుతుంది. ఇప్పటికే లోబీపీ సమస్యకు మందులు వాడుతున్న వారు చియా సీడ్స్ తింటే బీపీ మరింత పడిపోతుంది. ఇది చాలా ప్రమాదకరం. అందుకే లోబీపీ ఉన్న వారు ఎట్టి పరిస్థితుల్లోనూ చియా సీడ్స్ ని తినకూడదు. మరో ముఖ్యమైన విషయం ఏంటంటే..చియా సీడ్స్ లో ఫైబర్ అధికంగా ఉంటుంది. అయితే చాలా మంది వెజిటబుల్ సలాడ్ తో పాటు చియా సీడ్స్ తీసుకుంటారు. అయితే ఫైబర్ ఎక్కువగా ఉండే కూరగాయలతో పాటు చియా సీడ్స్ తీసుకుంటే ఫైబర్ కంటెంట్ ఎక్కువైపోతుంది. దీని వల్ల జీర్ణ వ్యవస్థపై ప్రభావం పడుతుంది.చియా సీడ్స్ లో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ కేవలం బ్లడ్ ప్రెజర్ ని తగ్గించడమే కాదు. రక్తాన్ని కూడా పల్చగా మార్చేస్తుంది. ఇప్పటికే ఈ సమస్య ఉండి మెడిసిన్ వేసుకుంటున్న వారు చియా సీడ్స్ అతిగా తింటే రక్తం మరీ పల్చగా మారిపోయే ప్రమాదం ఉంటుంది. కొన్ని సార్లు ఇది బ్లీడింగ్ అయ్యే ముప్పు కూడా ఉంటుంది. అంతే కాదు. కొన్నిరకాల పండ్లతో కలిపి చియా సీడ్స్ అసలు తీసుకోకూడదు. అసిడిక్ నేచర్ ఎక్కువగా ఉండే పండ్లతో కలిపి అసలు తినకూడదు. అంటే సిట్రస్ ఫ్రూట్..నారింజ, ద్రాక్ష లాంటి పండ్లతో కలిపి తిన్నప్పుడు జీర్ణ సమస్యలు ఎక్కువగా వచ్చే అవకాశాలుంటాయి. వీటిలో ఉండే అసిడిటీ పొట్టలో ఉబ్బరం, గ్యాస్ కి దారి తీస్తాయి. అందుకే వీలైనంత వరకూ ఈ పండ్లతో కలిపి తినకపోవడమే మంచిది. అయితే అరటి పండ్లు, యాపిల్స్ తో కలిపి తీసుకుంటే మాత్రం ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ రావు అని ఎక్స్ పర్ట్స్ చెబుతున్నారు.కొంత మందికి చియా సీడ్స్ తినడం వల్ల అలెర్జీ వచ్చే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా చర్మంపై దద్దులు వస్తాయి. దీంతో పాటు కళ్లలో నుంచి నీరు కారడం కూడా తలెత్తుతుంది. ముఖ్యంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు పడతారు. కొంత మందికి ఆవాలు, నువ్వులు కూడా పడవు. వెంటనే అలెర్జీ వచ్చేస్తుంది. అలాంటి వాళ్లు వీలైనంత వరకూ చియా సీడ్స్ కి దూరంగా ఉండడమే మంచిది. ఇక చియా సీడ్స్ లో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. డైట్ లో ఉన్న వారు మరీ అతిగా ఈ సీడ్స్ తినడం వల్ల కేలరీలు ఎక్కువయ్యే ప్రమాదం ఉంటుంది. ఫలితంగా క్రమంగా బరువు పెరుగుతారు. సరైన ఫిజికల్ యాక్టివిటీ లేకుండా చియా సీడ్స్ అతిగా తీసుకుంటే బరువు పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

# కల్లుగీత కార్మికుల హక్కుల కోసం మొకుముత్తాదులతో ఉద్యమిస్తాం



కల్లు గీత కార్మికసంగం నూతన జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక.
నూతన జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షులుగా పులి నర్సయ్య గౌడ్
అధ్యక్షులు గా గుండెబోయిన రవిగౌడ్
కార్యదర్శి గా బుర్ర శ్రీనివాస్ గౌడ్

ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 09(పీపుల్స్ న్యూస్) :జిల్లా ఉపాధ్యక్షులు రంగు సత్యనారాయణ గౌడ్. పులి రమేష్ గౌడ్ గాజుల ఈశ్వర్ గౌడ్ సహాయ కార్యదర్శి లుగా చిక్క అశోక్ గౌడ్ రుద్ర బోయిన మల్లేష్ గౌడ్ ఉయ్యాల మధుకర్ గౌడ్ మామిండ్ల సంపత్ గౌడ్. కమిటీ సభ్యులు గా మునిగాల సురేష్ గౌడ్ తాటి లచ్చులు గౌడ్ గద్దం రాజ మొగిలి గౌడ్. మూల రత్నాకర్ గౌడ్ బొమ్మగాని గనేష్ గౌడ్ నక్క యాకయ్య గౌడ్ మొత్తం 16మంది తో జిల్లా కమిటీ వేయడం జరిగింది.ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్అధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్ కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతు కల్లు గీత కార్మికుల హక్కుల కోసం ఉద్యమిస్తామని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల హమలు కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తామని వారు అన్నారు.



# శ్రీ బుగులోని వెంకన్న జాతర ఆదాయం రు.12 లక్షల 22 670

**ఈవో బిల్లా శ్రీనివాస్ జాతర చైర్మన్ గంగుల రమణారెడ్డి వెల్లడి.**

రేగొండ,నవంబర్ 9(పీపుల్స్ న్యూస్):గత వారం రోజుల నుంచి అత్యంత వైభవంగా జరిగిన శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర ఆదాయం రు.12 లక్షల 22 వేల 670 ఆదాయం భక్తులకు సమర్పించిన హుండీల ద్వారా వచ్చిందని ఆలయ ఈవో బిల్లా శ్రీనివాస్, జాతర చైర్మన్ గంగుల రమణారెడ్డి లు తెలిపారు. రేగొండ మండలం తిరుమలగిరి గ్రామ శివారు లో నవంబర్ 4 నుంచి 9 వరకు జరిగిన శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర ఆదాయం సమకూరిందని, ఈ సంవత్సరం రు. 2000 ఆదాయం తగ్గిందన్నారు.మండలంలోని తిరుమలగిరి గ్రామ శివారులో కొండల్లో వెలసిన శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి వారి జాతరలో ఆదివారం హుండీలను దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ జాతర చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ ఎన్ కవిత, ఎస్సైలు కే రాజేష్, త్రీ లోక్ నాథ్ రెడ్డి గ్రామ పుర ప్రముఖుల ఆధ్వర్యంలో ఈవో శ్రీనివాస్, జాతర చైర్మన్ గంగుల రమణారెడ్డి సమక్షంలో హుండీల లో భక్తులు వేసిన ఆదాయాన్ని లెక్కించారు. ఈ



జాతర సంవత్సరం రూ. 12,22,670/- (పన్నెండు లక్షల ఇరవై రెండు వేల ఆరు వందల డెబ్బై రూపాయలు) భారీ ఆదాయాన్ని సమకూర్చిందన్నారు. స్వామివారిఆదాయ వివరాలు..
హుండీ: రూ. 5,99,709/-,
టెండర్లు: రూ. 3,18,000/-,
ప్రత్యేక దర్శనం: రూ. 2,39,900/-,అర్చన: రూ. 17,750/- కేశ ఖండన: రూ. 18,250/- తై బజార్: రూ. 22,150/-గండ దీపం: రూ. 3,890/-విరాళాలు: రూ. 3,021/-సమకూరగా మొత్తం ఆదాయం: రూ. 12,22,670/-
కానుకలు:నగదుతో పాటు, భక్తులు 2 గ్రాముల బంగారం మరియు 208 గ్రాముల మిశ్రమ వెండిని కూడా స్వామి వారికి కానుకగా సమర్పించినట్లు జాతర ఈవో బిల్ల శ్రీనివాస్, చైర్మన్ గంగుల రమణారెడ్డి తెలిపారు.

# చెంచుపల్లిలోఎమ్మెల్యే గండ్ర సత్తన్న బర్త్డే వేడుకలు

**సత్తన్న వీరాభిమాని కిరణ్ చే విద్యార్థులకు సైకిల్ లో పంపిణీ.**

రేగొండ,నవంబర్9(పీపుల్స్ న్యూస్):భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు బర్త్డే వేడుకలను పురస్కరించుకొని ఆదివారం గండ్ర సత్తన్న వీరాభిమాని జిల్లా కాంగ్రెస్ యువ నాయకులు మొట్టే కిరణ్ ఆధ్వర్యంలో చెంచుపల్లిలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే గండ్ర పుట్టినరోజు సందర్భంగా చెంచుపల్లి గ్రామానికి చెందిన విద్యార్థులకు నాలుగు సైకిళ్లు, 50 బ్యాగులతో పాటు పెన్నులను కిరణ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు కలిసి అందజేశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడే ఎమ్మెల్యే గండ్ర



నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో ఉండాలని మరింత అభివృద్ధికి కృషి చేసేలా భగవంతుడు చూడాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పుల్లూరి బాబురావు, జిల్లా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గూటోజు కిష్టయ్య, ఉమ్మడి రేగొండ మండల పార్టీ అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య, సూధన బొయిన ఓం ప్రకాష్, మటక సంతోష్, పాత పెల్లి సంతోష్,బండారి రవి,చిగురు మామిడి కుమారస్వామి, బోయిని కుమార్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రోజుకి ఎన్నిసార్లు తినడం మంచిది, ఎక్కువసార్లు తినాలా తక్కువసార్లు తినాలా, షుగర్ ఉన్నవారు ఎలా తింటే షుగర్ లెవల్స్ పెరగవు

ప్రతీ విషయంలోనూ అందరికీ బిన్నాభిప్రాయాలు ఉన్నట్లు ఫుడ్ విషయంలోనూ అంతే. ఒకరు రోజుకి రెండు పూటలా తినాలని చెబితే మరొకరు, మూడుపూటలా తింటే ఆరోగ్యానికి మంచిదని చెబుతారు. అసలు. హెల్దీగా ఉండాలంటే రోజుకి ఎన్నిసార్లు తినాలి. ఆ ఆహారం కూడా ఉదయం, సాయంత్రం ఎప్పుడు తింటే మంచిది. ఇలాంటి విషయాలన్నీ తెలుసుకుని తీరాలి, బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్ ఏ టైమ్‌కి చేయాలి. ఎలా తింటే చక్కగా పనిచేస్తాయి. ఆరోగ్యంగా ఉంటారు. షుగర్ ఉన్నవారు తినే విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. ఆరోగ్యంగా ఉండాలంటే ఆరోగ్యకరమైన ఫుడ్ తీసుకోవడం మాత్రమే కాదు. తినే ఆహారాన్ని ఆరోగ్యకరమైన రీతిలో తీసుకోవాలి. తినే ఆహారం ఎప్పుడు తినాలి, ఎలా తినాలి, ఏయే టైమ్‌లో తినాలి. రోజుకి ఒకసారి తినాలా, రెండు సార్లు తినాలా, అసలు ఎన్నిసార్లు తింటే హెల్దీగా ఉంటాం ఇలాంటి విషయాలన్నీ తెలుసుకుని తీరాలి.ఇదే విషయంలో ఒక్కొక్కరిది ఒక్కో అలవాటు. కొంతమంది రోజుకి రెండుసార్లు తింటే.. మరికొంత మంది మూడుసార్లు, ఇక ఎక్కువసార్లు తక్కువతక్కువ మొత్తంలో తినడం మంచిదని మరికొంతమంది నాలుగుసార్లు, ఆ పైనే తింటారు. నిజానికీ ఆరోగ్యాన్ని కాపాడడంలో రోజుకి ఎన్నిసార్లు తింటే మంచిదో తెలుసుకోండి.చాలా మంది నిపుణుల ప్రకారం, బ్రేక్‌ఫాస్ట్ రోజూ కచ్చితంగా చేయాలి. దీనిని తీసుకోవడం వల్ల బాడీలోని కొలెస్ట్రాల్ కరుగుతుంది. రాత్రంతా ఫుడ్ లేకుండా ఉన్న బాడీకి బ్రేక్‌ఫాస్ట్ ఫ్యూయల్‌ని అందించినట్లుగా ఉంటుంది. దీంతో బాడీ యాక్టివ్‌గా మారుతుంది. నీరసంగా ఉండదు. అయితే, బ్రేక్‌ఫాస్ట్ తప్పనిసరి అని తెలిసినప్పుడు, అందులో ఏం తినాలో కూడా స్పష్టంగా తెలిసి ఉండాలిగా. బ్రేక్‌ఫాస్ట్ ఎప్పుడైనా సరే హెల్దీగా ఉండాలి. జంక్, ప్రాసెస్డ్ ఫుడ్స్ కాకుండా ప్రోటీన్ ఉండేలా చూసుకోండి. ఎగ్స్, పనీర్ వంటివి ఉంటే చాలా మంచిది. దీని వల్ల మనం నెక్ట్స్ తీసుకునే మీల్ వరకూ ఆకలి కాకుండా ఉంటుంది. కాబట్టి, ప్రోటీన్ పుష్కలంగా తీసుకోవాలి. ఫైబర్ తీసుకోవడం కూడా మంచిదే. బ్రేక్‌ఫాస్ట్ తిన్న వారితో పోలిస్తే తినని వారు ఎక్కువగా బరువు పెరుగుతారని చెబుతారు.అన్నీ విషయాల్లో అపోహలు ఉన్నట్లే ఫుడ్ విషయంలో కూడా ఉన్నాయి. తక్కువగా తింటే మెటబాలిజం చక్కగా ఉంటుందనేది అపోహ మాత్రమే. మనం తిన్న ఆహారం జీర్ణం కావడం వల్ల జీవక్రియ పెరుగుతుందనే నిజం. అయితే, జీర్ణక్రియ జరిగే టైమ్‌లో ఖర్చు అయ్యే శక్తి మొత్తం కూడా మనం తినే ఆహారం నుండే వస్తుంది. మనం ఇక్కడ ఆలోచించాల్సిన విషయం రెండుసార్లు తిన్నా కూడా అది ఎక్కువ పరిమాణంలో తింటే ఎక్కువసార్లు తిన్న కిందకే వస్తుంది. తినే ఆహారం ఎన్నిసార్లు తిన్నామని కాకుండా, ఎంత తింటున్నామనేది గుర్తుంచుకోవాలి. రెగ్యులర్‌గా తింటే మీ మొత్తం మెటబాలిజం రేట్, మీరు రోజంతా బర్న్ చేసే కేలరీల సంఖ్య పెరగదు.షుగర్ ఉన్నవారి విషయంలో ఎక్కువగా వచ్చే డౌట్ ఏంటంటే బ్లడ్ షుగర్ లెవల్స్‌ని బ్యాలెన్స్ చేయడానికి రెగ్యులర్‌గా తినాలి. ఎక్కువ ఫుడ్ తీసుకుంటే రక్తంలో షుగర్ లెవల్స్ స్పీడ్‌గా తేడా కనిపిస్తాయని చెబుతారు. అయితే, తక్కువ పరిమాణంలో భోజనం ఎక్కువగా తింటే షుగర్ లెవల్స్ బ్యాలెన్స్ అవుతాయని చెబుతారు. కానీ, దీనికి సైన్స్ పరంగా ఎలాంటి ఆధారాలు లేవు. రెగ్యులర్‌గా కొద్దికొద్దిగా తింటే కడుపు నిండినట్లుగా ఉంటుందని, ఆకలి తగ్గినట్లుగా అనిపిస్తుంది. షుగర్ లెవల్స్ కంట్రోల్ అవ్వడానికి ఫుడ్ మంచి ఆప్షన్. ఉదయం, మనం తీసుకునే ఫస్ట్ మీల్ ఎక్కువగా తింటే రోజువారీ రక్తంలో షుగర్ లెవల్స్ తగ్గుతాయని అధ్యయనాలు చెబుతున్నాయి.ప్రజెంట్ బరువు తగ్గడానికి ఫాస్టింగ్ అనేది చాలా మంది ఫాలో అవుతున్న విషయం. అంటే ఫుడ్‌ని కొన్ని గంటల్లోనే తినాలి. ఇలాంటివి ఫాలో అవుతున్నారు. దీని వల్ల కూడా బెనిఫిట్స్ ఉంటాయి. ఇంటర్మీటెంట్ ఫాస్టింగ్ చేయడం వల్ల శరీర కణాల్లో పేరుకుపోయే వ్యర్థ పదార్థాలు క్లియర్ అవుతాయి. ఇతర సమస్యలు రాకుండా ఉంటాయి. అయితే, ఇది ఎవరు చేయాలి, ఎవరు చేయకూడదనే విషయం మనకి ఉండే హెల్త్ ప్రాబ్లమ్స్, మన అవసరాలని బట్టి ఉంటుంది. మీరు ఫాస్టింగ్ చేయాలనుకుంటే ముందుగా డాక్టర్ చేత చెక్ చేయించుకుని చేయడం మంచిది.రోజుకి తక్కువతక్కువగా ఎక్కువసార్లు తినడం వల్ల ఎలాంటి ప్రత్యేకమైన లాభాలు ఉండవు. రెగ్యులర్‌గా తింటే షుగర్ లెవల్స్ ఒక్కసారిగా మెరుగవ్వవు. ఎప్పుడు తిన్నా కాస్తా తక్కువగానే తినాలి. రెగ్యులర్‌గా తింట తక్కువగా తింటామనేది కాకుండా మీకు ఆకలిగా అనిపించినప్పుడు తినండి. కడుపు నిండగానే ఆపేయండి. ఇలా కంటిన్యూ చేస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవు. దీనికి మనం ఇన్నిసార్లు తినాలి, ఇంతే తినాలి అని కాకుండా ఈ నియమం పెట్టుకోండి. దీంతో పాటు మీ బరువుని ఎప్పటికప్పుడు చెక్ చేసుకుంటూ, ఆరోగ్య పరిస్థితిని చెక్ చేసుకోండి. దానిని బట్టి పోర్షన్ కంట్రోల్ చేయడం మంచిది. అదే విధంగా, డిన్నర్ ఎర్లీగా చేయాలి. దీని వల్ల చాలా సమస్యల్ని దూరం చేసుకున్నవారవుతారు.

# ఈ ఒక్క ఆయిల్ తో డయాబెటిస్, ఒబేసిటీకి చెక్.. ట్రై చెయ్యండి!

మనం ఉపయోగించే నూనెలలో ఆలివ్ ఆయిల్ ఒకటి. ఆలివ్ ఆయిల్ లో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఆలివ్ ఆయిల్ యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లతో పుష్కలంగా ఉంటుంది. ఇది మన ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తుంది. ఆలివ్ ఆయిల్ ను తీసుకున్నట్లయితే మన శరీరంలో చెడు కొవ్వులు తగ్గి, మంచి కొవ్వు పెరుగుతుంది.ఆలివ్ ఆయిల్ లో ఉండే మోనోసాచురేటెడ్ కొవ్వులు శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడానికి దోహదం చేస్తాయి. తద్వారా ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది. ఆలివ్ ఆయిల్ ను చర్మ సంరక్షణకు కూడా ఉపయోగిస్తారు. చర్మ మెరిసేలా ఉంచడానికి దోహదం చేస్తుంది. ఇందులో ఉండే విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు చర్మ కణాల పునరుత్పత్తికి తోడ్పడతాయి ఆలివ్ ఆయిల్ తో టైప్ 2 డయాబెటిస్ కు చెక్ ఆలివ్ ఆయిల్ లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలో మంటను తగ్గించడానికి దోహదం చేస్తాయి శరీరంలోని అధిక కొలెస్ట్రాల్ ను నియంత్రించడానికి సహాయం చేస్తాయి. రక్తంలో చక్కెర నియంత్రణకు కూడా ఆలివ్ ఆయిల్ ఉపయోగపడుతుంది. ఇది టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఆలివ్ ఆయిల్ మలబద్ధకాన్ని నివారించడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. ఆలివ్ ఆయిల్ తో చర్మ, జుట్టు ఆరోగ్యం జ్ఞాపకశక్తి తగ్గిన వారికి, అల్జీమర్స్ తో బాధపడుతున్న వారికి, మెదడు ఆరోగ్యానికి ఆలివ్ ఆయిల్ దోహదం చేస్తుంది. నరాలకు సంబంధించి డీ జనరేటివ్ వ్యాధుల ప్రమాదాన్ని కూడా ఆలివ్ ఆయిల్ తగ్గిస్తుంది. ఇది చర్మానికి కావలసిన పోషణను ఇచ్చి చర్మంపై ముడతలు పడకుండా యవ్వనంగా ఉంచుతుంది. ఆలివ్ ఆయిల్ జుట్టు పెరుగుదలకు ఎంత గానో దోహదం చేస్తుంది. వంటలోకి ఆలివ్ ఆయిల్ మనజుట్టు కుదుళ్లకు పోషణ ను ఇచ్చి, జుట్టు పెరుగుదల కు కావలసిన వాతావరణాన్ని కల్పిస్తుంది. జుట్టుకు నిగారింపును ఇస్తుంది. పొడవుగా ఒత్తుగా నిండుగా పెరిగేలా చేస్తుంది. ఆలివ్ ఆయిల్ ను డైరెక్ట్ గా ఉపయోగించడం మాత్రమే కాదు వంట చేసుకోవడానికి కూడా ఉపయోగించ వచ్చు. అయితే ఎవరైతే ఆలివ్ ఆయిల్ ను వినియోగిస్తారో వారు ఆరోగ్యంగా కూడా ఉంటారని చెబుతారు.



# సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**హైదరాబాద్, నవంబరు9:** సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి సూచించారు. ఫోన్ కాల్, సోషల్ మీడియా, ఆన్‌లైన్ ఇంటరాక్షన్‌తోనే సైబర్ కేటుగాళ్లు నేరాలు చేస్తున్నారని తెలిపారు. పాత నేరస్థుల మాదిరిగానే కొత్త నేరస్థులు కూడా డేటాను సులభంగా సేకరిస్తున్నారని చెప్పుకొచ్చారు. ఎవరు ధనవంతులు..? ఏ లొకేషన్‌లో ఎవరూ ఉంటారు..? వయస్సు, లింగం వంటి వివరాలు అన్నీ తెలుసుకొని. వారినే లక్ష్యంగా సైబర్ మోసగాళ్లు ఎంచుకుంటున్నారని పేర్కొన్నారు. ఇది సాధారణ సమస్య కాదని. ఒక తీవ్రమైన సామాజిక సమస్యగా మారిందని పేర్కొన్నారు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి.హైదరాబాద్ సిటీ పోలీస్ ఆధ్వర్యంలో సైబర్‌క్రైమ్ నియంత్రణపై అవగాహన కార్యక్రమం (ఆదివారం) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీజీపీ శివధర్‌రెడ్డి, హైదరాబాద్ సీపీ సజ్జనార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డీజీపీ శివధర్‌రెడ్డి మాట్లాడారు. సైబర్ అవేర్‌నెస్ కార్యక్రమం లాగాకాకుండా, దీనిని ఒక 'మూవ్‌మెంట్'గా తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఇంట్లో ఉన్న మహిళలు, వృద్ధులు, గృహిణులు సైబర్ కేటుగాళ్లకు ప్రధానంగా లక్ష్యంగా మారుతున్నారని




చెప్పుకొచ్చారు. మహిళలు ఇంట్లో ఒంటరిగా ఉన్నప్పుడు ఫోన్లు చేసి భయపెట్టి మోసం చేస్తున్నారని అన్నారు. ప్రజలు అత్యంత మెలకువగా ఉండాల్సిన సమయం ఇదని తెలిపారు. యువకులు, రిటైర్డ్ వ్యక్తులు, ప్రముఖులు అందరూ కూడా ఈ అవేర్‌నెస్‌లో భాగం కావాలని మార్గనిర్దేశం చేశారు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి.సైబర్ అవేర్‌నెస్ గురించి ఒకరు పదిమందికి, పది మంది ఇరవై మందికి చెబితే ఇది పెద్ద మాస్ మూవ్‌మెంట్ అవుతుందని ఉద్ఘాటించారు. సైబర్ నేరగాళ్లకు అత్యంత అడ్డంకి ప్రజల అవగాహనేనని తెలిపారు. హైదరాబాద్‌లో సైబర్ అవేర్‌నెస్ ఉన్నప్పటికీ, ఇంకా బాధితులు ఉన్నారని పేర్కొన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం సైబర్ బాధితులు తగ్గేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో 24 గంటలు 'సైబర్ పెట్రోలింగ్' ద్వారా పనిచేస్తోందని వివరించారు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి.మో సాల అవకాశాలను ముందగానే గుర్తించి చర్యలు తీసుకుం టున్నామని చెప్పుకొచ్చారు. నేరస్థులు ఎప్పుడూ పోలీసుల కంటే ఒక అడుగు ముందుండేందుకు ప్రయత్నిస్తారని అన్నారు. అం దుకే ప్రజల్లో సైబర్ అవేర్‌నెస్ అవగాహన మరింత అవసరమని వివరించారు. రూరల్ ఏరియాల్లో కూడా ఇలాంటి క్యాంపెయిన్ విస్తరిస్తామని తెలిపారు. హైదరాబాద్ సిటీలో ఇది ప్రారంభం మాత్రమేనని.. త్వరలోనే మొత్తం తెలంగాణలో సైబర్ అవేర్‌నెస్ చేస్తామని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.

# వరదల్లో మునిగిన వారికి ఇంకా పరిహారం అందలేదు

**వరంగల్, నవంబర్ 9:** వరంగల్ వరదల్లో మునిగిన వారికి ఇంకా పరిహారం అందలేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించి 15 రోజులైనా పరిహారం అందలేదని చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో జాగృతి నిర్వహిస్తున్న జనంబాట కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. రాష్ట్రంలోని దేవీ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన భద్రకాళి అమ్మవారిని ఆమె దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆమెకు.. అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం పట్టణంలో పర్యటిస్తూ స్థానిక మీడియాతో మాట్లాడారు.బీఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు తనపై ఆంక్షలు పెట్టారని అన్నారు. ప్రోటోకాల్ నిబంధనలతో తనను కట్టేశారని చెప్పారు. అందుకే జనంలో తిరగలేక పోయాననిఅన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు తాను ముఖ్యమంత్రి కూతురునైనా పనులు కాలేవన్నారు. తాను మంత్రిని కూడా కాలేదన్నారు. ఒక ఎయిడెడ్ కాలేజీ అనుమతి కోసం సంవత్సరం తిరిగానని గుర్తు



చేశారు. ఫ్రెంచ్ విప్లవం నియంతృత్వాన్ని పడగొట్టిందని.. తెలంగాణలో కూడా ఆత్మగౌరవం కోసం జాగృతి పోరాడు ఓతుందని చెప్పారు. మేడారం పనుల టెండర్లలో తీవ్ర అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించారు. గతంలో ద్వారా టెండర్లు ఇచ్చారని.. ఇప్పుడు ఇష్టం వచ్చినట్లు కాంట్రాక్టు ఇస్తున్నారని మండిపడ్డారు. దీనిపై మంత్రి సీతక్క మౌనంగా ఉండడం సరికాదని చెప్పారు.వరంగల్ కాకతీయ యూనివర్సిటీలో గర్ల్స్ హాస్టల్ లేకపోవడం దారుణమని చెప్పారు. సమ్మక్క – సారక్క లెక్క జిల్లాలో మంత్రులు సీతక్క, సురేఖ ఉన్నారని.. ఈ ఇద్దరు మహిళా మంత్రులు జిల్లా అభివృద్ధి కోసం ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కాకతీయ యూనివర్సిటీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి సారించాలని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అతిపెద్ద ఆసుపత్రి ఎంజీఎంను ప్రభుత్వం విస్మరించిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలోనూ ఎంజీఎంను గాలికి వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తగా కడుతున్న వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మిస్తున్నది హరీష్ రావు కాంట్రాక్టు కంపెనీ అట కదా! అంటూ వ్యాఖ్యానించారు.

# రేవంత్ పాలనలో రియల్ ఎస్టేట్ కుప్పకూలింది

**హైదరాబాద్, నవంబరు9 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మోతీనగర్‌లో పర్యటించారు. ఈ క్రమంలో వాసవి బృందావనం అపార్ట్‌మెంట్ వాసుల ఆత్మీయ సమ్మేళనంలో హరీశ్‌రావు పాల్గొని మాట్లాడారు. సిమెంట్ ఫ్యాక్టరీ ఓనర్‌ని గన్నుతో బెదిరించి డబ్బులు డిమాండ్ చేశారని తెలంగాణ మంత్రి కొండా సురేఖ కుమార్తె స్వయంగా చెప్పారని గుర్తుచేశారు. ఈ విషయంలో కొండా ఫ్యామిలీ, రేవంత్‌రెడ్డి మధ్య వివాదం నడిచిందని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలో ఇండస్ట్రీయలిస్టులు పెట్టుబడులు పెట్టడానికి క్యూ కడితే కాంగ్రెస్ పాలనలో ఎరువుల కోసం రైతులు లైన్‌లో నిల్చుంటున్నారని ఎద్దేవా చేశారు హరీశ్‌రావు.సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ పూర్తిగా కుప్పకూలిపోయిందని విమర్శించారు. పిల్లల పెళ్లిళ్లకు, చదువులకు భూమి అమ్ముదామంటే ధర లేక నష్టపోతున్నారని వాపోయారు. సీఎం రేవంత్‌రెడ్డి అసమర్థ పాలనతో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని ఎద్దేవా చేశారు. తెలంగాణలో కేసీఆర్ హయాంలోని పదేళ్ల పాలన దేశానికి ఆదర్శంగా నిలిచిందని వ్యాఖ్యానించారు. ఎంతోమంది నాయకులు పాలించారు కానీ ఎవరూ కూడా కనీస తాగునీరు అందించలేదని విమర్శించారు. కేసీఆర్ సర్కార్ రాకముందు హైదరాబాద్‌లో ట్యాంకర్లతో నీళ్లు కొనుక్కునే పరిస్థితి ఉండేదని గుర్తుచేశారు. బీఆర్ఎస్



హయాంలో హైదరాబాద్‌లోనే 10 లక్షల సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి లా అండ్ ఆర్డర్‌ని నిరంతరం పర్యవేక్షించామని పేర్కొన్నారు హరీశ్‌రావు కేసీఆర్ ప్రవేశపెట్టిన షీ టీమ్ అనే కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలిచిందని ఉద్ఘాటించారు. మహిళలకు భద్రతను పెంచామని తెలిపారు. సూపర్ స్టార్ రజనీకాంత్ చాలా రోజుల తర్వాత హైదరాబాద్‌కు వచ్చి ఇది భాగ్యనగరమా లేదా న్యూయార్క్ నగరమా అన్నంతగా ఆశ్చర్యపోయానని వారే చెప్పారని గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఒక ఎకరం అమ్మితే తెలంగాణలో 10 ఎకరాలు వచ్చేదని.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు తెలంగాణలో ఒక ఎకరం అమ్మితే ఆంధ్రాలో 10 ఎకరాలు కొనవచ్చని ఏపీ నేతలు చెబుతున్నారని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో ఇండస్ట్రీలు క్యూ కట్టి తెలంగాణకు, హైదరాబాద్‌కు వచ్చాయని నొక్కిచెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూలగొట్టి భయభ్రాంతులకు గురిచేశారని ధ్వజమెత్తారు. రియల్ ఎస్టేట్ పర్మిషన్లకు, నిర్మాణాలకు ముఖ్యమంత్రి కమీషన్లు డిమాండ్ చేయడం వల్ల రియల్ ఎస్టేట్ రంగం దెబ్బతింటుందని ఆరోపించారు హరీశ్‌రావు.రియల్ ఎస్టేట్ పర్మిషన్లకు, నిర్మాణ పర్మిషన్లకు 30శాతం కమీషన్ సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేస్తున్నారని విమర్శించారు. దివంగత మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ని జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు తమ ఇంట్లో వారిగా ఆదరించారని చెప్పుకొచ్చారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్‌ని గెలిపించాలని కోరారు. దురదృష్టవశాత్తూ మాగంటి గోపీనాథ్ చనిపోయారని... ఆ కుటుంబానికి, వారి పిల్లలకు అండగా బీఆర్ఎస్ నిలిచిందని ఉద్ఘాటించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక లేడీ వర్సెస్ రౌడీగా ఉందని విమర్శించారు. వాళ్లది రౌడీ కుటుంబం కాకపోతే పోలీస్ స్టేషన్‌లో నవీన్ యాదవ్ కుటుంబ సభ్యులను ఎందుకు బైండోవర్ చేశారని ప్రశ్నల వర్షం కురిపించారు. బైండోవర్ చేసిన వాళ్లని రౌడీ అనకపోతే ఏమంటారని నిలదీశారు హరీశ్‌రావు.మాగంటి సునీత ఒక్కరూ కాదని. ఆమె వెంట కేసీఆర్, మొత్తం బీఆర్ఎస్ పార్టీ అండగా ఉందని ఉద్ఘాటించారు. జూబ్లీహిల్స్‌లో మాగంటి సునీత గెలుపుతో తెలంగాణ రాష్ట్రానికి మేలు జరుగుతుందని చెప్పుకొచ్చారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ గెలిస్తే కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలు మార్చుకోవాల్సి వస్తుందని విమర్శించారు.

# నా కొడుకు మరణంపై అనుమానాలున్నాయి

**హైదరాబాద్, నవంబరు9 :** జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు అయిన మాగంటి గోపీనాథ్ గుండెపోటుతో మరణించినప్పటికీ.. ఈ మరణం చుట్టూ అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గోపీనాథ్ మరణంపై తమకు అనుమానాలు ఉన్నాయని ఆయన కుటుంబ సభ్యులు బహిరంగంగా ఆరోపణలు చేసిన నేపథ్యంలో.. తాజాగా ఈ అంశం పోలీసు ఫిర్యాదు వరకు వెళ్లడం సంచలనం సృష్టించింది. మాగంటి గోపీనాథ్ మృతికి సంబంధించిన నిజానిజాలు తెలియజేయాలని డిమాండ్ చేస్తూ.. ఆయన తల్లి మాగంటి మహానంద కుమారి (92) తన కుమారుడితో కలిసి రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా ఫిర్యాదు చేశారు. తన కొడుకును కేర్ తీసుకోవాల్సిన వ్యక్తుల నిర్లక్ష్యంపై పూర్తి విచారణ జరపాలని మహానంద కుమారి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. మృతి వెనుక నిర్లక్ష్యం, సరిగ్గా చూసుకోకపోవడం, మరేదో ఉద్దేశం ఉన్నట్లు తీవ్రంగా అనుమానిస్తున్నామని ఆమె పేర్కొన్నారు.తన కొడుకు ఐసీయూలో వెంటిలేటర్‌పై ఉన్నప్పుడు.. చివరికి జూన్ 8, 2025న అతడు అధికారికంగా చనిపోయినట్లు ప్రకటించిన తర్వాత కూడా అతన్ని చూడడానికి అనుమతించలేదని ఆ ఫిర్యాదులో పేర్కొంది. ఆసుపత్రి భద్రతా సిబ్బంది సునీత కుమార్తె దిశీరా లిఖితపూర్వకంగా ఇచ్చిన



ఆదేశాల ప్రకారమే తనను బయటే ఉంచారన్నారు. కానీ..కేటీఆర్ మాత్రం గోపీనాథ్‌ను స్వేచ్ఛగా కలవడానికి అనుమతించారు. ఈ వివక్ష ఏదో కుట్ర లేదా మోసంజరుగుతోందనే తన అనుమానాలను మరింత పెంచిందన్నారు. అంతే కాకుండా.. కేటీఆర్ వచ్చి వెళ్లే వరకు మరణాన్ని ప్రకటించలేదని ఆరోపించారు. "నా కొడుకు మరణాన్ని మిస్టరీగా మార్చారు. ఏం జరిగిందో కేటీఆరే చెప్పాలి" అని ఆమె శనివారం సంచలన వ్యాఖ్యలు చేయడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.అంతే కాకుండా.. కిడ్నీ తొలగించిన తర్వాత వైద్యులు సరిగా పట్టించుకోలేదని.. డయాలసిస్ చేయడంలో ఆలస్యం జరిగిందన్నారు. గోపీనాథ్‌కు నియమించిన గన్‌మెన్‌లు, భద్రతా సిబ్బంది తమ విధులను సరిగా నిర్వర్తించలేదన్నారు. ఈ సిబ్బందికి సీపీఆర్ సహా అత్యవసర సహాయం అందించేలా శిక్షణ ఉంటుంది. కానీ, గోపీనాథ్ కుప్పకూలినప్పుడు వారు అక్కడ లేరు లేదా సరిగా స్పందించలేదని ఆమె ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి. రామారావు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి అయిన మాగంటి సునీత తన కొడుకు మరణం వెనుక ఉన్న నిజం దాస్తున్నారని ఆమె తీవ్రంగా ఆరోపించారు.ఈ ఆరోపణలను ఆధారం చేసుకుని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ గోపీనాథ్ మరణంపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని.. ఆయన కుటుంబ సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది నుంచి వాంగ్మూలాలను నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇది ఆస్తి వ్యవహారాలకు ముడిపడి ఉందని కూడా ఆయన ఆరోపించారు. ఈ వివాదంపై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఎవరైనా అధికారికంగా ఫిర్యాదు చేస్తే విచారణ జరిపించేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. ఏ తల్లి కూడా తన కొడుకు మరణంపై వివాదం చేయదని, ఫిర్యాదు చేస్తే పోలీసులు తప్పక విచారణ చేస్తారని తెలిపారు.

# పీజేఆర్‌ను చంపిందే కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డిపై జగదీశ్ రెడ్డి ఫైర్

**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలను చూస్తుంటే ఆశ్చర్యమేస్తుందని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ ఉప ఎన్నిక కోసం మా పీజేఆర్ అంటున్నడు.. అసలు పీజేఆర్‌ను చంపిందే కాంగ్రెస్ పార్టీ కదా అని జగదీశ్ రెడ్డి అన్నారు. తెలంగాణ భవన్‌లో జగదీశ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీట్ ది ప్రెస్‌లో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రూ. 3 వేల కోట్లతో ఉస్మానియా, 100 ఎకరాల్లో హైకోర్టు కట్టిన అని చెప్పిండు. రుణమాఫీ చేశాను. ఆర్టీసీకి రూ. 700 కోట్ల లాభాలు తెచ్చానని సీఎం చెప్పిండు. చెప్పల్నా.. చెప్పొద్దా.. మట్లాడాల్నా.. మాట్లాడొద్దా.. అనే సోయి లేకుండా రేవంత్ రెడ్డి మాట్లాడిండు. 20 వేల నోటిఫికేషన్లు ఇచ్చి 60 వేల ఉద్యోగాలు ఇచ్చిండంట.



ఒక్కటంటే ఒక్క నోటిఫికేషన్ రాలేదని నిరుద్యోగులు ధర్నాలు చేస్తే కేసులు పెట్టారు. జైళ్ల పాలు చేశారు. నామినేషన్లు వేసి కాంగ్రెస్ పార్టీని ఓడించండి అని జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో నిరుద్యోగులు ప్రచారం చేస్తున్నారు అని జగదీశ్ రెడ్డి తెలిపారు.ఈ కమాండ్ కంట్రోల్, కాళేశ్వరం కడితే ఉద్యోగాలు వచ్చాయా అంటుండు రేవంత్ రెడ్డి. నీ నౌకరే అందులో చేస్తున్నవ్ కదా.. ఇవి కడితే నౌకర్లు రాలేదు అనుకుందాం.. 20 వేల నోటిఫికేషన్లలో 60 వేల ఉద్యోగాలు ఏం కడితే ఇచ్చినవ్. ఏమన్న కడితేనే ఉద్యోగాలు వస్తాయా..? సోయి లేకుండా మాట్లాడుతున్నాడు అని జగదీశ్ రెడ్డి మండిపడ్డారు.మా చంద్రబాబు, మా వైఎస్సార్ అని ఆశ్చర్యంగా మాట్లాడుతున్నారు. ఈ ఎన్నిక కోసం మా పీజేఆర్ అంటున్నడు. పీజేఆర్‌ను చంపిందే కాంగ్రెస్ పార్టీ. పీజేఆర్ కుటుంబానికి రాజకీయాల్లో స్థానం లేకుండా చేసింది నువ్వు. ఇంత ప్రేమ ఉంటే సీటు ఎందుకు ఇవ్వలేదు అని రేవంత్ రెడ్డిని జగదీశ్ రెడ్డి నిలదీశారు.

# జూబ్లీహిల్స్‌లో ఎగిరేది గులాబీ జెండానే




**జూబ్లీహిల్స్:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ గారిని భారీ మెజారిటీతో గెలిపించబోతున్నామని బీఆర్ఎస్ గ్లోబల్ కో ఆర్డినేటర్ మహేష్ బిగాల తెలిపారు. గత ఇరువై రోజులుగా మా ఎన్నారైలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత విజయానికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. సోషల్ మీడియా వేదికలైన ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ వంటి అన్ని చానెల్‌లలో వారు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సంఘాల దృష్టిని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల దిశగా మళ్లించారన్నారు.ప్రత్యక్షంగా జనసమక్షంలో కూడా వీరి కార్యక్రమం కొనసాగుతోందని పేర్కొన్నారు. దేశ విదేశాల్లో ఉన్న మరెందరో ఎన్నారై సభ్యులు వీడియో సందేశాలు, ఆన్‌లైన్ మీటింగులు, సంఘ సమావేశాల ద్వారా తమ సంఘటిత మద్దతును తెలుపుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నో ప్రలోభాలు పెట్టినా, జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్‌కే తుది విజయం తప్పదని మహేష్ బిగాల స్పష్టం చేశారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభ్యున్నతికి నిరంతరం కృషి చేసిన మాగంటి గోపినాథ్ సేవలను గుర్తుంచుకుని, ఆయన వారసత్వాన్ని కొనసాగించేందుకు బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మహేష్ బిగాల పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ మాత్రమే ప్రత్యామ్నాయం అనే విషయం స్పష్టమతుందని చెప్పారు. అమెరికా, యుకె, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, టాంజానియా, గల్ఫ్ దేశాలు వంటి వివిధ దేశాల నుండి ఎన్నారైలంతా ఈ ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొంటున్నారని వివరించారు. అందరికీ మహేష్ బిగాల ధన్యవాదాలు తెలిపారు.

# జూబ్లీహిల్స్‌లో ప్రచారానికి తెర




**హైదరాబాద్:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారానికి మరికొన్ని గంటల్లో తెరపడనుంది. సాయంత్రం 5 గంటలకు ప్రచారానికి గడువు ముగియనుంది. సాయంత్రం 5 తర్వాత మైకులు, నేతల ప్రచారాలు బంద్ కానున్నాయి, ఆంక్షలు మొదలు కానున్నాయి. నవంబర్ 11న పోలింగ్ జరగనుండగా 14న ఫలితం వెలువడనుంది.బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో జూబ్లీహిల్స్‌లో ఉపఎన్నిక అనివార్యమైంది. ఆయన భార్య మాగంటి సునీత కారు గుర్తుపై పోటీచేస్తుండగా, కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్, బీజేపీ నుంచి లంకల దీపక్‌రెడ్డి పోటీలో ఉన్నారు. వీరితోపాటు మరో 55 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. వీరి భవితవ్యాన్ని 4,01,365 మంది ఓటర్లు తేల్చనున్నారు. ఉపఎన్నిక కోసం 407 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. ఇందులో 226 కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా గుర్తించారు. రెండంచెల భద్రతను ఏర్పాటు చేశారు. 139 డ్రోన్లతో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశారు. సాయంత్రం 5 తర్వాత 144 సెక్షన్ అమల్లోకి రానుంది.పోలింగ్ సమయం గంట పెంపుజూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ శాతాన్ని పెంచే దిశగా ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకున్నది. సాధారణంగా ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 వరకు ఉన్న పోలింగ్ సమయాన్ని తొలిసారిగా మరో గంట పాటు పొడిగించారు. 11న పోలింగ్ ఏడు గంటల నుంచి ప్రారంభమై ఆరు గంటల వరకు కొనసాగనున్నది. సాయంత్రం ఆరు గంటల కల్లా పోలింగ్ స్టేషన్ ఆవరణలోకి వచ్చిన ప్రతి ఒక ఓటరూ ఓటును వినియోగించుకోనున్నారు. క్యూ లో ఎంత మంది ఉన్నా, ఎంత సమయం పట్టినా, అందరూ ఓట్లు వేసిన తర్వాతే పోలింగ్ ప్రక్రియ ముగించి, ఈవీఎంలను ఏజెంట్ల సమక్షంలో సీజ్ చేసి, రిసెప్షన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌కు తరలించనున్నారు.

# ఇక నుంచి ఈజీగా దర్శనం టికెట్లు పొందొచ్చు.. ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం



ఏపీలోని ప్రధాన ఆలయాల్లో భక్తులకు దర్శనం సులువుగా అయ్యేందుకు కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. దర్శనం టికెట్లను సులువుగా జారీ చేసేందుకు ముఖ్య ఆలయాల్లో కియోస్క్ మెషిన్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ప్రధాన ఆలయాల్లో టచ్ స్క్రీన్‌తో ఉన్న కియోస్క్‌లను ఏర్పాటు చేయబోతున్నారు.ఆలయాల్లో ఏర్పాటు చేసే ఈ కియోస్క్ మెషిన్ల ద్వారా భక్తులు నేరుగా దర్శనం, వివిధ సేవల టికెట్లను నేరుగా బుక్ చేసుకోవచ్చు. ఉద్యోగుల అవసరం లేకుండానే నేరుగా ఎన్ని టికెట్లు కావాలో ఎంటర్ చేసి, డిజిటల్ పేమెంట్ చేస్తే వెంటనే టికెట్లను జారీ చేస్తుంది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను చేసింది. కాగా, ఈ 100 కియోస్క్‌లను అందించేందుకు కరూర్ వైశ్య బ్యాంకు ముందుకొచ్చింది. ఈ మెషిన్ల ఇన్‌స్టాలేషన్, నిర్వహణ కూడా ఆ బ్యాంకే చూసుకుంటుందని స్పష్టం చేసింది.ఏపీలోని ప్రధాన ఆలయాలైన సింహాచలం, అన్నవరం, ద్వారకా తిరుమల, విజయవాడ కనకదుర్గమ్మ, శ్రీశైలం, కాణిపాకం, శ్రీకాళహస్తి దేవాలయాల్లో 8 చొప్పున కియోస్క్‌లను ఏర్పాటు చేస్తారు. అరసవిల్లి, విశాఖ కనకమహాలక్ష్మీ, తలుపులమ్మ, వాడపల్లి పెనుగంచిప్రోలు, మోపిదేవి, పెదకాకాని, కసాపురం ఆంజనేయ స్వామి, కదిరి లక్ష్మీనరసింహస్వామి, బోయకొండ గంగమ్మ ఆలయాల్లో మూడేసి కియోస్క్‌లు ఏర్పాటు చేయనున్నారు. వీటి ద్వారా భక్తులు చేసిన డిజిటల్ పేమెంట్స్ జమ అయ్యేందుకు ఆయా ఆలయాల ఈవోల పేరిట కరూర్ వైశ్య బ్యాంకులో అకౌంట్లు ఇవ్వనున్నారు.

# బోరబండలో రైతుల పాదయాత్రను అడ్డుకున్న పోలీసులు

**హైదరాబాద్ :** బోరబండలో రైతుల పాదయాత్రను పోలీసులు అడ్డుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేసి మోసపోయామని.. జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటేయ్యోదని రైతులు పాదయాత్రగా వచ్చారు. అనుమతి లేకుండా ఎలా వచ్చారంటూ రైతులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో రైతులకు, పోలీసులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. తాము శాంతియుతంగా ప్రచారం నిర్వహిస్తామని రైతులు వేడుకున్నప్పటికీ పోలీసులు వినిపించుకోలేదు. దండం పెడుతాం.. ప్రచారానికి అనుమతించండి అని కోరినప్పటికీ పోలీసులు వినిపించుకోలేదు. కేసులు పెడతామని బెదిరించి, భయపెట్టి బలవంతంగా రైతులను అక్కడ్నుంచి పోలీసులు పంపించేశారు.



## ఏపీ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి



**విజయవాడ, నవంబరు9 :** గొల్లపూడి మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలుగుదేశం విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) అన్నారు. (ఆదివారం) గొల్లపూడి వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ను ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, వెంకట వసంత కృష్ణప్రసాద్ సందర్శించారు.పలు అభివృద్ధి పనులకు వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడారు. గొల్లపూడి మార్కెట్ యార్డులో రైతు కొనుగోలు సేవా కేంద్రం ప్రారంభించినట్లు తెలిపారు. గొల్లపూడి మార్కెట్ యార్డులో రూ.1.50 లక్షలతో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామన్నారు. సీఎం చంద్రబాబు గొల్లపూడి యార్డులో వివిధ పనులకు రూ.10 కోట్ల నిధులు మంజూరు చేశారని వెల్లడించారు. మార్కెట్ యార్డుకి శాశ్వత ఆదాయాన్ని తీసుకువచ్చే 90 దుకాణాల నిర్మాణ పనులు 85 శాతం పూర్తి అయ్యాయని ఎంపీ చిన్నివెల్లడించారు.ఎన్డీయే కూటమి ప్రభుత్వం రైతు బంధు ప్రభుత్వం: ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్గొల్లపూడిలో రైతు బజార్ నిర్మాణం చివర దశలో ఉందని ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం రైతుబంధు ప్రభుత్వమని ఉద్ఘాటించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మైలవరం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టామని వివరించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తోందని అన్నారు.

## ఐదవ తరగతి బాలిక మృతి కేసులో వీడిన మిస్టరీ హత్యేనని తేల్చిన పోలీసులు



**రామచంద్రాపురం, నవంబర్ 11:** కోనసీమ జిల్లా జిల్లా రామచంద్రపురంలో ఐదవ తరగతి బాలిక రంజిత అనుమాస్పద మృతి మిస్టరీ వీడింది. బాలిక తల్లిదండ్రులతో సన్నిహితంగా మెలుగుతూ ఇంట్లో ఎలక్ట్రికల్ పనులు చేసే పెయ్యల శ్రీనివాసే నిందితుడని పోలీసులు తేల్చారు. ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో శ్రీనివాసరావు బాలికను హత్య చేసినట్లు జిల్లా ఎస్పీ రాహుల్ మీనా వెల్లడించారు.ఇంట్లో బాలిక ఒక్కరే ఉన్న సమయంలో డోర్ నెమ్మదిగా తీసి చోరీ చేసేందుకు శ్రీనివాస్ వెళ్లినట్లు తెలిపారు. ఇది చూసిన బాలిక.. ఇంట్లోకి ఎందుకు వచ్చావని అతడిని నిలదీసిందని.. తల్లికి విషయాన్ని చెప్పేస్తుందనే భయంతో రంజితను హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీ కరించేందుకు నిందితుడు ప్లాన్ చేసినట్లు తెలిపారు. బాలిక మెడకు చున్నీ వేసి ఫ్యాన్ కు వ్రేలాడదీసి కేసు ను పక్కదారి పట్టించే ప్రయత్నం చేశారని వెల్లడించారు. బాలిక ఆత్మహత్యకు పాల్పడిందంటూ స్కూల్ వద్దకు వెళ్ళి సీసీటీవీ ఫుటేజ్ తీసుకుని ఓ మెసేజ్ ను వాట్సాప్ లో పెట్టి హడావుడి చేశాడని వివరించారు. ఈ మెసేజ్ తోపాటు వేలిముద్రల ఆధారంగా నిందితుడి జాడ కనిపెట్టినట్లు తెలిపారు.రంజిత తన గదిలో ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించిందని తెలుసుకున్న తల్లిదండ్రులు తీవ్ర ఆవేదనకు లోనయ్యారు. ఘటనాస్థలికి చేరుకున్న వారు.. కన్నీరుమున్నీరుగా విలపించారు. ఇది ఆత్మహత్య కాదని, ఎవరో చంపి ఫ్యాన్‌కి వేలాడదీశారని ముందుగానే తల్లి సునీత భావోద్వేగ వ్యాఖ్యలు చేశారు. ' ఆ తర్వాత ఇలా ఎలా?" అంటూ గుండెలవిసేలా ఏడ్చారు. రంజిత అనుమానాస్పద మృతిపై స్కూల్ టీచర్లు స్పందించారు. చదువులో రంజిత చురుకుగా ఉండేదని, ప్రతిరోజు మాదిరిగానే ఘటన ముందు రోజుకూడా కూడా క్లాస్‌లో హాజరైందని తెలిపారు.

## పోలీసులను గూండాలంటారా



**హిందూపురం, మడకశిర టౌన్, నవంబరు 9:** 'రోడ్లపైకి వచ్చి వైసీపీ నాయకులు అరాచకాలు చేస్తున్నారు. అడ్డుకుంటున్న పోలీసులను ఆ పార్టీ నాయకులు గూండా లు, రౌడీలు అనడం సమంజసం కాదు' అని రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ అన్నారు. శ్రీసత్యసాయి జిల్లా హిందూపురంలో శనివారం ఆయన పర్యటించారు. మోతుకపల్లివద్ద పాత డంపింగ్ యార్డ్, గుడ్డంపల్లివద్ద డంపింగ్ యార్డ్‌ను పరిశీలించారు. పాత డంపింగ్ యార్డ్‌ను శుభ్రం చేసి పార్కుగా మార్చాలని, దానికి ఎన్టీఆర్ పేరు పెట్టాలని అధికారులకు సూచించారు.

## కదులుతున్న కారులో నగ్నంగా మహిళ విన్యాసాలు



**లక్నో:** రోడ్డుపై వెళ్తున్న కారులో ఒక మహిళ నగ్నంగా కనిపించింది. కారు విండో నుంచి బయటకు వంగి విన్యాసాలు, అసభ్యకర చేష్టలు చేసింది. వెనుక ఉన్న వాహనం డ్యాష్ బోర్డ్ కెమెరాలో రికార్డైన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో ఈ సంఘటన జరిగింది. రాత్రి వేళ షాహీద్ పాత్ రోడ్డుపై బ్లాక్ కారు వెళ్తున్నది. నగ్నంగా ఉన్న మహిళ ఆ కారు విండో నుంచి బయటకు వంగింది. ప్రమాదకరంగా విన్యాసాలు, అసభ్యకర చేష్టలు చేసింది.కాగా, ఆ కారు వెనుక ఉన్న మరో కారు డ్యాష్ బోర్డుపై ఉన్న కెమెరాలో ఇది రికార్డ్ అయ్యింది.'యూపీ ఖబర్' అనే ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ వీడియోను పోస్ట్ చేశారు. దీంతో సోషల్ మీడి యాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో లక్నోలో ఈ తరహా సంఘటనలు జరుగుతుండటంపై ఆందోళన రేకెత్తించింది. ఈ వీడియో క్లిప్ పోలీసుల దృష్టికి వెళ్లడంతో దర్యాప్తు చేస్తున్నారు.

# జగన్ పాలనలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయి



**విజయవాడ, నవంబరు9 :** మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలనలో ఏపీని ఆర్థికంగా విధ్వంసం చేశారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లు చేసిన పాపాలు ఇప్పటికీ ప్రజలను వెంటాడుతున్నాయని విమర్శించారు. జగన్ పాలనలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని ఆక్షేపించారు. ఏపీ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం (ఆదివారం) విజయవాడలో జరిగింది.14 మంది డైరెక్టర్లతో ఏపీ రోడ్ డెవలప్‌మెంట్ ఎండీ శ్రీనివాసరెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రజలు వేల కిలోమీటర్లు రోడ్లపై నడవలేని పరిస్థితిని గత జగన్ ప్రభుత్వం కల్పించిందని విమర్శించారు. సీఎం చంద్రబాబు అధికారంలోకి రాగానే రూ.1061 కోట్లతో ఐదునెలల్లోనే దెబ్బతిన్న రోడ్లను వెంటనే మరమ్మతులు చేశామని స్పష్టం చేశారు. ఏపీ ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా సీఎం చంద్రబాబు రోడ్లను అభివృద్ధి చేస్తున్నారని చెప్పుకొచ్చారు. ఇప్పటివరకు రోడ్ల అభివృద్ధికి రూ.2800 కోట్లని కూటమి ప్రభుత్వం ఖర్చు చేసిందని తెలిపారు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి.మరో రూ.1000 కోట్ల రోడ్ల అభివృద్ధి పనులు టెండర్లు పిలిచే దశలో ఉన్నాయని వివరించారు. ఏపీలో పలు కీలక రోడ్లను పీపీపీ విధానంలో అభివృద్ధి చేయడానికి సీఎం చంద్రబాబు చర్యలు తీసుకొంటున్నారని ఉద్ఘాటించారు. పీపీపీ విధానంలో ప్రజలపై టోల్ భారం పడకుండా సీఎం చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఎవరికీ ఇబ్బందులు లేకుండా కార్పొరేషన్ ఏర్పాటు అంశాన్ని సీఎం చంద్రబాబు ఆలోచిస్తున్నారని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.రోడ్ల సమస్యని వైసీపీ పట్టించుకోలేదు: ప్రగడ నాగేశ్వరరావుగత జగన్ ప్రభుత్వంలో రోడ్లు దారుణంగా ఉన్నాయని ఏపీ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు ఆరోపించారు. రోడ్ల సమస్య పరిష్కారాన్ని గత వైసీపీ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వాలు చేసిన తప్పులు సరిచేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు. రోడ్ల విషయంలో అధికారులు ఎక్కడా నిర్లక్ష్యం వహించకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఏపీలో రోడ్లను అభివృద్ధి చేయాలని మార్గనిర్దేశం చేశారు. డైరెక్టర్లు వారి ప్రాంతాల్లోని రహదారుల పరిస్థితిని సమీక్షించి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. రోడ్ల అభివృద్ధికి డైరెక్టర్లు అందరూ సహకరించాలని ప్రగడ నాగేశ్వరరావు ఆజ్ఞాపించారు.

# అవిశ్రాంతంగా అధికారుల కృషి విశ్లేషణ చేసి సిస్టమ్ రెసిడెన్సీ పెంచాలి




**ఢిల్లీ :** దిల్లీలో ఆటోమేటిక్ మెసేజ్ స్విచింగ్ సిస్టమ్‌లో సాంకేతిక లోపం తర్వాత కార్యకలాపాలను సమీక్షించడానికి కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు కింజరాపు ఢిల్లీ విమానాశ్రయంలోని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ టవర్‌ను సందర్శించారు. భవిష్యత్తులో నెట్‌వర్క్‌ను మరింత స్థితిస్థాపకంగా మార్చడానికి వివరణాత్మక విశ్లేషణ నిర్వహించి, సిస్టమ్ రిడెండెన్సీని పెంచాలని మంత్రి అధికారులను ఆదేశించారు."గత రెండు రోజులుగా,బృందాలు సమస్యను గుర్తించి పరిష్కరించడానికి అవిశ్రాంతంగా కృషి చేశాయి, అదే సమయంలో మాన్యువల్ సమన్వయం ద్వారా ప్రయాణికుల భద్రతను నిర్ధరించాయి. ఇప్పుడు వ్యవస్థలు పూర్తిగా పునరుద్ధణ జరిగాక, భవిష్యత్తులో మా నెట్‌వర్క్‌ను మరింత స్థితిస్థాపకంగా మార్చడానికి వివరణాత్మక విశ్లేషణను నిర్వహించి, సిస్టమ్ రిడెండెన్సీని పెంచాలని నేను అధికారులను ఆదేశించాను" అని రామ్మోహన్ నాయుడు ఎక్స్‌లో వెల్లడించారు.దిల్లీ విమానాశ్రయంలోని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌మెసేజింగ్ వ్యవస్థలో శుక్రవారం మధ్యాహ్నం సాంకేతిక లోపం సంభవించింది. శనివారం ఉదయం వరకు కొనసాగిన ఆ సమస్య 46 విమానాల ఆలస్యం, రద్దుకు దారి తీసింది. ప్రారంభం నుంచి ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఎయిర్ నావిగేషన్ సర్వీసెస్ , ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ బృందాలు సమస్యను గుర్తించి సరిదిద్దడానికి 24 గంటలూ పనిచేశాయి.పునరుద్ధరణ ప్రక్రియలో సహాయం చేయడానికి వెంటనే అదనపు ఉద్యోగు లను నియమించింది. ఆ కాలంలో ప్రయాణికుల భద్రతను నిర్ధరిం చడానికి, అసౌకర్యాన్ని తగ్గించడానికి సిబ్బంది విమాన కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించారని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ తెలిపింది. నవంబర్ 7వ తేదీ రామ్మోహన్ నాయుడు రాత్రి 10 గంటలకు విమానాశ్రయానికి సమీపంలోని దిల్లీ సెంటర్‌ను సందర్శించి పరిస్థితిని సమీక్షిం చారు. ఆయనతో పాటు కార్యదర్శి సమీర్ కుమార్ సిన్హా, చైర్మన్ విపిన్ కుమార్, సీనియర్ అధికారులు ఉన్నారు.పునరుద్ధరణ ప్రయత్నాలను వేగవంతం చేయడానికి అదనపు సాంకేతిక సిబ్బందిని నియమించాలని ని ఆదేశించారు. ప్రయాణికుల అసౌకర్యాన్ని తగ్గించడానికి, మాన్యువల్ కార్యకలాపాలకు మద్దతు ఇవ్వడానికి, సిస్టమ్ డౌన్‌టైమ్‌లో విమాన రాకపోకలను సజావుగా నిర్వహించడానికి దిల్లీ విమానాశ్రయంలో మరిన్ని సిబ్బందిని నియమించాలని ఆదేశాలు జారీ చేశారు. ఇంజనీర్లు, సిబ్బంది సమన్వయంతో చేసిన ప్రయత్నాలు, మంత్రిత్వ శాఖ చురుకైన పర్యవేక్షణ కారణంగా, నవంబర్ 8 మధ్యాహ్నం నాటికి వ్యవస్థ పూర్తిగా ఆటోమేటిక్ మోడ్‌లోకి పునరుద్ధరణ జరిగింది.

# ఫోటోలకు ఫోజులిస్తే సరిపోదు సీఎం చంద్రబాబు మాస్ వార్నింగ్




పెన్షన్ల పంపిణీకి ముఖ్యమంత్రిగా నేనే హాజరవుతున్నా, ఎమ్మెల్యేలకు మాత్రం ఏమైంది? చెక్కులను బాధిత కుటుంబాలకు అందచేయలేనంత బిజీగా ఉన్నారా? ప్రభుత్వం సూచించిన కార్యక్రమాల విషయంలోనే ఇంత నిర్లక్ష్యంగా ఉంటే పార్టీ పట్ల మీ చిత్తశుద్ధిని శంకించొద్దా? పార్టీ నాయకత్వాన్ని మరీ ఇంత తేలిగ్గా తీసుకుంటారా? ఇలా పార్టీ నేతలను కఠిన ప్రశ్నలతో కడిగేశారు సీఎం చంద్రబాబు. పార్టీ కేంద్ర కార్యాల యంలో ఎమ్మెల్యేల పనితీరుపై సమీక్ష జరిపి, అక్కడికక్కడే నిలదీశారు. పార్టీ సెంట్రలాఫీసుకు రావడం ఈవారంలో ఇది రెండోసారి.పెన్షన్ల పంపిణీ, చెక్కుల జారీలో పాల్గొనని 48 మంది ఎమ్మెల్యేల లిస్టు రాసుకుని, వెంటనే నోటీసులిచ్చి సంజాయిషీ తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల మధ్యే ఉండి బాధ్యతగా పని చేయాలి, ఫోటోలకు ఫోజులిస్తే సరిపోదు అని వార్నింగ్ ఇచ్చారంటే, ప్రక్షాళనపై పార్టీ అధినేత ఎంత సీరియస్‌గా ఉన్నారో అర్థమౌతుంది.ఏ రాష్ట్రంలో ఇవ్వనంత పెన్షన్లిస్తున్నాం ఇదే పార్టీకి ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్%ా% అందుకే దీన్ని పండుగలా నిర్వహిద్దాం అనేది చంద్రబాబు అభిప్రాయం. ప్రతీనెలా ఆరంభంలో ఆమేరకు శ్రమిస్తున్నారు కూడా. కానీ, కొందరు ఎమ్మెల్యేలు లైట్ తీస్కోవడం ఆయన దృష్టికొచ్చింది. ప్రజాసేవ అంటే తాత్కాలిక ప్రచారం కాదు, నిరంతర బాధ్యత అని ఎమ్మెల్యేలకు క్లాస్ పీకారు. చెక్కుల పంపిణీ వ్యవహారంపై కూడా తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రజలతో నేరుగా మమేకమయ్యే ఇలాంటి అరుదైన సందర్భాల్ని ఎమ్మెల్యేలు సీరియస్‌గా తీసుకోకపోవడాన్ని తప్పుబట్టారు.ప్రజా దర్బార్లు నిర్వహించకపోవడం, ప్రజల సమస్యల పరిష్కారానికి దూరంగా ఉండటం, పార్టీ ఇచ్చిన కార్యక్రమాల్లోనూ నిర్లక్ష్యం చూపడం.. ఇలా రకర కాల కంప్లయింట్లతో 48 మంది సీఎం హిట్‌లిస్టులో చేరిపో యారు. వీళ్లలో 90 శాతం మంది మొదటిసారి ఎమ్మెల్యేలు. ఫస్ట్‌టైమర్లే బాధ్యతగా ఉండకపోతే ఎలా అని సూటిగా అడిగేశారు పార్టీ అధినేత. ప్రజా సేవ, పార్టీపై నిబద్ధత %ా% ఈ రెండింటినీ బ్యాలెన్స్ చేసుకోవడమే నిజమైన నాయకత్వ లక్షణమని గుర్తు చేశారు. భవిష్యత్తులో ఇదే నిర్లక్ష్యం రిపీటైతే, పద్ధతి మార్చు కోకపోతే యాక్షన్ తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. అధికారంలోకొచ్చి ఏడాదిన్నర కావస్తోంది. ప్రజల్లో పార్టీ స్థితిగ తుల్ని లెక్కగట్టుకోవాల్సిన కీలక సమయం ఇది. అందుకే, క్షేత్రస్థా యిలో ఎమ్మెల్యేల పనితీరును గమనిస్తూ, ఇంటిలిజెన్స్ నుంచి రిపోర్టులు తెప్పించుకుంటున్నారు అధినేత చంద్రబాబు. దాదాపు 40 శాతం మంది ఎమ్మెల్యేలు క్రమశిక్షణ తప్పుతున్నట్టు గ్రహిం చి, గట్టిగా మందలించారు. ఇంతకీ ఆ 48 మంది ఎమ్మెల్యేలు ఎవరన్నదే ఇప్పుడు పొలిటికల్ సర్కిల్స్‌ని హీటెక్కిస్తున్న టాపిక్..

# మ్నొంథా ఎఫెక్ట్ కేంద్ర బృందం పర్యటన వివరాలివే



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మ్నొంథా తుఫాన్ అతలాకుతలం చేసిన విషయం తెలిసిందే. తుఫాన్ దెబ్బకు వేల హెక్టార్ల పంటలు దెబ్బతినగా.. పలువురు ప్రాణాలు కోల్పోయారు. ముందుగానే కూటమి ప్రభుత్వం ప్రజలను అప్రమత్తం చేయడంతో ప్రాణనష్టం నివారించగలిగారు. మూడ్రోజులపాటు నిత్యం అధికారులతో సమీక్షలు చేస్తూ సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేశ్ నష్ట నివారణకు రాత్రిబంవళ్లు కృషి చేశారు. అయితే, తుఫాన్ నష్టాన్ని అంచనా వేసేందుకు సోమవారం నుంచి కేంద్ర ప్రతినిధి బృందం ఏపీలో పర్యటించనుంది. రెండు టీములుగా విడిపోయి మ్నొంథా తుఫాన్ ప్రభావిత జిల్లాల్లో పర్యటించనున్నారు.టీమ్-1 సభ్యులు, పర్యటన..టీమ్-1లో మినిస్ట్రీ ఆఫ్ హోమ్ ఎఫైర్స్ జాయింట్ సెక్రటరీ పుసిమి బసు, కేంద్ర ఆర్థిక శాఖ నుంచి ఎఫ్‌సీడీ డిప్యూటీ డైరెక్టర్ మహేశ్ కుమార్, రోడ్లు రవాణా, హైవేలు విజయవాడ నుంచి ఈఈ శశాంక్ కుమార్ రాయ్, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ ఇస్రో హైదరాబాద్ నుంచి శాస్త్రవేత్త సాయి భగీరథ్ ఉన్నారు. వీరంతా సోమవారం ఉదయం 10.30 గంటలకు ఏపీ సచివాలయం మొదటి బ్లాక్‌లో కార్యదర్శులు, విభాగాధిపతులతో సమావేశం అవుతారు. మొంథా తుఫానుపై ఏర్పాటు చేసిన పీపీటీ ప్రజెంటేషన్ ను తిలకిస్తారు. అనంతరం 11.15 గంటలకు ప్రకాశం జిల్లా ఒంగోలుకు బయలుదేరుతారు. మధ్యాహ్నం 2.30 సమయానికి ఆ జిల్లా అధికారులతో సమావేశమై పంటనష్టంపై ఫొటో ఎగ్జిబిషన్ తిలకిస్తారు. మధ్యాహ్నం 3.15కు కొత్తపట్నం మండలం ఆలూరు గ్రామానికి బృంద సభ్యులు చేరుకుంటారు. 3.30 నుంచి 4 గంటల వరకూ గ్రామంలో దెబ్బతిన్న పంట పొలాలు, కల్వర్టును పరిశీలిస్తారు.అలాగే చేపల చెరువులకు జరిగిన నష్టాన్ని సైతం స్థానిక అధికా రులను అడిగి తెలుసుకోనున్నారు. అనంతరం 4 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి ఒంగోలు ఎన్జీ పాడుకు చేరుకు టారు. ఎన్జీపాడు, ఒమ్మెవరం గ్రామాలను సందర్శించి పంటనష్టాన్ని అంచనా వేదయంతోపాటు రైతులతో మాట్లాడనున్నారు. సాయంత్రం 6 చేయనున్నారు. మంగళవారం ఉదయం 9.30కు తిరిగి పర్యటన పంటలను పరిశీలించి ఓడరేవు చేరుకోనున్నారు. అక్కడా పంటనష్టాన్ని పరిశీలించ నున్నారు. అనంతరం 11 గంటలకు బాపట్ల కలెక్టరేట్ కు చేరుకుని పంటనష్టంపై ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ ను తిలకించనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు తిరిగి అమరావతి సచివాలయానికి కేంద్ర బృందం చేరుకోనుంది. మధ్యాహ్నం 3 గంటలకు పరిశీలనలకు సంబంధించిన సమాచారాన్ని వివరించనున్నారు. టీమ్-2 సభ్యులు, పర్యటన.మొంథా నష్టాన్ని అంచనా వేయడానికి మరో కేంద్ర బృందం సైతం ఏపీలో పర్యటించనుంది. టీమ్-2లో అగ్రికల్చర్ అండ్ ఫార్మర్స్ వెల్ఫేర్ డైరెక్టర్ కె.పోన్నుసామి, కేంద్ర జలవనరుల శాఖ, సీడబ్ల్యూసీ, హైదరాబాద్ నుంచి శ్రీనివాసు బైరి, కేంద్ర విద్యుత్ శాఖ, సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ నుంచి డిప్యూటీ డైరెక్టర్ ఆర్తీ సింగ్, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ నుంచి అసిస్టెంట్ డైరెక్టర్ మనోజ్ కుమార్ మీనా ఉన్నారు. వీరు సోమవారం ఉదయం 10.30 గంటలకు ఏపీ సచివాలయానికి చేరుకుంటారు. బ్లాక్ వన్‌లో సెక్రటరీలు, హెచ్‌వోడీలతో మాట్లాడడంతోపాటు మొంథా తుఫానుపై పీపీటీలను తిలకించనున్నారు. 12 గంటలకు కృష్ణా జిల్లాకు చేరుకుని 12.30కు కంకిపాడు మండలం పునాధిపాడులో వరిచేలను పరిశీలించి పంట నష్టాన్ని అంచనా వేస్తాం ు.మధ్యాహ్నం ఒంటి గంటకు గన్నవరం చేరుకుని పంట నష్టంపై ఆఫీసులో ఏర్పాటు చేసిన పొటో ఎగ్జిబిషన్ తిలకిస్తారు.

# గుజరాత్‌లో ముగ్గురు ఉగ్రవాద అనుమానితుల అరెస్ట్

**గుజరాత్ :**దేశంలో మరోసారి ఉగ్రకుట్రను భగ్నం చేసింది గుజరాత్ యాంటీ టెర్రరిజమ్ స్క్వాడ్. సామాజిక వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ వివిధ ప్రాంతాలలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ముగ్గురిని అరెస్ట్ చేసింది. గుజరాత్ ఏటీఎస్ గతంలోనూ అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థలతో సంబంధమున్న అనేక ఉగ్రవాద మాడ్యూళ్లను ఛేదిందింది. తాజా అరెస్ట్ కూడా ఉగ్రవాద ఏరివేతలో ఓ పెద్ద విజయమని భావించింది. అదు పులోకి తీసుకున్నవారిపై ఏడాది కాలంగా అధికార బృందాలు నిఘావేసి ఉంచినట్లు ఏటీఎస్ వెల్లడించింది. వారికి ఉగ్రవాద సంస్థ ఐఎస్ఐఎస్‌తో సంబంధముందని పేర్కొంది. నిందితులు దేశంలో ఏదో పెద్ద ఉగ్రకుట్రకే పన్నాగం పన్నినట్లు చెప్పిన ఏటీఎస్.. అందుకోసం వారు ఇటీవల ఆయుధాల మార్పిడి కోసం గుజరాత్‌లో సంచరించినట్టు తెలిపింది. ముగ్గురిలో.. ఇద్దరు పశ్చిమ ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన వారు కాగా, మరొకరు హైదరాబాద్ వాసిగా



ఏటీఎస్ గుర్తించింది. ఈ ముగ్గురూ ఉగ్రవాదంపై ప్రత్యేక శిక్షణ పొందారని, వారి వయసు సుమారు 30 నుంచి 35 ఏళ్ల మధ్య ఉంటుందని తేల్చింది. వీరంతా రెండు వేర్వేరు సంస్థల ఉగ్ర మాడ్యూళ్లలో భాగమని తెలిపింది. నిందితులపై విచారణ చేపట్టినట్టు ఏటీఎస్ అధికారులు వెల్లడి ంచారు. వీరితో ఇంకెవరికైనా సంబంధాలు న్నాయా, వారి ప్రణాళికలేంటి అనే విషయాలు బయటపడే అవకాశమున్నట్టు తెలిపారు. ఈ విషయమై త్వరలోనే మీడియా సమావేశం నిర్వహించి పూర్తి వివరాలు వెల్లడిస్తామని స్పష్టం చేశారు అధికారులు. గతంలో నూ.2024 జులైలో అల్‌ఖైదాతో సంబంధమున్న నలుగురు ఉగ్రవాదులను గుజరాత్ ఏటీఎస్ అరెస్ట్ చేసింది. అరెస్టైన వారిలో.. ఇద్దరు గుజరాత్ వాసులు కాగా, మరో ఇద్దరు ఢిల్లీ, నొయిడా ప్రాంతాలకు చెందిన వారిగా గుర్తించారు. వారికి అల్‌ఖైదా ఇండియన్ సబ్‌కాంటినెంట్ మాడ్యూల్‌తో సంబంధమున్నట్టు తేల్చింది.

# హిందూ ధర్మం కూడా ఎక్కడా నమోదు చేసుకోలేదు

**బెంగళూరు:** దేశానికి సేవ చేస్తున్నామని చెబుతున్న సంఘ్ ఇంతవరకూ ఎందుకు రిజిస్ట్రేషన్ చేయించుకోలేదంటూ కర్ణాటక మంత్రి, కాంగ్రెస్ నేత ప్రియాంక్ ఖర్గే చేసిన వ్యాఖ్యలపై రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ ఘాటుగా స్పందించారు. 1925లో సంఘ్ ఏర్పాటైనట్టు నాటి బ్రిటిష్ ప్రభుత్వంతో అధికారికంగా నమోదు చేయించాలా అని ప్రశ్నించారు. హిందూ ధర్మం కూడా ఎక్కడా నమోదు చేసుకోలేదని, తాము కూడా ప్రత్యేకంగా రిజిస్టర్ చేయించుకో వాల్సిన అవసరం లేదని చెప్పారు.'స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా ఆర్ఎస్ఎస్‌ను అధికారికంగా నమోదు చేసుకోవడాన్ని భారతదేశం తప్పనిసరి చేయలేదు. ఆదాయం పన్ను శాఖ, కోర్టులు కూడా ఆర్ఎస్ఎస్‌ను వ్యక్తుల సంఘంగా గుర్తించాయి. ఆదాయం పన్ను నుంచి మినహాయింపు ఇచ్చాయి' అని మోహన్ భాగవత్ తెలిపారు. '100 ఇయర్స్ ఆఫ్ సంఘ్ జర్నీ: న్యూ హారిజాన్స్' అనే అంశంపై ఆర్ఎస్ఎస్ నిర్వహించిన ఇన్-హౌస్ సెషన్‌లో మోహన్ భగవత్ పలు ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. ఆర్ఎస్ఎస్ రిజిస్టర్ అయిన సంస్థ కాదని కొందరు అంటున్నా రని, ఆర్ఎస్ఎస్‌పై మూడు సార్లు నిషేధం విధించారంటే ప్రభుత్వం తమను గుర్తించినట్టే కదా అని అన్నారు. ఆర్ఎస్ఎస్‌కు గుర్తింపు లేకుంటే వాళ్లు ఎవరిని బ్యాన్ చేసినట్టు?



అని ప్రశ్నించారు. ఆర్ఎస్ఎస్‌పై నిషేధం విధించిన ప్రతిసారి కోర్టులు ఆ నిషేధాన్ని కొట్టివేసినట్టు గుర్తుచేశారు. లీగల్‌గా ఆర్ఎస్ఎస్ ఒక సంస్థ అని, రాజ్యాంగేతర సంస్థ కాదని చెప్పారు. అందువల్ల రిజిస్ట్రేషన్ అవసరం లేదని తెలిపారు. హిందూ ధర్మం కూడా ఎక్కడా నమోదు కాలేదని వివరించారు. హిందువులకు మాత్రమే.ఆర్ఎస్ఎస్ భారత త్రివర్ణ పతాకాన్ని గౌరవించదని, కాషాయం జెండాలను మాత్రమే గౌరవిస్తుందని కొందరి అభిప్రాయంగా ఉందని అడిగినప్పుడు, ఆర్ఎస్ఎస్‌లో కాషాయాన్ని గురువుగా భావిస్తామని, భారతదేశ త్రివర్ణ పతాకాన్ని ఎంతగానో గౌరవిస్తామని చెప్పారు. తమకు మువ్వన్నెల జెండాపై ఎంతో గౌరవం, విధేయతతో పాటు పతాక పరిక్షణకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. ఆర్ఎస్ఎస్‌లో హిందువు లను మాత్రమే అనుమతిస్తామని మరో ప్రశ్నకు సమాధానంగా ఆయన చెప్పారు. హిందూ అనేది మతం కాదని, భారతదేశానికి చెందిన ప్రతి ఒక్కరూ హిందువులేనని అన్నారు. బ్రాహ్మణులు కానీ ముస్లింలు కానీ, క్రిస్టియన్లు కానీ తాము వేరనే భావన వదలి భరతమాత బిడ్డలుగా ముందుకు వస్తే వారిని ఆర్ఎస్ఎస్ శాఖల్లో చేర్చుకునేందుకు స్వాగతిస్తామని చెప్పారు. 'మీ ప్రత్యేకతను స్వాగతిస్తాం. కానీ శాఖలోకి వచ్చిన ప్పుడు భరతమాత బిడ్డలుగా, హిందూ సమాజ సభ్యులుగా రావాలి' అని స్పష్టం చేశారు.బీజేపీకి ఎందుకు సపోర్ట్ చేస్తామంటే.బీజేపీకి ఆర్ఎస్ఎస్ సపోర్ట్‌పై మాట్లాడుతూ, రామాలయం కట్టేందుకు ఆ పార్టీ చొరవ తీసుకోవడమే కారణమని చెప్పారు. నిర్దిష్ట కారణం ఆధారంగా సంఘ్ సపోర్ట్ ఉంటుందని, పార్టీని బట్టి కాదని చెప్పారు. రామాలయ నిర్మాణాన్ని కాంగ్రెస్ చేపట్టి ఉంటే వాళ్లకు కూడా ఆర్ఎస్ఎస్ మద్దతిచ్చి ఉండేదన్నారు. రాజకీయ పార్టీలు సంఘ్ పరివార్‌ను అంగీకరించవని, డోర్లు మూసేస్తుంటాయని, బీజేపీ మాత్రమే ఆర్ఎస్ఎస్‌కు తలుపులు తెరిచిందని చెప్పారు.

# ప్రధాన సమస్య ఓట్ చోరీఎస్ఐఆర్ అనేది దానిని కప్పిపుచ్చే ప్రయత్నం

**న్యూ ఢిల్లీ :**ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌స భ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎస్ఐ ఆర్ అనేది ఓట్ల చోరీని కప్పిపుచ్చే ప్రయత్నమని విమర్శించారు. దీంతో ఓట్ల చోరీని సంస్థాగతం చేస్తున్నారని తెలి పారు. హరి యాణాలో మాదిరి మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీ స్‌గఢ్‌లో ఓట్ల చోరీ జరిగిందని ఆరోపించారు. మధ్యప్రదే శ్‌లోని పచ్‌మఢీలో ఓ కార్యక్రమానికి హాజరైన రాహుల్, విలేకరులతో మాట్లాడుతూ ఈ మేరకు చేశారు.'ఓట్ల దొంగతనం ఒక ప్రధాన సమస్య. ఇప్పుడు ఎస్ఐఆర్ ప్రక్రియ దానిని కప్పిపుచ్చి, అధికారికంగా గుర్తింపు ఇవ్వడానికే ఉద్దేశించింది. కొద్ది రోజుల క్రితం నేను హరియాణా ఎన్నికలపై ఒక ప్రెజెంటేషన్ ఇచ్చాను. అక్కడ ఓటు చోరీ జరిగినట్లు నేను స్పష్టంగా చూశా. సుమారు 25 లక్షల ఓట్లు దొంగలించారు.అంటే ప్రతి 8 ఓట్లలో ఒకరిది నకిలీ ఓటు. ఆ డేటా చూసిన తర్వాత నేను నమ్ముతున్నా. అదే విధంగా మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో కూడా ఓటు దోపిడీ జరిగింది. ఇది బీజేపీ, ఈసీ కలిసి రూపొందించిన వ్యవస్థ. మా వద్ద ఇంకా చాలా వివరణాత్మక సమాచారం ఉంది. ఇప్పటివరకు కొంత మాత్రమే చూపించాం. తగిన సమయానికి మిగతా ఆధారాలను కూడా బయటపెడతాం' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.రాజ్యాంగాన్ని ధ్వంసం చేయడానికే ప్రత్నయం ఇప్పుడు ప్రధాన సమస్య ఏంటంటే, ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతుందని రాహుల్ గాంధీ ఆరోపించారు.



'ప్రజాస్వామ్యంపై నేరుగా దాడి జరుగుతోంది. అంబేద్కర్ రాజ్యాంగాన్ని ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కలిసి ఈ చర్యను సమన్వయం చేస్తున్నారు. ఫలితంగా దేశం తీవ్రంగా నష్టపోతో ంది. భారత మాతకు నష్టం జరుగుతోంది' అని రాహుల్ వ్యాఖ్యానించారు.బిహార్ మార్పు కోసమే బిహార్ ప్రజలు ఓటు వేశారు: తేజస్వీ యాదవ్‌మరోవైపు, బిహార్ ఎన్నికల్లో ఇండియా కూటమి విజయం సాధిస్తుందని సీఎం అభ్యర్థి తేజస్వీ యాదవ్ విశ్వాసం వ్యక్తం చేశారు. బిహార్‌ప్రజలు మార్పు కోసం ఓటేశారని, నవంబర్ 11న జరిగే ఎన్నికల్లో కూడా అదే చేస్తారని అన్నారు. చివరి రోజు ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో తేజస్వీ యావద్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీని విమర్శిం చారు. తమ ప్రభుత్వం ఉన్న 17 నెలల సమయంలో ఇచ్చిన రిజర్వేషన్ గురించి ప్రధాని గానీ, మరెవరైనా మంత్రులు గానీ మాట్లాడటం లేదని అన్నారు. ప్రజలకు లభించాల్సిన 65% రిజర్వేషన్‌ను ప్రధాని ఇవ్వలేదని విమర్శించారు. ఆయన బిహార్‌కు, గుజరాత్‌కు ఏమి ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు.హరియాణాలోని ఓటర్ల జాబితాలో లారిస్సా ఫొటోతో 22 ఓట్లు నమోదు కావడం వెనుక కేంద్రీకృత ప్లాన్ ఉందని నవంబర్ 5న రాహుల్ గాంధీ ఆరోపించారు. లారిస్సా ఫొటోను కలిగిన ఓటర్లకు సీమా, స్వీటీ, సరస్వతి అనే వివిధ పేర్లు పెట్టారని తెలిపారు. లారిస్సా ఫొటోతో ఓట్లు కలిగిన వాళ్లు రాయ్ అసెంబ్లీ స్థానంలోని 10 పోలింగ్ బూత్‌లలో 22 సార్లు ఓట్లు వేశారని తెలిపారు. ఈ మేరకు వివరాలతో కూడిన 'హెచ్-ఫైల్స్' తమ వద్ద ఉన్నాయని రాహుల్ చెప్పారు. హరియాణాలో 25.41 లక్షల మంది నకిలీ ఓటర్లు ఉన్నారని చెప్పారు. వీరిలో 19.26 లక్షల మందికి ఒకటికి మించి ఓట్లు ఉండగా, 93వేల మందికి తప్పుడు అడ్రస్‌లతో ఓట్లు, 5.21 లక్షల మంది డూప్లికేట్ ఓటర్లు ఉన్నారని వివరించారు.

# భారత్ ఎలాంటి పరిస్థితికైనా సిద్ధం
# పాకిస్తాన్‌కు రాజ్‌నాథ్ సింగ్ స్ట్రాంగ్ వార్నింగ్


**న్యూ ఢిల్లీ :**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి అంతర్జాతీయ వేదికపై సంచలనాత్మక వ్యాఖ్యలు చేశారు. పాకిస్తాన్ రహస్యంగా భూగర్భ అణు పరీక్షలు నిర్వహిస్తోందని ఆయన అన్నారు. సిబిఎస్ నెట్‌వర్క్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో, అనేక దేశాలు అణ్వాయుధాలను పరీక్షిస్తూనే ఉన్నాయని, అమెరికా సంయమనం పాటిస్తున్నదని ట్రంప్ పేర్కొన్నారు. ఈ ప్రకటన దక్షిణాసియాలో భద్రతా పరిస్థితి గురించి ప్రశ్నలను లేవనెత్తడమే కాకుండా, భారతదేశం-పాకిస్తాన్ అణు విధానాలపై అంతర్జాతీయ సమాజం దృష్టిని కేంద్రీకరించింది. అయితే, పాకిస్తాన్ ఈ వాదనను నిర్ద్వంద్వంగా తిరస్కరించింది. ఇది తప్పు, తప్పుదారి పట్టించేది అని పేర్కొంది.భారత్ స్ట్రాంగ్ కౌంటర్‌అయితే ట్రంప్ వాదనకు భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పందించారు. భారతదేశం ఎటువంటి పరిస్థితికైనా సిద్ధంగా ఉందని అన్నారు. ప్రముఖ మీడియాతో మాట్లాడుతూ,



"పరీక్షలు నిర్వహించాలనుకునే దేశాలు అలాగే చేయాలి. మేము ఎవరినీ ఆపబోము, కానీ సమయం వస్తే, భారతదేశం ఏదైనా సవాలుకు ప్రతిస్పందించడానికి సిద్ధంగా ఉంది" అని అన్నారు. భారతదేశం అటువంటి కథనాల వల్ల నిరుత్సాహపడదని ఆయన స్పష్టం చేశారు. భారతదేశం విధానం సంయమనం, సంసిద్ధత రెండింటిపై ఆధారపడి ఉంటుంది. భారతదేశం కూడా పరీక్షలు నిర్వహిస్తుందా అని అడిగినప్పుడు, "వారు అలా చేస్తారో లేదో చూద్దాం" అని ఆయన బదులిచ్చారు.అమెరికా ఆరోపణలపై పాకిస్తాన్పాకిస్తాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ వెంటనే స్పందించింది. ఒక సీనియర్ అధికారి మాట్లాడుతూ, "మేము ఏకపక్ష పరీక్ష-తాత్కాలిక నిషేధ విధానాన్ని కొనసాగిస్తున్నాము. మేము గతంలో అణు పరీక్ష నిర్వహించలేదు. ఇప్పుడు కూడా నిర్వహించబోము." అని తేల్చి చెప్పారు. అయితే, పాకిస్తాన్ అణు కార్యక్రమం పారదర్శకంగా లేదని, చైనా-ఉత్తర కొరియాతో దాని సాంకేతిక సహకారం చాలా కాలంగా ప్రపంచ ఆందోళనకు కారణమవుతోందని నిపుణులు అంటున్నారు.

# ఉద్ధవ్ ఠాక్రే నివాసం వద్ద డ్రోన్ భద్రతపై ఆందోళనలు

**ముంబై:** శివసేన చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే నివాసం 'మాతోశ్రీ'కి సమీపంలో ఆదివారంనాడు ఒక డ్రోన్ ఎగురుతూ కనిపించింది. ఈ విషయాన్ని వెంటనే అక్కడి భద్రతా సిబ్బంది ఠాక్రేకు తెలియజేశారు. ఈ ఘటనపై ఉద్ధవ్ శివసేన వర్గాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. ఠాక్రేపై నిఘాకు ఈ డ్రోన్‌ను ఉపయోగించి ఉంటారని అనుమానం వ్యక్తమవుతుండగా, పోలీసులకు ఫిర్యాదు చేసే ఆలోచనలో ఆ పార్టీ ఉంది.కాగా, ముంబై మెట్రోపాలిటన్ రీజియన్ డవలప్‌మెంట్ అథారిటీ (ఎంఎంఆర్‌డీఏ) అనుమతితోనే బీకేసీ, ఖేర్వాడి ప్రాంతాల్లో డ్రోన్ ఆపరేషన్‌ను నిర్వహిస్తున్నట్టు ముంబై పోలీసులు తెలిపారు. అధీకృత సర్వే ప్రయోజనాల కోసమే డ్రోన్స్ వాడుతున్నట్టు చెప్పారు. ఈ ఘటనకు సంబంధించిన తప్పుడు సమాచారాన్ని



వ్యాప్తి చేయవద్దని ప్రజలను కోరారు.ఏ సర్వే చెప్పింది ఆదిత్యఎంఎంఆర్‌డీఏ వివరణపై ఆదిత్య ఠాక్రే మండిపడ్డారు. ఇళ్ల లోపల ఏరియల్ గూఢచర్యం జరపమని ఏ సర్వే చెప్పిందని నిలదీశారు. ముందుగా ఆయా ప్రాంతాల్లోని నివాసం ఉంటున్న వారికి సమాచారం ఇవ్వాల్సిన అవసరం లేదా అని అధికారులను ప్రశ్నించారు. ఎంఎంఆర్‌డీఏ ప్రత్యేకించి తమ నివాసాన్నే మానిటర్ చేసిందా, కేబీసీ ఏరియా మొత్తాన్ని మానిటర్ చేసిందా అని నిలదీసారు. ఏరియల్ సర్వేలకు బదులు అసంపూర్తిగా ఉన్న, అవినీతి మచ్చపడిన ఎంటీహెచ్ఎల్ (అటల్ సేతు) వంటి ప్రాజెక్టులపై ఎంఎంఆర్‌డీఏ దృష్టి సారిస్తే బాగుంటుందని అన్నారు. పౌరుల ప్రైవసీ, భద్రతపై విషయంలో జవాబుదారీతనం ఉండాలని, దీనిపై ముంబై పోలీసులు సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాగా, గతంలోనూ మాతోశ్రీ సమీపంలో డ్రోన్ కనిపించడంతో ఠాక్రే నివాసం వద్ద భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.

# పాక్ ఆర్మీ చీఫ్‌కు లబ్ధి చేకూర్చే రాజ్యాంగ సవరణ భగ్గుమన్న ప్రతిపక్షాలు



**పాక్:** ఆర్మీ చీఫ్ ఆసిఫ్ మునీర్‌కు అపరిమిత అధికారాలు కట్టబెట్టేలా రాజ్యాంగ సవరణకు సిద్ధమైన షహబాజ్ షరీఫ్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. దేశవ్యాప్తంగా ఆదివారం నిరసన కార్యక్రమాలకు దిగాయి. ప్రభుత్వ చర్యలతో రాజ్యాంగ పునాదులు ధ్వంసమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించాయి పాక్‌లోని రాజ్యాంగబద్ధ వ్యవస్థల అధికారాలు, రక్షణలను సమూలంగా మార్చేలా పాక్ ప్రభుత్వం 27వ రాజ్యాంగ సవరణను తీసుకొచ్చింది. దీని ప్రకారం, సైన్యం, నావికాదళం, ఎయిర్‌ఫోర్స్‌కు అధిపతిగా ఆర్మీ చీఫ్‌ను నియమించేలా ప్రత్యేక చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్స్ (సీడీఎఫ్) పదవిని ఏర్పాటు చేయనున్నారు. ఫీల్డ్ మార్షల్ స్థాయి అధికారికి ఈ పదవిని కేటాయిస్తారు. అంటే, పార్లమెంటు ఆమోదం అనంతరం ప్రస్తుత ఫీల్డ్ మార్షల్, ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్.. నేవీ, ఎయిర్ ఫోర్స్‌కు కూడా అధిపతిగా మారుతారు. ఇక సీడీఎఫ్‌గా చేసిన వారిపై పదవీ విరమణ తరువాత ఎలాంటి దర్యాప్తులు జరపకుండా జీవితకాల రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. దీంతో, పాక్‌లో ప్రతిపక్షాలు ఆగ్రహం ఆకాశాన్నంటింది 'ఈ ముసాయిదా సవరణ చట్టంగా మారితే ఫీల్డ్ మార్షల్ మునీర్‌కు జీవితకాల రక్షణ లభిస్తుంది. ఆయనపై కేసు పెట్టేందుకు ఎలాంటి అవకాశం ఉండదు. ఎన్నో తప్పులు చేసి భయపడిపోతున్న ఆసిమ్ మునీర్ తన చుట్టూ తానే ఓ రక్షణ కవచాన్ని ఏర్పాటు చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. దేశానికి అన్యాయం చేసినందుకు దోషిగా నిలబడాల్సి వస్తుందని భయపడుతున్నారు. అందుకే జీవితకాల రక్షణను ఏర్పాటు చేసుకుంటున్నారు' అని పీటీఐ ప్రతినిధి ఒకరు మీడియాతో మండిపడ్డారు.

# దేశంలో భారీ ఉగ్రకుట్ర భగ్నం ముగ్గురు అరెస్ట్



**గుజరాత్ :** దేశంలో భారీ ఉగ్రకుట్రను గుజరాత్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ భగ్నం చేసింది. ఈ మేరకు ముగ్గురు అనుమానితుల్ని అదుపులోకి తీసుకుంది. వారికి ఉగ్రవాద సంస్థ ఐఎస్ఐఎస్ తో సంబంధాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఆయుధాలు సరఫరా చేస్తున్నారనే ఆరోపణలు వారిపై ఉన్నాయని ఏటీఎస్ అధికారులు తెలిపారు. ఈ మేరకు ఏడాది కాలంగా వారిపై నిఘా ఉంచినట్లు వెల్లడించారు. వారు దేశంలోని పలు ప్రాంతాల్లో ఉగ్రదాడులకు ప్లాన్ చేసినట్లు అధికారులు వివరించారు. ఇందులో భాగంగానే ఆయుధాల మార్పిడి కోసం గుజరాత్‌కు వచ్చినట్లు గుర్తించారు. అరెస్టయిన ముగ్గురు అనుమానితులు రెండు వేర్వేరు మాడ్యూల్‌లకు చెందినవారుగా పేర్కొన్నారు. కాగా, ఈ ఏడాది ఆరంభంలో ఐదుగురు ఆల్‌ఖైదా ఉగ్రవాదులను గుజరాత్ ఏటీఎస్ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.


# తేజ్ ప్రతాప్‌కు 'వై ప్లస్' సెక్యూరిటీ- బిహార్ ఎన్నికల వేళ కేంద్రం కీలక నిర్ణయం



**బిహార్ :** అసెంబ్లీ ఎన్నికల రెండో విడత పోలింగ్‌కు ముందు మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ పెద్ద కుమారుడు, జనశక్తి జనతాదళ్ జాతీయ అధ్యక్షుడు తేజ్ ప్రతాప్ యాదవ్‌కు 'వై ప్లస్' కేటగిరీ భద్రతను కేంద్ర హోంశాఖ మంజూరు చేసింది. శత్రువులు తనను హత్య చేసే ముప్పు ఉందని తేజ్ ప్రతాప్ ఆందోళన వ్యక్తం చేయడంతో కేంద్ర సర్కారు ఈ నిర్ణయం తీసుకుంది. దీనిపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. తనను శత్రువులు హత్యచేసే గండం ఉందని, ప్రతి ఒక్కరు శత్రువుల్లాగే కనిపిస్తున్నారని తేజ్ ప్రతాప్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణాలకు ముప్పు ఉండబట్టే, తనకు భద్రతను కేంద్ర ప్రభుత్వం పెంచిందన్నారు. అయితే తన శత్రువుల వివరాలను బయటపెట్టలేనని ఆయన స్పష్టం చేశారు. ఇక తన తమ్ముడు, ఆర్జేడీ అగ్రనేత తేజస్వి యాదవ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. తన దీవెనలు తమ్ముడితో ఉంటాయని, తేజస్వి జీవితంలో ఇంకా పురోగమించాలని తేజ్ ప్రతాప్ ఆకాంక్షించారు.

# జపాన్‌లో భారీ భూకంపం సునామీ హెచ్చరికలు జారీ

**జపాన్ :**జపాన్ లో భారీ భూకంపం సంభవిం చింది. ఇవాటే ప్రిఫెక్చర్ తీరంలో ఆదివారం మధ్యాహ్నం సమయంలో భూమి ఒక్కసారిగా కంపించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 6.7గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. సముద్ర గర్భంలో 10 కిలోమీ టర్ల లోతున భూకంప కేంద్రాన్ని గుర్తించారు. అధికారులు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. ఇవాటే



తీరప్రాంతంలో కొన్ని ప్రాంతాలను 1 మీటరు ఎత్తు వరకు అలలు తాకవచ్చు అని హెచ్చరిం చారు. ప్రజలు తీర ప్రాంతాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. ఈ ప్రాంతాన్ని ప్రకం పనలు తాకవచ్చని హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా, సురక్షితంగా ఉండాలని పేర్కొన్నారు.

# సంబరంగా మున్నూరుకాపు వన సమారాధన

- ఆటపాటలతో అలరించిన చిన్నారులు
- కార్తీక దీపోత్సవం, గోపూజ కార్యక్రమాల నిర్వహణ

**కొత్తగూడెం:** మున్నూరుకాపు సంక్షేమ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం లక్ష్మీదేవిపల్లి మండలం సెంట్రల్ పార్క్ నందు నిర్వహించిన మున్నూరుకాపు వనసమారాధన ఎంతో ఆటపాటలతో ఎంతో సంబరంగా కొనసాగింది. తొలుత కార్తీక దీపాలను వెలిగించి, గోపూజ నిర్వహించారు. అనంతరం హైదరాబాద్‌కు చెందిన సంతోష్ ఈవెంట్స్ వారిచే సంగీత విభావరి నిర్వహించారు. కొత్తగూడెం, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి మండలాలతోపాటు జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి మున్నూరుకాపు కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పలువురు ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు. విద్యానగర్ కాలనీకి చెందిన రంగరాజు రాజేశ్వరారవు మనుమరాలు ఇంటర్మీడియట్ బైపీసీలో 980 మార్కులు సాధించి, మమత డెంటల్ కళాశాలలో బీడీఎస్ సీటు సాధించిన ందుకుగాను సంఘం ఆధ్వర్యంలో సత్కరించారు. తెలంగాణ ఉద్యమకారుడు, మున్నూరుకాపు నాయకులు మదనయ్యను శాలువాతో సత్కరించారు. జిల్లా గ్రంథాలయాల అభివృద్ధి







చైర్మన్ పసుపులేటి వీరబాబు, సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ బాపట్ల మురళి, జిల్లా నాయకులు గాండ్ల సురేష్ ముఖ్య అతిధులుగా హాజరై మాట్లాడుతూ కులస్తులకు తాము ఎల్లప్పుడూ అం దుబాటులో ఉంటామని చెప్పారు. అనంతరం మున్నూ రుకాపు కులబాంధవులందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశా రు. జిల్లా అధ్యక్షులు కాసా హన్మంతరావు ఆధ్వర్యంలో నిర్వ హించిన ఈ కార్యక్రమంలో కార్యదర్శి గోపాలకృష్ణయ్య, ట్రెజరర్ మహా లక్ష్మి నర్సింహారావు, నాగేశ్వరరావు, వల్లాల ప్రసాద్, ఏను గుల వెంగళరావు, మణుగూరు మండల కార్యదర్శి గాండ్ల సురేష్, అశ్వాపురం కార్యదర్శి కమటం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్షత్రియ వన సమారాధన మహోత్సవం

- భవ్య శ్రీ లక్ష్మిని సన్మానించిన క్షత్రియ సేవా సంఘం

**అశ్వారావుపేట:** మున్సిపాలిటీ పరిధిలోని రాఖీ గార్డెన్స్‌లో ఆదివారం ఘనంగా క్షత్రియ వన సమారాధన మహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమాన్ని కునాదరాజు సోమరాజు ఆధ్వర్యంలో మండల క్షత్రియ సంఘం నాయకులు నిర్వహి ంచారు. జిల్లా వ్యాప్తంగా, ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల నుండి క్షత్రియులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముందుగా ఉసిరి చెట్టుకు పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రముఖుల ప్రసంగాలు అనంతరం వచ్చిన అతిధులకు మండల క్షత్రియ సంఘ సభ్యులు వారికి పూలమాలలు వేసి శాలువాలను కప్పి క్షత్రియ సంఘం మెమోటోలను అందించి సత్కరించారు. సమావేశంలో కునాదరాజు సోమరాజు మాట్లాడుతూ క్షత్రియ సమాజ ఐక్యతకు, పరస్పర స్నేహాభిమానాలకు ఇలాంటి వనభోజనాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు. సమాజ అభివృద్ధి, యువతలో సేవా భావం పెంపొందించాలనే లక్ష్యంతో ప్రతి సంవత్సరం ఇలాంటి మహోత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కుల మతాలకతీతంగా క్షత్రియ సేవా సమితి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంది అని అన్నారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట పట్టణానికి చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్, రిపోర్టర్ అయినటువంటి కేశిబోయిన వీరాంజనేయులు రమాదేవి దంపతుల కుమార్తె భవ్య శ్రీ లక్ష్మి చదరంగంలో జాతీయస్థాయిలో అర్హత సాధించిన శుభ సందర్భంగా తనను సన్మానించి రూ.10 వేల పారితోషికం అందించారు. జాతీయ స్థాయికి చేరుకోవడం మన ప్రాంతానికి ఎంతో గర్వకారణమని, భవ్యశ్రీ లక్ష్మి ఇలాంటి మరిన్ని విజయాలు సాధించి పట్టణానికి మంచి పేరు తీసుకురావాలని కోరు కుంటున్నామని వారు తెలిపారు. అనంతరం క్షత్రియ కుటుంబ సభ్యులు అందరూ కలిసి సభాధ్యక్షులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్షత్రియ సేవా సమితి కార్యదర్శి, క్షత్రియ సేవా సమితి బుద్దాం కార్యదర్శి కునాదరాజు సోమరాజు దంపతులను








ఘనంగా సన్మానించారు. అనంతరం కుటుంబ సమేతంగా సహపంక్తి భోజనాలు చేసి మధ్యాహ్నం నుండి సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు పిల్లలకు ఆటలు పోటీలు నిర్వహించి గెలు పొందిన వారికి అశ్వారావుపేట మండల క్షత్రియ సంఘం బహు మతులు అందించడంతో కార్యక్రమం ముగిసింది. కార్యక్ర మంలో స్థానిక నాయకులు, పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్షత్రియ సంఘం అధ్య క్షులు వేగేశ్న రామకృష్ణంరాజు, డాక్టర్ రమేష్ దాట్ల, చిలుకూరి సూర్యనారాయణరాజు, పిన్నమరాజు జోగిరాజు, పిన్నమ్మరాజు నరసింహారాజు, ముదునూరి రవి శేఖర్ వర్మ, స్థానిక నాయకులు దండు శ్రీనివాసరాజు, పెన్మత్స ప్రసాద్ రాజు, పెన్మత్స మురళి రాజు, పెన్మత్స సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# భారత విప్లవ ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దాం







**అశ్వారావుపేట :** సిపిఎంఎల్ మాస్ లైన్ దమ్మపేట మండల కమిటీ ఆధ్వర్యంలో గురవాయిగూడెం, జమేదార్ బంజర్,గండుగలపల్లి, చిల్లగుంపు, గొర్రెగుట్ట, గ్రామలలో భారత విప్లవ ఉద్యమంలో అమరులైన అమరవీరుల సంస్మరణసభలు నిర్వహించడం జరిగింది. పార్టీ పతాకాన్ని మండల, గ్రామాల నాయకులు తాటి సత్యం, తామా రాముడు, కుంజా కాంతారావు, కేసరి వేంకటేష్,బైటి పాపారావు లు ఆవిష్కరి ంచారు ఈ సందర్భంగా జరిగిన సభలో మండల కార్యదర్శి కుర్సం ముత్యాలరావు అధ్యక్షతన పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు అమర్లపూడి రాము మాట్లాడుతూ భారతదేశంలో అసమానతలు,దోపిడి, పీడన లేని రాజ్యం కోసం అనేకమంది విప్లవకారులు వారి ప్రాణాలను తృణప్రాయం అర్పించారని వారున్నారు దేశంలో అణగారిన పేదలను సమీకరించి భూమికోసం, బుక్తికోసం,ఈ దేశ విముక్తి కోసం, దున్నేవానికి భూమి కావాలని సమీకరించి ప్రజా ఉద్యమాల ద్వారా భూమిపంచిన.చరిత్ర భారతవిప్లవ కమ్యూనిస్టు పార్టీకి ఉందని వారు అన్నారుఈ మహా ఉద్యమ పోరాటంలో 1969 నుండి నాటి వరకు చారు మజుందార్, దేవరపల్లి వెంకటేశ్వరరావు, తరిమెళ్ళ నాగిరెడ్డి, చంద్ర పుల్లారెడ్డి, రాయల సుభాష్ చంద్రబోస్. ధర్మన్న, పూనెం లింగన్న, రాయల చంద్రశేఖర్, ఏనుగు అప్పయ్య, బత్తుల వెంకటేశ్వరరావు డివి కృష్ణ,కాచనపల్లి అమరవీరులు చంద్ర కృష్ణమూర్తి, పగడాల వెంకన్నలి అనేకమంది విప్లవ వీరులు సమాజ మార్పు కోసం సమ సమాజం రావాలని భారత దేశంలో సోషలిస్టు వ్యవస్థ రావాలని జరిగిన పోరాటాలలో పోలీసు దొంగెదురు కాల్పుల్లో, అనారోగ్యాలతో మరణించారని అన్నారువారు ఎన్నో ఉన్నతమైన విద్య అభ్యసించి కుటుంబాలను వదిలేసుకొని వారి అమూల్యమైన జీవితాన్ని ఈ వ్యవస్థ మార్పు కోసం పనిచేసిన వీర యోధులని వారి ఆశ సాధనలో మన మనమందరం వారి ఆశయాలు కనుగుణంగా పనిచేయటమే వారికి ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు ఈ కార్యక్రమంలో తామ రాముడు, కొంజ పాపారావు, కేసరి చిన్న వెంకటేశ్వరావు, తాటి రాఘవమ్మ, కుంజ కాంతారావు, సున్నం జగన్, ఓకే మహేష్, సున్నం శివ కేసరి వెంకటేష్ బండి ఆదినారాయణ, పద్దం లక్ష్మయ్య, పదం ఎర్రయ్య బొగ్గం రాము, బయటి పాపారావు, ఏదిరాజు వరలక్ష్మి, సోయం లక్ష్మయ్య, సోయం నాగేష్,బొగ్గం మల్లికార్జున్ కుంజ లక్ష్ముడు తదితరులు పాల్గొన్నారు.

# కోడిగుడ్లను తినని వారు ఈ ఆహారాలను తినాలి.. ఎన్నో అద్భుతమైన లాభాలను పొందవచ్చు..

కోడిగుడ్లను తినడం వల్ల ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. కోడిగుడ్లలో మన శరీరానికి కావల్సిన దాదాపు అన్ని పోషకాలు ఉంటాయి. అత్యుత్తమ ప్రోటీన్లు, విటమిన్ డి, అనేక రకాల బి విటమిన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. అం దుకనే కోడిగుడ్లను సంపూర్ణ పౌష్టికాహారంగా చెబుతారు. అయితే కోడిగుడ్లను కొందరు తినలేరు. శాకాహారం తినేవారితోపాటు అలర్జీలు ఉండేవారు కోడిగుడ్లను తినరు. దీని వల్ల అనేక పోషకాలను కోల్పోయిన భావన కలుగుతుంది. అయితే కోడిగుడ్లను తినకపోయినా ఫర్వాలేదు, ఎందుకంటే అచ్చం గుడ్లలో ఉండే లాంటి పోషకాలు ఇతర శాకాహారాల్లోనూ ఉంటాయి. వాటిని తినడం వల్ల కూడా కోడిగుడ్లను తిన్న లాంటి పోషకాలను పొందవచ్చు. ఆయా ఆహారాలను కోడిగుడ్లకు చక్కని ప్రత్యామ్నా యంగా చెప్పవచ్చు. అందువల్ల వాటిని తింటే కోడిగుడ్ల మాదిరిగా ఎన్నో పోషకాలను పొందవచ్చు.సోయా టోఫును కోడిగుడ్లకు చక్కని ప్రత్యామ్నాయంగా చెప్పవచ్చు. ఇందులో అత్యుత్తమ స్థాయి వృక్ష సంబంధ ప్రోటీన్లు ఉంటాయి. మన శరీరానికి



కావల్సిన 9 ముఖ్యమైన అమైనో ఆమ్లాలు మనకు సోయా టోఫు ద్వారా లభిస్తాయి. అలాగే ఐరన్, క్యాల్షియం, మాంగనీస్ కూడా అధిక మొత్తంలో లభిస్తాయి. సోయా టోఫును తినడం వల్ల కండరాలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. కొలెస్ట్రాల్ అసలే ఉండదు. కనుక బరువు తగ్గడం తేలికవుతుంది. ఇందులో ఉండే ఐసో ఫ్లేవోన్స్ ఎముకలను, గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. అలాగే పెరుగును కూడా కోడిగుడ్లకు ప్రత్యామ్నా యంగా చెప్పవచ్చు. ఇందులో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. క్యాల్షియంను అధికంగా పొందవచ్చు. పెరుగును అత్యుత్తమ ప్రో బయోటిక్ ఆహారంగా చెబుతారు. దీన్ని రోజూ తింటుంటే జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణ శక్తి పెరుగుతుంది. క్యాల్షియం వల్ల ఎముకలు, దంతాలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి.పప్పు దినుసులు, కినోవా..పప్పు దినుసులు, బీన్స్‌ను కూడా కోడిగుడ్లకు చక్కని ప్రత్యామ్నాయ ఆహారంగా పేర్కొనవచ్చు. వీటిల్లో ఫైబర్ అధిక మొత్తంలో ఉంటుంది. ప్రోటీన్లు సైతం అధికంగా లభిస్తాయి. ఐరన్, ఫోలేట్ వంటి పోషకాలను కూడా పొందవచ్చు. వీటిని తినడం వల్ల జీర్ణ శక్తి మెరుగు పడుతుంది. షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. ఫోలేట్ వల్ల గర్భస్థ శిశువుకు మేలు జరుగుతుంది. గర్భిణీలు ఆరోగ్యంగా ఉంటారు. అలాగే కోడిగుడ్లను తినలేని వారు కినోవాను తీసుకోవచ్చు. ఇందులోనూ ప్రోటీన్లు అధిక మొత్తంలో ఉంటాయి. అలాగే ఫైబర్, మెగ్నిషియం, ఐరన్ వంటి పోషకాలను సైతం పొందవచ్చు. కినోవాను తింటే శరీరంలో శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. చురుగ్గా ఉంటారు. ఉత్సాహంగా పనిచేస్తారు. బద్దకం పోతుంది. నీరసం, అలసట తగ్గుతాయి. శరీరానికి కావల్సిన శక్తి లభిస్తుంది. కినోవాలో ఉండే మెగ్నిషియం కారణంగా కండరాలు ప్రశాంతంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. కండరాల నొప్పులు తగ్గుతాయి. నాడీ మండల వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.పనీర్, అవిసె గింజలు.. కోడిగుడ్లను తినని వారికి పనీర్ కూడా చక్కని ఆహారం అని చెప్పవచ్చు. దీన్ని తింటున్నా కూడా హై క్వాలిటీ ప్రోటీన్లు లభిస్తాయి. అలాగే క్యాల్షియం, విటమిన్ బి12 వంటి పోషకాలను సైతం పొందవచ్చు. పనీర్‌ను తినడం వల్ల శరీరానికి శక్తి లభించి ఉత్సాహంగా మారుతారు. చురుగ్గా పనిచేస్తారు. బరువును నియంత్రణలో ఉంచుకోవచ్చు. కండరాలకు మరమ్మత్తులు జరుగుతాయి. కండరాలు ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే అవిసె గింజలను తింటున్న కూడా ఉపయోగం ఉంటుంది. వీటిని కూడా కోడిగు డ్లకు ప్రత్యామ్నాయ ఆహారంగా చెప్పవచ్చు. వీటిల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి మెదడును, గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. శరీరానికి కావల్సిన ఫైబర్‌ను అందిస్తాయి. దీని వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఇలా కోడిగుడ్లను తిననివారు ఆయా ఆహారాలను వాటికి ప్రత్యామ్నాయంగా తినవచ్చు. దీంతో అనేక లాభాలను పొందవచ్చు.

## అకస్మాత్తుగా బరువు తగ్గుతున్నారా.. నీరసంగా ఉంటుందా

చాలా మంది అధికంగా బరువు పెరిగేందుకు పలు కారణాలు ఉన్నట్లే కొందరు బరువు తగ్గేందుకు కూడా పలు కారణాలు ఉంటాయి. దీర్ఘకాలికంగా మందులను వాడడం, హైపర్ థైరాయిడ్ సమస్య ఉండడం, లోబీపీ, లో షుగర్, పోషకాహార లోపం వంటి అనేక కారణాల వల్ల కొందరు ఉన్నట్లుండి సడెన్‌గా బరు వు తగ్గుతారు. ఈ తేడాను కూడా స్పష్టంగా గమనించవచ్చు. అయితే ఇతర అనారోగ్య సమస్యలు ఏమీ లేకపోతే బరువు తగ్గడం గురించి చింతించాల్సిన పనిలేదు. ఇక బరువు తగ్గుతున్నవారు నీరసం గనక ఉంటే అప్పుడు కచ్చితంగా ఆహారం విషయంలో మార్పులు చేసుకోవాలి. ముఖ్యంగా కొన్ని రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల నీరసం తగ్గడంతోపాటు బరువు నియంత్రణలో ఉంటుంది. బరువు తగ్గకుండా అడ్డుకోవచ్చు. ఆరోగ్యంగా ఉంటారు.రోజూ ఆహారంలో బాదం పప్పు, జీడిపప్పు, వాల్ నట్స్, పీకన్ నట్స్, గుమ్మడికాయ విత్తనాలు, పొద్దు తిరుగుడు విత్తనాలు వంటి వాటిని తీసుకుంటుండాలి. వీటిని గుప్పెడు మోతాదులో నీటిలో నానబెట్టి తినాలి. అన్నింటినీ కలిపి గుప్పెడు మోతాదులో తింటున్నా ఉపయోగం ఉంటుంది. ఈ గింజలు, విత్తనాలను తినడం వల్ల శరీరానికి ఆరోగ్యకరమైన కొవ్వులతోపాటు ప్రోటీన్లు అధిక మొత్తంలో లభిస్తాయి. ఇవి బరువును అదుపులో ఉంచుతాయి. శరీరానికి శక్తిని అందించి నీరసాన్ని తగ్గిస్తాయి. పీనట్ బటర్‌ను ఆహారంలో భాగం చేసుకున్నా ఉపయోగం ఉంటుంది. ఇందులో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లు శరీరానికి ఎంతో శక్తిని అందించి ఉత్సాహంగా ఉండేలా చేస్తాయి. దీంతో నీరసం తగ్గుతుంది. బరువు నియంత్రణలో ఉంటుంది. బరువు తగ్గకుండా అడ్డుకోవచ్చు.నూనెలు..అవకాడోలలో మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వుల జాబితాకు చెందుతాయి. కనుక అవకాడోలను తరచూ తింటుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. ఇవి కూడా శక్తిని అందించి బరువును అదుపులో ఉంచుతాయి. ఆలివ్ ఆయిల్, కొబ్బరినూనె, కనోలా ఆయిల్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే ఉపయోగం ఉంటుంది. బరువును పెంచడంలో, నీరసాన్ని తగ్గించడంలో ఇవి ఎంతగానో పనిచేస్తాయి. అలాగే వారంలో కనీసం 2 నుంచి 3 సార్లు



చేపలను తింటుంటే ఉపయోగం ఉంటుంది. చేపల్లో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు శరీరానికి శక్తిని అందించి నీరసం తగ్గేలా చేస్తాయి. దీంతో ఉత్సాహంగా ఉంటారు. చికెన్, మటన్ వంటి ఆహారాలను తరచూ తింటున్నా ఉపయోగం ఉంటుంది. బరువు తగ్గుతున్నవారు, నీరసంగా ఉన్నవారు ఈ ఆహారాలను తింటుంటే మేలు జరుగుతు ంది.కో డిగుడ్లు.. బరువు తగ్గుతున్నవారు తీసుకోవాల్సిన ఆహారాల్లో కోడిగుడ్లు కూడా ఒకటి. వీటిని రోజుకు ఒకటి చొప్పున ఉడకబెట్టి తింటుండాలి. కోడిగుడ్లలో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, ప్రోటీన్లు ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని అందించి ఉత్సాహంగా ఉండేలా చేస్తాయి. బరువు అదుపులో ఉండేలా చూస్తాయి. అలాగే కొవ్వు తీయని ఫుల్ క్రీమ్ పాలను తాగవచ్చు.

# సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## : రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డ

**హైదరాబాద్:** సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి సూచించారు. ఫోన్ కాల్, సోషల్ మీడియా, ఆన్‌లైన్ ఇంటరాక్షన్‌తోనే సైబర్ కేటుగాళ్లు నేరాలు చేస్తున్నారని తెలిపారు. పాత నేరస్థుల మాదిరిగానే కొత్త నేరస్థులు కూడా డేటాను సులభంగా సేకరిస్తున్నారని చెప్పుకొచ్చారు. ఎవరు ధనవంతులు..? ఏ లొకేషన్‌లో ఎవరూ ఉంటారు..? వయస్సు, లింగం వంటి వివ రాలు అన్నీ తెలుసుకొని.. వారినే లక్ష్యంగా సైబర్ మోసగాళ్లు ఎంచుకుంటున్నారని పేర్కొన్నారు. ఇది సాధారణ సమస్య కాదని.. ఒక తీవ్రమైన సామాజిక సమస్యగా మారిందని పేర్కొ న్నారు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి.హైదరాబాద్ సిటీ పోలీస్ ఆధ్వర్యంలో సైబర్‌క్రైమ్ నియంత్రణపై అవగాహన కార్యక్రమం ఇవాళ(ఆదివారం) నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి డీజీపీ శివధర్‌రెడ్డి, హైదరాబాద్ సీపీ సజ్జనార్ హాజర య్యారు. ఈ సందర్భంగా డీజీపీ శివధర్‌రెడ్డి మాట్లాడారు. సైబర్ అవేర్‌నెస్ కార్యక్రమం లాగాకాకుండా, దీనిని ఒక 'మూవ్‌మెంట్'గా తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని సూచి ంచారు. ఇంట్లో ఉన్న మహిళలు, వృద్ధులు, గృహిణులు సైబర్ కేటుగాళ్లకు ప్రధానంగా లక్ష్యంగా మారుతున్నారని చెప్పుకొచ్చారు. మహిళలు ఇంట్లో ఒంటరిగా ఉన్నప్పుడు ఫోన్లు చేసి భయపెట్టి మోసం చేస్తున్నారని అన్నారు. ప్రజలు అత్యంత మెలకువగా ఉండాల్సిన సమయం ఇదని తెలిపారు. యువకులు, రిటైర్డ్ వ్యక్తులు, ప్రముఖులు అందరూ కూడా ఈ అవేర్‌నెస్‌లో భాగం కావాలని మార్గనిర్దేశం చేశారు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి.సైబర్ అవేర్‌నెస్ గురించి ఒకరు పదిమందికి, పది మంది ఇరవై మందికి చెబితే ఇది




పెద్ద మాస్ మూవ్‌మెంట్ అవుతుందని ఉద్ఘాటి చారు. సైబర్ నేరగాళ్లకు అత్యంత అడ్డంకి ప్రజల అవగాహనేనని తెలిపారు. హైదరాబాద్‌లో సైబర్ అవేర్‌నెస్ ఉన్నప్పటికీ, ఇంకా బాధితులు ఉన్నారని పేర్కొన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం సైబర్ బాధితులు తగ్గేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో 24 గంటలు 'సైబర్ పెట్రోలింగ్' ద్వారా పనిచేస్తోందని వివరించారు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి.

మోసాల అవకాశాలను ముందుగానే గుర్తించి చర్యలు తీసుకుంటున్నామని చెప్పుకొచ్చారు. నేరస్థులు ఎప్పుడూ పోలీసుల కంటే ఒక అడుగు ముందుండేందుకు ప్రయత్నిస్తారని అన్నారు. అందుకే ప్రజల్లో సైబర్ అవేర్‌నెస్ అవగాహన మరింత అవసరమని వివరించారు. రూరల్ ఏరియాల్లో కూడా ఇలాంటి క్యాంపెయిన్ విస్తరిస్తామని తెలిపారు. హైదరాబాద్ సిటీలో ఇది ప్రారంభం మాత్రమేనని.. త్వరలోనే మొత్తం తెలంగాణలో సైబర్ అవేర్‌నెస్ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు..

# తిరుపతి నుంచి హైదరాబాద్ వెళ్తున్న ప్రైవేట్ బస్సు బ్రేక్‌డౌన్

● ప్రయాణికులకు 5 గంటల నరకం



**బాపట్ల నవంబర్ 09:-** ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా ప్రయాణికులు సుమారు 5 గంటల పాటు నరకయాతన అనుభవించారు. తిరుపతి నుంచి హైదరాబాద్ వెళ్తున్న బస్సు అర్ధరాత్రి నడిరోడ్డుపై ఆగిపోవడంతో మహిళలు, చిన్నారులతో సహా 36 మంది తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ ఘటన బాపట్ల జిల్లాలో చోటుచేసుకుంది.పోలీసులు అందించిన వివరాల ప్రకారం.. వీ కావేరి ట్రావెల్స్‌కు చెందిన బస్సు 36 మంది ప్రయాణికులతో తిరుపతి నుంచి హైదరాబాద్‌కు బయలుదేరింది. శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత సంతమాగులూరు మండలం ఏల్చూరు వద్దకు రాగానే బస్సులో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో బస్సు ఒక్కసారిగా నడిరోడ్డుపై నిలిచిపోయింది. ఏం జరిగిందో తెలియక డ్రైవర్లు వెంటనే తమ యాజమాన్యానికి సమాచారం అందించారు.ప్రయాణికులు ఆందోళనతో డ్రైవర్లను ప్రశ్నించగా, చిన్న సమస్యేనని, త్వరలోనే సరిచేసి బయలుదేరుతామని చెప్పారు. సమస్య పరిష్కారం కాకపోతే మరో బస్సును ఏర్పాటు చేస్తామని నచ్చజెప్పారు. దీంతో ప్రయాణికులు బస్సులోనే నిద్రకు ఉపక్రమించారు. అయితే, గంటలు గడుస్తున్నా బస్సు కదలలేదు, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా చేయలేదు. తెల్లవారుజాము కావస్తున్నా యాజమాన్యం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో ప్రయాణికుల సహనం నశించింది.ముఖ్యంగా మహిళలు, చిన్నారులు తీవ్ర అవస్థలు పడ్డారు. చేసేదేమీ లేక చివరకు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. ట్రావెల్స్ యాజమాన్యంతో మాట్లాడి ప్రయాణికులను వేర్వేరు బస్సుల్లో వారి గమ్యస్థానాలకు పంపించారు. బాధితులకు టికెట్ ఛార్జీలను వాపసు ఇప్పిస్తామని పోలీసులు హామీ ఇవ్వడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

# పోలవరం లింక్ ప్రాజెక్ట్ భారీ అవినీతికి స్కెచ్

● ప్రభుత్వంపై వైఎస్ షర్మిల తీవ్ర ఆరోపణలు



**విజయవాడ నవంబర్ 09:-** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన ఆరోపణలు చేశారు. ఈ ప్రాజెక్టు కేవలం భారీ అవినీతికి వేసిన పథకమని, ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఇదొక ఏటీఎంలా పనిచేస్తుందని ఆమె తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు ఆదివారం ఆమె 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు."నిన్న బనకచర్ల, నేడు నల్లమల సాగర్.. పోలవరం లింక్ ప్రాజెక్టుకు అనుమతులు రాకున్నా చంద్రబాబు గారి ఆశ మాత్రం చావలేదు. ప్రాజెక్టుల అనుసంధానంపై ఉన్న శ్రద్ధ.. పోలవరం పూర్తి చేయడంపై లేదు," అని షర్మిల తన పోస్టులో పేర్కొన్నారు. నిపుణులు వద్దంటున్నా డీపీఆర్‌ల పేరుతో హడావుడి చేయడం వెనుక ఆంతర్యమేమిటని ఆమె ప్రశ్నించారు. రాష్ట్రంలో పోలవరంతో పాటు 56 సాగునీటి ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉండగా, వాటిని గాలికొదిలేసి లింక్ ప్రాజెక్టును పట్టుకుని తిరుగుతున్నారని ఆరోపించారు.పోలవరం ప్రాజెక్టు ఎత్తును 45.72 మీటర్ల నుంచి 41.15 మీటర్లకు తగ్గించి జీవనాడిలో జీవం తీశారని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం రూ.25 వేల కోట్ల పునరావాస ప్యాకేజీని మిగుల్చుకోవడం కోసమే ఈ అన్యాయం చేసిందని, రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నా కూటమిలో పెద్దన్న పాత్ర పోషిస్తున్న చంద్రబాబు నోరు మెదపడం లేదని విమర్శించారు. పోలవరం, ఇతర జలయజ్ఞం ప్రాజెక్టులపై కూటమి ప్రభుత్వానికి సవతి తల్లి ప్రేమ ఉందని ఆమె వ్యాఖ్యానించారు.రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న 56 జలయజ్ఞం ప్రాజెక్టులను పూర్తి చేయడానికి సుమారు రూ.60 వేల కోట్లు అవసరమని, వాటిని పూర్తి చేస్తే 54 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని షర్మిల వివరించారు. లింక్ ప్రాజెక్టుకు పెట్టే నిధులతో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయవచ్చని, కానీ ప్రభుత్వం ఆ దిశగా ఆలోచించడం లేదని అన్నారు. దీన్ని బట్టే సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్థమవుతోందని ఆమె ఎద్దేవా చేశారు.

# విజయవంతమైన మెగా ఉచిత వైద్య శిబిరం



**ప్రొద్దుటూరు నవంబర్ 09:-** పట్టణంలోని వై.యం.ఆర్ కాలనీలో నూతనంగా కేర్ %ఉ%. క్యూర్ వర్మ కళ చికిత్స కేంద్రం నూతన ప్రారంభోత్సవం సందర్భంగా ఆదివారం ప్రముఖ వైద్యుల చేత ఉచిత వర్మ కళ శిబిరం నిర్వహించారు. ఈ క్యాంపు నందు 200 మంది రోగులకు వైద్యం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సాదిక్ బాషా మాట్లాడుతూ తమ శిబిరము నందు 21 థెరపీ పద్ధతుల ద్వారా వైద్యం చేయడం జరుగుతున్నదని అందులో వర్మ కళ అనేది ఎంతో ప్రాచీనమైనదని దీని ద్వారా ఎన్నో దీర్ఘకాలిక వ్యాధులు నయం చేయవచ్చునని తెలిపారు. అలాగే వర్మ కళ వృషపారం పర్యముగా తమకు రావడం చాలా సంతోషంగా ఉన్నదని తమ కుటుంబ సభ్యులు అందరూ కూడా వైద్యం నందు ప్రావీణ్యం కలవారని వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ న్యాయవాది గొర్రె శ్రీనివాసులు పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత ఆహార అలవాట్లు మార్పు వల్ల రోగములు అధికమవుతున్నాయని ఆహార సమయాలలో కూడా మార్పు వచ్చిందని అందుకు డాక్టర్ ఇచ్చు సూచనలు సలహాలు పాటించాలని సూచించారు. మరో ముఖ్య అతిధి న్యాయవాది ఆర్.వి.శేషయ్య మాట్లాడుతూ 21 థెరపీల ద్వారా వైద్యం అందిస్తున్న డాక్టర్ సాదక్ భాషాని అభినందనలు తెలుపుతూ ప్రొద్దుటూరు పట్టణంలోని ప్రజలు సుదీర్ఘ ప్రాంతాలకు వెళ్లి డబ్బులు సమయం వృధా చేసుకోకుండా ఇక్కడ వైద్యం చేయించుకుని ఆరోగ్య వంతులు కావాలని వివరించారు.

# ఆర్ఎస్ఎస్ ఎప్పుడూ పార్టీలకు మద్దతు ఇవ్వదు: మోహన్ భగవత్



**బెంగుళూరు నవంబర్ 09:-** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఏ ఒక్క వ్యక్తికి గానీ, రాజకీయ పార్టీకి గానీ మద్దతు ఇవ్వదని, కేవలం దేశ ప్రయోజనాలకు ఉపయోగపడే విధానాలకు మాత్రమే కట్టుబడి ఉంటుందని ఆ సంస్థ సర్ సంఘ్‌చాలక్ మోహన్ భగవత్ స్పష్టం చేశారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా బెంగళూరులో రెండు రోజుల పాటు ఏర్పాటు చేసిన ప్రసంగ కార్యక్రమంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఓ ప్రశ్నకు భగవత్ బదులిస్తూ, "మేము ఏ రాజకీయ పార్టీకి మద్దతు ఇవ్వం. ఎన్నికల రాజకీయాల్లో పాల్గొనబోము. సమాజాన్ని ఏకం చేసే పనిలో సంఘ్ నిమగ్నమై ఉంది. కానీ రాజకీయాలు స్వభావరీత్యా విభజనకారిగా ఉంటాయి" అని వివరించారు. దేశానికి మేలు చేసే విధానాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని, తమ ప్రభావాన్ని ఉపయోగించి సరైన విధానాలకు అండగా నిలుస్తామని తెలిపారు. "ఉదాహరణకు, అయోధ్యలో రామ మందిరం కావాలని మేము కోరుకున్నాం. ఆ లక్ష్యం కోసం నిలబడిన వారికి మా వలంటీర్లు మద్దతు ఇచ్చారు. ఆ సమయంలో బీజేపీ ఆ ఉద్యమంలో ఉంది కాబట్టి వారికి మద్దతిచ్చాం. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ రామమందిర ఉద్యమానికి మద్దతు ఇచ్చి ఉంటే, మా కార్యకర్తలు ఆ పార్టీతోనే నిలబడేవారు" అని ఆయన తేల్చిచెప్పారు."మాకు ఏ పార్టీ సొంతం కాదు, అలాగని ఏ పార్టీ పరాయిదీ కాదు. ఎందుకంటే అవన్నీ భారతీయ పార్టీలే. మేము 'రాష్ట్ర నీతి'కి మద్దతిస్తాం, 'రాజనీతి'కి కాదు. ఈ దేశం ఏ దిశలో పయనించాలనే దానిపై మాకు ఒక దార్శనికత ఉంది. ఆ దిశగా ఎవరు పనిచేసినా వారికి మా మద్దతు ఉంటుంది" అని భగవత్ పేర్కొన్నారు. **జెండా వివాదంపై స్పష్టత** జాతీయ జెండాకు బదులుగా ఆర్ఎస్ఎస్ ఎందుకు కాషాయ జెండా (భగవా ధ్వజ్)ను ఉపయోగిస్తుందన్న ప్రశ్నకు ఆయన వివరణ ఇచ్చారు. "సంఘ్ 1925లో ప్రారంభమైంది. మాకు ఒక గురువు అవసరం. కానీ వ్యక్తిని గురువుగా స్వీకరిస్తే, వారికి పరిమిత ఆయుష్షు ఉంటుంది. అందుకే శాశ్వతంగా ఉండే మన సంస్కృతికి, హిందూత్వానికి ప్రతీకగా కాషాయ జెండాను గురువుగా స్వీకరించాం" అని తెలిపారు. జాతీయ జెండాను 1937లో ఖరారు చేశారని, దాని రూపకల్పన జరిగినప్పటి నుంచి తాము త్రివర్ణ పతాకాన్ని గౌరవిస్తూనే ఉన్నామని అన్నారు. "ప్రైవేట్ సంస్థలు జాతీయ జెండాను ఎగురవేయవచ్చని కోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత, జనవరి 26, ఆగస్టు 15న అన్ని శాఖలలో జెండా వందనం చేస్తున్నాం. కమ్యూనిస్ట్ పార్టీకి ఎర్ర జెండా, కాంగ్రెస్‌కు వారి జెండా ఉన్నట్లే, మాకు కాషాయ జెండా ఉంది. ఇందులో వివాదం ఏమీ లేదు" అని స్పష్టం చేశారు.మీడియా విమర్శలపై స్పందిస్తూ, "ప్రతి ప్రశ్నకు సమాధానం ఇవ్వాల్సిన అవసరం లేదు. కొందరి పని సంఘ్ గురించి సందేహాలు రేకెత్తించడమే. వారి విమర్శల వల్లే మాకు మరింత ఆదరణ పెరుగుతోంది. నిజం తెలిసినా కొందరు విమర్శిస్తూనే ఉంటారు.

# కూటమిది డొక్కు ట్రబుల్ ఇంజన్ ప్రభుత్వం

● చంద్రబాబు పాలనలో సంపద ఆవిరి అవుతోంది ● ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి

**వేంపల్లె నవంబర్ 09:-** చంద్రబాబు నైతృత్వంలోని కూటమి ప్రభుత్వం డొక్కు, ట్రబుల్ ఇంజన్ మాదిరి తయారైందని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్. తులసిరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత వైకాపా పాలన 2023-24 ఆర్థిక ఏడాదికి కేంద్ర గ్రాంట్ కింద రూ.34,698 కోట్లు రాష్ట్రానికి రాగా, కూటమి పాలనలో 2024-25 ఆర్థిక ఏడాదికి రూ.20,135 కోట్లు వచ్చినట్లు తెలిపారు. దాదాపు రూ.14,563 కోట్లు తగ్గినట్లు వెల్లడించారు. 2025-26 తొలి ఆరు మాసాల్లో రూ.4014 కోట్లు మాత్రమే గ్రాంట్ వచ్చిందన్నారు. కేంద్ర, రాష్ట్రంలో ఒకే కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటే ప్రయోజనం కలుగుతుందని నరేంద్ర మోడీ, చంద్రబాబు పదేపదే చెబుతూ ఉంటారన్నారు. ప్రస్తుతం వారు ఏమి సమాధానం చెబుతారో అని ప్రశ్నించారు. చంద్రబాబు నైతృత్వంలోని కూటమి పాలనలో రాష్ట్ర సంపద ఆవిరి అయిపోతూ ఉందన్నారు. 2023-24 ఆర్థిక ఏడాది మూలధన వ్యయం వైకాపా పాలనలో రూ.23,589 కోట్లు కాగా, 2024-25 ఆర్థిక ఏడాదికి కూటమి పాలనలో రూ.19176 కోట్లు మాత్రమే అన్నారు. దీనిని సంపద సృష్టి లేక సంపద ఆవిరి అనాలా చంద్రబాబు సమాధానం చెప్పాలన్నారు. అప్పులు చేయడంలో కూటమి ప్రభుత్వానికి ఆస్కార్ అవార్డు ఇవ్వాలని తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం కేవలం 17 నెలల్లోనే రూ.2.27 లక్షల కోట్లు అప్పు చేసి ఆల్ టైమ్ రికార్డు సృష్టించిందన్నారు. తొలి ఆరు మాసాల్లో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం రూ. 9,322 కోట్లు చేయగా, ఆంధ్రప్రదేశ్ రూ. 6,3052 కోట్లు అప్పు చేసిందన్నారు. అలాగే విభజన చట్టం సెక్షన్ 85, సబ్ సెక్షన్ 2 ప్రకారం రాష్ట్ర విభజన జరిగిన 60 రోజుల లోపల కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటు చేయాలని, గత 11 ఏళ్లుగా తెలంగాణ రాష్ట్రంలో ఉండడం సిగ్గు చేటన్నారు. పోలవరం ప్రాజెక్టు రాజమండ్రి దగ్గర నిర్మాణం అవుతూ ఉందని, ఆ ప్రాజెక్ట్ అథారిటీ కార్యలయం హైదరాబాదు లో ఉందన్నారు. ఇంతకంటే సిగ్గుచేటు విషయం మరోటి ఉంటూందా అని తులసిరెడ్డి ప్రశ్నించారు. కేంద్రం నుంచి ఎక్కువ గ్రాంట్ తెప్పించాలని, మూలధన వ్యయం ఎక్కువ చేయాలని, అప్పుల కుప్ప చేయవద్దని, కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని ఏపిలో ఏర్పాటు చేయాలని, పోలవరం ప్రాజెక్టు అథారిటీ కార్యాలయాన్ని ఏపికీ తెప్పించి రాజమండ్రిలో ఏర్పాటు చేయాలని తులసిరెడ్డి సూచించారు.



# ధైర్య సాహసాలకు ప్రతీకలు స్కౌట్ అండ్ గైడ్స్ కెప్టెన్ల శిక్షణ ముగింపు కార్యక్రమంలో కేజీబీవీల రాష్ట్ర సంచాలకులు దేవానంద రెడ్డి

**రాయచోటి నవంబర్ 09:-** బాలికల ఎదుగుదలకు ప్రేరణగా నిలుస్తున్న గైడ్ కెప్టెన్లు ధైర్య సాహసాలకు ప్రతీకలని, భవిష్యత్ సమాజ నిర్మాతలని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల రాష్ట్ర సంచాలకులు డి దేవానంద రెడ్డి అన్నారు. రాయచోటి పట్టణం డైట్ నందు ఈనెల 3వ తేదీ నుంచి 9వ తేదీ వరకు 7 రోజులపాటు నిర్వహించిన గైడ్ కెప్టెన్ల బేసిక్ శిక్షణ ముగింపు కార్యక్రమానికి ఆదివారం మధ్యాహ్నం ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో చిన్ననాటి నుండే క్రమశిక్షణతో పాటు దేశభక్తి, సామాజిక సేవా భావాలను పెంపొందించడానికి బాలభటుల ఉద్యమం( స్కౌట్స్ అండ్ గైడ్స్) తోడ్పడుతుందన్నారు. బాలికల్లో సేవాభావం, క్రమశిక్షణ, ధైర్యం, సాహసం వంటి మానవీయ విలువలను పెంపొందించడంలో గైడ్ కెప్టెన్ల పాత్ర ఎనలేనిదన్నారు. వారు కేవలం శిక్షకులు మాత్రమే కాకుండా, బాలికలకు ఆదర్శంగా నిలిచి జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలన్నారు. భవిష్యత్తు సమాజ నిర్మాణంలో గైడ్ కెప్టెన్ల పాత్ర ఎనలేనిదన్నారు. అనంతరం పిటిఎం మండలం కమ్మచెరువు హైస్కూల్ ప్రధానోపాధ్యాయిని లలిత 10,000 చెల్లించి స్కౌట్ జీవిత సభ్యురాలుగా చేరడం గొప్ప విషయం అన్నారు. ఆంధ్రప్రదేశ్ తరఫున జాతీయస్థాయిలో పకృతి వైపరీత్యాలపై భువనేశ్వర్ లో 21 రోజులపాటు నిర్వహించిన శిక్షణలో పాల్గొన్న వెంకటరమణ ను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం గైడ్ కెప్టెన్ లు దేవానందరెడ్డిని పూల మాలలతో దృశ్యాలవులతో ఘనంగా సత్కారం చేశారు. లీడర్ ఆఫ్ ది కోర్స్ కస్తూరి సుధాకర్ , జిల్లా సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి, అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ లక్ష్మీకర్ , ఆపదమిత్ర నోడల్ ఆఫీసర్ గురునాథరెడ్డి, అడ్వాన్స్ గైడ్ కెప్టెన్లు సుజాత, జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన 57 మంది బేసిక్ గైడ్ కెప్టన్లు పాల్గొన్నారు.



# సాహిత్య సుగంధాలతో పరిమళించిన కవి సమ్మేళనం

## ఘనంగా జాతీయ కవి సమ్మేళనం

## తెలుగు కవుల సాహిత్య సవ్వడి

**నంద్యాల నవంబర్ 09:-**తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ, ఉషోదయ ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నంద్యాలలోని శ్రీశైల హైస్కూల్ సెమినార్ హాల్ లో జాతీయ కవిసమ్మేళనాన్ని నిర్వహించడం జరిగింది. ఉషోదయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షురాలు ధనాశి ఉషారాణి, మేనేజింగ్ డైరెక్టర్ డా.యు.వి రత్నం నేతృత్వంలో కవిసమ్మేళనాన్ని ఏర్పాటుచేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సూరన సారస్వత సంఘం అధ్యక్షులు డా.గెలివి సహదేవుడు, రచయిత డా. కిషోర్ కుమార్ , బేతంచర్ల మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ మరియాదాసు, ప్రముఖకవి నీలకంఠమా చారి, అన్నెం శ్రీనివాసరెడ్డి, మురళీ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా.గెలివి సహదేవుడు మాట్లాడుతూ కవిత్వమనేది కవి గుండెల్లో నుంచి ఉప్పొంగి అక్షరరూపం దాల్చి సమాజానికి ఒక ఆయుధంలా ఉపయోగపడుతుందన్నారు. డా. మరియదాసు మాట్లాడుతూ కవిత్వం ద్వారా సమాజంలో చైతన్యాన్ని తీసుకురావచ్చని కవులను సాహిత్యాన్ని కవిత్వాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. ఉషారాణి మాట్లాడుతూ "పసిడి నవ్వులు వెన్నెల దివ్వెలు" అనే అంశంపై అనేకమంది కవులు వివిధ జిల్లాల నుంచి పాల్గొని తమ తమ కవితలను చదివి వినిపించడం జరిగిందన్నారు. కవితా సమ్మేళనంలో ప్రముఖ కవులు తమ సాహిత్య సృజనలతో శ్రోతలను మంత్రముగ్ధులను చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సంస్థ నిర్వాహకులు కవుల సాహిత్య సేవకు గుర్తింపుగా జానపద మంజరి సేవా పురస్కారాలు, బాల చైతన్య సేవా పురస్కారాలు అందజేసి ఘనంగా సత్కరించారు.



## రామగుండం ఏరియా1లో పర్యటించిన

- సింగరేణిసి అండ్ ఎమ్.డిఎన్. బలరాంనాయక్



**గోదావరిఖని/పెద్దపల్లి, నవంబర్9 :** రామగుండం 1 ఏరియాలో సిఎండి ఎన్. బలరామ్ ఆకస్మి కంగా పర్యటించారు. కార్మిక కాలనీలు మరియు క్వార్టర్ల స్థితిగతులను ప్రత్యక్షంగా పరిశీలించారు. అక్కడి ఉద్యోగులతో మా ట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కార్మికులకు క్వార్టర్లలో మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని స్థానిక యాజమాన్యానికి మరియు సివిల్ విభాగం ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే సింగరేణి సీఎంఆర్ఎఫ్ నిధులతో చేస్తున్న పనులను పర్యవేక్షించిచారు.

అనంతరం సింగరేణి సంస్థ లో పని చేస్తున కార్మికుల కి సమస్యపై నిరంతరం అధికారులతో సమావేశం నిర్వహించి , ఓ సి పి 5 డంప్ యార్డ్ నందు మొక్కలు నాటి ఈ సంవత్సరం 40 లక్షల మొక్కలు నాటలని లక్ష్యం గా పెట్టుకునమని అందరూ తమ వంతు గా మొక్కలు నాటాలని పర్యావరణాన్ని పరిరక్షించాలని అన్నారు.

## శాతవాహన యూనివర్సిటీలో ఫార్మసీ విభాగంలో రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్న కదారి హాస్య రెడ్డి

- లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం



**రామగిరి/పెద్దపల్లి, నవంబర్ 9** లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఉపాధ్యక్షులు లయన్ కదారి కళాధర్ రెడ్డి కుమార్తె హాస్య రెడ్డి శాతవాహన యూనివర్సిటీ ఫార్మసీ విభాగంలో ప్రతిభ కనబరచి, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్న సందర్భంగా క్లబ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు లయన్ మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ హాస్య రెడ్డి ఫార్మసీ రంగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరచి గోల్డ్ మెడల్ అందుకోవడం మా క్లబ్‌కి మరియు రామగిరి మండలానికి ఎంతో గర్వకారణం అన్నారు. యువతలో ఇలాంటి ప్రతిభావంతులను గుర్తించి ప్రోత్సహించడం సమాజ అభివృద్ధికి ఎంతో ఉపయోగకరం అలాగే హాస్య రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని మా లయన్స్ తరుపున కోరుకుంటున్నామని తెలిపారు.కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ఎల్ సి ఎఫ్ కో ఆర్డినేటర్ మొల్మురి శ్రీనివాస్, డైరెక్టర్స్ గంట వెంకటరమణ రెడ్డి, టి వి సురేష్ బాబు,సభ్యులు అసం తిరుపతి,తీగల శ్రీధర్, చందు చారి తదితరులు పాల్గొన్నారు.

## అక్క పెళ్లి పత్రికలు పంచుతూ యువకుడు అనంత లోకాలకు


- రాజన్న సిరిసిల్ల జిల్లాలో రోడ్డు ప్రమాదం జగిత్యాల జిల్లాలో విషాదం




**రాజన్న సిరిసిల్ల, నవంబర్ 09 :**జిల్లా లో రఘుడు ఎల్లమ్మ మూలమలుపు వద్ద అదివారం రోజు జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అతివేగంగా వస్తున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి పక్కనే ఉన్న చెట్టుకు బలంగా ఢీ కొనడం వల్లే ఈ ప్రమాదం జరిగిందన్నారు. ఈ ప్రమాదంలో బైక్ పై ప్రయాణిస్తున్న ఇద్దరిలో ఒకరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారన్నారు. తీవ్రంగా గాయపడిన మరొక వ్యక్తిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారని తెలిపారు. మృతి చెందిన యువకుడు జగిత్యాల జిల్లాకు చెందినవాడని, పాలిటెక్నిక్ కాలేజీలో చదువుతున్నాడని సమాచారం. తన అక్క పెళ్లి సందర్భంగా స్నేహితులకు ఆహ్వాన పత్రికలు ఇచ్చి, తిరిగి కరీంనగర్ వైపు ప్రయాణిస్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ద్విచక్ర వాహనం పై ఉన్న మరో వ్యక్తి రఘుడు గ్రామానికి చెందిన వ్యక్తిగా స్థానికులు గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అతివేగమే ప్రమాదానికి కారణమని భావిస్తున్నారు. ఈ ఘటన పై పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఈ బయ్యారంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి క్రీడలు దేశానికే ఆదర్శం కావాలి

- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్09 :** 69వ అండర్ 17 బాల బాలికల కబడ్డీ క్రీడలు పినపాక ఏజెన్సీ ఈ బయ్యారం గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని , ఈ క్రీడల నిర్వహణ రాష్ట్రానికే కాకుండా దేశానికి సైతం ఆదర్శంగా నిలవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం ఆయన పినపాక మండలం ఈ బయ్యారంలో జరుగుతున్న కబడ్డీ క్రీడలను పరిశీలించారు. క్రీడాకారులను అడిగి ఏర్పాట్లు, వసతి, భోజన వివరాలు తెలుసుకున్నారు. క్రీడాకారులకు అందిస్తున్న భోజనాన్ని ఆయన పరిశీలించి విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించడమే కాకుండా విద్యార్థులలో కలిసి భోజనం చేశారు. కంది చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం గర్వకారణం అని చైర్మన్ కంది సుబ్బారెడ్డిని అభినందించారు. సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం పీడీలను, ఎంపీ ఓ వెంకటేశ్వరరావును అడిగి ఇక్కడ ఏర్పాట్లు వివరాలను తెలుసుకున్నారు. ఎంపీఓ వెంకటేశ్వరరావును, బందోబస్తు ఏర్పాటు చేసిన సీఐ వెంకటేశ్వర్లను ప్రత్యేకంగా అభినందించారు. మంచి కవరేజ్ అందిస్తున్న మీడియాను సైతం అభినందించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ గోపాల కృష్ణ, ఎంఈఓ నాగయ్య, స్పోర్ట్స్ సెక్రటరీ నరేష్, ఎస్ఐ సురేష్, పిడి వీరన్న, పూర్వ విద్యార్థులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు, క్రీడాకారులు, పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్

- ఐ ఎన్ టియ సి వర్కింగ్ కమిటీ సమావేశము

**రామగిరి/పెద్దపల్లి, నవంబర్ 09 :** సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ – ఐ ఎన్ టి యు సి వర్కింగ్ కమిటీ సమావేశం ఆదివారం రోజున హైదరాబాద్ లో ఘనంగా జరిగింది. ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో యూనియన్ బలోపేతం, సభ్యత్వ నమోదు, డొనేషన్స్, రియార్గనైజింగ్ సెంట్రల్ మరియు బ్రాంచ్ కమిటీల పునర్వ్యవస్థీకరణ వంటి కీలక అంశాలపై చర్చించబడింది. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ కె.సి. వేణుగోపాల్ తో కలిసి రామగుండం లో 25 వేల మంది కార్మికులతో నిర్వహించబోయే మహా సభ ఏర్పాట్లపై విస్తృతంగా చర్చ జరిగింది. జే సి సి సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహాలు, కాంట్రాక్టు కార్మికుల సంఘం




చేపట్టిన కార్యక్రమాలు, వారిని బలోపేతం చేసే చర్యలు, మరియు యూనియన్ కమిటీ మార్పులపై కూడా ముఖ్య నిర్ణయాలు తీసుకోబడ్డాయి. ఈ సమావేశంలో కోర్ కమిటీ సభ్యులు, సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహ రెడ్డి, కంపెల్లి సమ్మయ్య, త్యాగరాజన్, జెట్టి శంకర్ రావు, మహిళా ప్రెసిడెంట్ శేషా రత్నం, వైస్ ప్రెసిడెంట్లు జోగ బుచ్చయ్య, వడ్డేపల్లి దాస్, జనరల్ సెక్రటరీలు వికాస్ కుమార్ యాదవ్, పశునుటి రాజేందర్, ఏనుగు రవీందర్ రెడ్డి, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేందర్, రీజినల్ జనరల్ సెక్రటరీలు ఆల్బర్ట్, టైసన్ శ్రీనివాస్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ వేణుగోపాల్ యాదవ్, అలాగే ఏరియా వైస్ ప్రెసిడెంట్లు సదానందం, శంకర్ నాయక్, కోటరవీందర్ రెడ్డి, దేవి భూమయ్య, మధుకర్ రెడ్డి, రజాక్, పీతంబరం, కృష్ణం రాజు, పేరం శ్రీనివాస్, సెక్రటరీ రామారావు తదితరులు పాల్గొన్నారు.సమావేశం ముగింపులో అధ్యక్షులు కార్మిక సంఘాల ఏకతపై దృష్టి సారించాలని, సింగరేణి కార్మికుల హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు.

## ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోండి

- బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ
- వికలాంగుల కాలనీలో ఘనంగా 'జాతీయ న్యాయ సేవల దినోత్సవం

**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 09 :** జాతీయ న్యాయ సేవల దినోత్సవం నవంబర్ 9 సందర్భంగ ఆదివారం పాల్వంచ మండలం, వికలాంగుల కాలనీ లో న్యాయ అవగాహనా కార్యక్రమం ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిగ పాల్గొన్న కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతు సమాజంలోని బలహీన వర్గాల వారికి, దివ్యాంగులకు న్యాయ సహాయం పొందడంలో ఉన్న హక్కులు, అవకాశాలపై ప్రసంగించారు.ఆర్థిక, సామాజిక లేదా ఇతర కారణాల వల్ల




న్యాయ సహాయం పొందలేని వారికి ఉచితంగా, సమర్థవంతంగా న్యాయ సేవలు అందించడమే ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. న్యాయ సేవల అధికార సంస్థల చట్టం–1987 అమలులోకి వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకుని దీనిని ప్రతి సంవత్సరం నవంబర్ 9న జరుపుకుంటారని అన్నారు.

ఈ సందర్భంగ ఉచిత న్యాయ సహాయ పథకాలు, లోక్ అదాలత్, మధ్యవర్తిత్వం,పారా లీగల్ వాలంటీర్ల సేవలు, దివ్యాంగుల హక్కులు మరియు చట్టాలు వంటి అంశాలపై కాలనీవాసులకు విపులంగా వివరించారు. ఆదాయ పరిమితిలో ఉన్నవారు, షెడ్యూల్డ్ కులాలు/తెగలకు చెందినవారు, మహిళలు, పిల్లలు, దివ్యాంగులు వంటి వారికి ఉచిత న్యాయ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. న్యాయపరమైన సమస్యలు ఏమైనా ఉంటే న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, నిస్సహాయతతో న్యాయానికి దూరం కాకూడదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. స్పెషల్ జ్యూడిషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు మాట్లాడుతు చట్టం ముందు అందరూ సమానులేనని పేర్కొన్నారు. పేద తారతమ్యం లేకుండా అందరికీ న్యాయసేవలు అందుబాటులో ఉంటాయని అన్నారు. పేదలు ఎలాంటి ఖర్చు లేకుండా న్యాయసేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సేవలు పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, బార్ అసోసియేషన్ ఉప అధ్యక్షులు జె. గోపికృష్ణ, న్యాయ వాదులు ఎర్రపాటి కృష్ణ, హరి, దేవేందర్, పారా లీగల్ వాల ంటీర్స్ బి. బీక్షమయ్య, ఎం. జానకిరామ్, కె. వీరభద్రం,బి. రాజ మణి, ఎ. జి. వో రమాదేవి, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేస్తాం

- అరులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతాయి
- ప్రతి గ్రామానికి రహదారి సౌకర్యం ఏర్పాటు చేస్తాం.
- స్థానిక బిటిపిఎస్ లో యువతకు అవకాశాలు కల్పిస్తాం
- జానంపేటలో పార్టీ చేరికల కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం

**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 09:** అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు గా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం పినపాక మండలం జానంపేట గ్రామంలో ఆయన పర్యటించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల మయంగా మార్చిన మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ అప్పులకు వడ్డీ కడుతూనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపి స్తున్నారని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు ఇవ్వని గ్రామం అంటూ తెలంగాణలో లేదన్నారు. సంక్షేమ పథకాలు అందించడంలో ఎప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ముందు ఉంటుందని తెలిపారు. ఆనాటి నెహ్రూ ప్రభుత్వం నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ,ఎస్టీ ,బీసీల సంక్షేమం కోసం పెద్దపీట వేసిందని తెలిపారు. రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కచ్చితంగా అమలు చేసే వారమన్నారు. కానీ బిజెపి బీఆర్ఎస్ ప్రభుత్వాలు డ్రామాలు ఆడుతున్నాయని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అసెంబ్లీలో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ అమలు చేస్తామని ప్రకటించామని తెలిపారు. కావాలని కోర్టుకు వెళ్లి బీసీలకు ద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు. బిజెపికి చిత్తశు ద్ధి ఉంటే పార్లమెంటులో బిల్లు పెట్టి ఆమోదించాలన్నారు. అనంతరం జానంపేట ఎస్సీ కాలనీ నుండి 40 కుటుంబాలు ఎమ్మెల్యే పాయం సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం



మెజార్టీతో గెలిపించాలని కోరారు. ధన ప్రవాహంతో గత బిఆర్ఎస్ నాయకులు ఏమి చేయాలో పాలు పోక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. ప్రజలందరూ గమనిస్తున్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికి తగిన బుద్ధి చెప్తారన్నారు. ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి ప్రతిపక్షాల నోరుమూయించాలన్నారు. అనంతరం జానంపేట గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ళను పరిశీలించారు. ఇల్లు రాని ప్రతి పేదవాడికి ,అర్హుడికి ఇల్లులు రెండో విడతలో కేటా ఇస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం, కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు బోడ



పుచ్చుకున్నారు. వారందరికీ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ కొండంత అండగా ఉంటుందని తెలిపారు. దళిత కాలనీలో అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంలోనే జరుగుతుందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అత్యధిక

రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మనోజ్, మాజీ ఎంపీటీసీ హరీష్, కాంగ్రెస్ నాయకులు పేరం వెంకటేశ్వర్లు, రాజేష్, చంద్ర రావు, లక్ష్మణ్, గంగిరెడ్డి వెంకటరెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి , పోకల కేశవులు, సుంకరి , కేత ప్రసాదు, స్వతంత్ర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సింగరేణిలో మరణాలు జరగకుండా ప్రమాదాలను నివారించాలి

- సింగరేణి సీఎండీ కీలక ఆదేశాలు
- వర్షాల వల్ల తగ్గిన ఉత్పత్తి నీ సాధించాలి
- సింగరేణిసిఅండ్ఎమ్డిబలరాంనాయక్

**గోదావరిఖని పెద్దపల్లి నవంబర్ 09 :** సింగరేణి లో ఈ ఏడాది కురిసిన భారీ వర్షాల వల్ల తొలి అర్ధ సంవత్సరంలో అన్ని విభాగాల్లో కొంచెం వెనకబడి ఉన్నామని, ఇప్పుడు వర్షాలు పూర్తిగా తగ్గిపోయినందున ఉత్పత్తిని గణనీయంగా పెంచి లోటును భర్తీ చేసుకొని లక్ష్యాలు సాధించాలని సింగరేణి సంస్థ చైర్మన్, ఎండీ ఎన్. బలరామ్ అన్నారు.ఏడాది కురిసిన భారీ వర్షాల వల్ల తొలి అర్ధ సంవత్సరంలో అన్ని విభాగాల్లో కొంచెం వెనకబడి ఉన్నామని, ఇప్పుడు వర్షాలు పూర్తిగా తగ్గిపోయినందున ఉత్పత్తిని గణనీయంగా పెంచి లోటును భర్తీ చేసుకొని లక్ష్యాలు సాధించాలని సింగరేణి సంస్థ చైర్మన్, ఎండీ ఎన్. బలరామ్ అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లకు పిలుపునిచ్చారు. గురువారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో ఆయన సంస్థ డైరెక్టర్లు, వివిధ కార్పొరేట్ విభాగాల జనరల్ మేనేజర్లతో పాటు అన్ని ఏరియాల్లోని జనరల్ మేనేజర్లతో విడివిడిగా సమావేశమై ఏరియాల వారీగా ఉత్పత్తి, రవాణా వంటి అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నవంబర్ నెలలో సాధించాల్సిన 72 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యానికి గాను రోజుకు రెండు లక్షల నలభై వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి రవాణా సాధించాలని ఆయన పిలుపునిచ్చారు, అలాగే రోజుకు కనీసం 13 లక్షల 75 వేల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ను తొలగించాల్సి ఉంటుందని ఆదేశించారు. రక్షణతో కూడిన ఉత్పత్తి కోసం అందరూ సమష్టిగా పనిచేయాలని ఆదేశించారు. సింగరేణి సంస్థ వివిధ వ్యాపార విస్తరణ చర్యలు తీసుకున్నప్పటికీ ప్రధాన వ్యాపారం బొగ్గు ఉత్పత్తి కనుక దీని మీద అందరూ శ్రద్ధ పెట్టాలన్నారు. మైనింగ్‌తో పాటు పర్సనల్, రక్షణ, తదితర అధికారులు కూడా ఒక్క ఫైల్ కూడా పెండింగ్‌లో లేకుండా అన్ని పనులు




ఎప్పటికప్పుడు పూర్తి చేస్తుండాలన్నారు. నిబంధనల ప్రకారం ఏ ఏ అధికారికి లేదా ఉద్యోగికి ఏ అవకాశాలు రావాలో అవి వారు పొందే విధంగా సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో అలసత్వాన్ని సహించేది లేదన్నారు. సింగరేణి సంస్థను సంపూర్ణంగా ప్రమాదరహిత కంపెనీగా రూపుదిద్దాలని నిర్ణయించుకున్నామని, కానీ గత ఏడాది దురదృష్టవశాత్తు మూడు మరణాలు సంభవించాయని, ఈ ఏడాది ఒక్క మరణం కూడా జరగకుండా ప్రమాదాలను నివారించడానికి అందరు అధికారులు కృషి చేయాలి అన్నారు. ముఖ్యంగా భూగర్భ గనుల్లో తనిఖీలు పెంచాలని సూచించారు. కొత్త ప్రాజెక్టులపై ఆయన సమీక్ష నిర్వహించారు. కొత్తగూడెం వీకే ఓపెన్ కాస్ట్ గనికి సంబంధించి అన్ని అనుమతులు లభించిన నేపథ్యంలో వచ్చే మార్చి కల్లా కనీసం ఆరు లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలని ఆదేశించారు. అలాగే మిగిలిన కొత్త గనులకు ఇంకా సాధించవలసి ఉన్న అవసరంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈ ఏడాది మొత్తం నాలుగు గనులు రంభించుకోవాలన్నారు. ఇప్పటివరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాత్రమే ఏరియాల జనరల్ మేనేజర్లతో నెలవారి సమీక్ష కార్యాక్రమాలను నిర్వహించిన చైర్మన్ ఈసారి ప్రత్యక్షంగా అన్ని ఏరియాల జీఎంలను సమావేశానికి రప్పించి సంబంధిత డైరెక్టర్లు, వివిధ కార్పోరేట్ విభాగాల జీఎంల సమక్షంలో సుదీర్ఘంగా, కూలంకషంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియాల అవసరాలకు సంబంధించిన కొన్ని నిర్ణయాలు అప్పటికప్పుడే తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కే. వెంకటేశ్వర్లు, గౌతమ్ పొట్రు, ఎం. తిరుమల రావు, ఈడి కోల్ మూమెంట్ బి. వెంకన్న, అడ్వైజర్ ఫారెస్ట్రీ మోహన్ పరిగేన్, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ మరియు మార్కెటింగ్ టి. శ్రీనివాస్ ఇంకా వివిధ కార్పోరేట్ విభాగాల జనరల్ మేనేజర్లుప్రత్యక్షంగానూ మరియు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

## 20 ఏళ్లుగా నిరుపయోగంగా ప్రభుత్వ భవనం

**-రెవెన్యూ ఇన్స్పెక్టర్ కోసం నిర్మించిన భవనం మూత - శిథిలమవుతున్న ఆస్తిని పునరుద్ధరించాలని స్థానికుల డిమాండ్**



**చిట్వేల్, నవంబర్ 9 :**చిట్వేల్ మండలంలో ప్రభుత్వ నిధులతో సుమారు 20 ఏళ్ల క్రితం రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ఐ) కోసం ప్రత్యేకంగా నిర్మించిన భవనం ఇప్పటికీ నిరుపయోగంగానే ఉంది. ఈ సుదీర్ఘ కాలంలో ఒక్క రెవెన్యూ ఇన్స్పెక్టర్ కూడా ఈ భవనాన్ని వినియోగించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. తాత్కాలిక వినియోగం:ఈ భవనాన్ని కొద్దికాలం పాటు గ్రామ రెవెన్యూ అధికారులు మాత్రమే అనధికారికంగా ఉపయోగించారు. ఆ తర్వాత భవనం పూర్తిగా మూసివేయబడింది శిథిలావస్థ: ప్రస్తుతం ఈ భవనం శిథిలావస్థకు చేరుకుంటుంది. ప్రభుత్వ ఆస్తి వృథాగా పోతుండటంపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, ఆదివారం నాడు స్థానిక ప్రజలు స్పందిస్తూ, నిరుపయోగంగా ఉన్న ఈ భవనాన్ని అధికారులు తక్షణమే పునరుద్ధరించాలని కోరారు. ఆ భవనాన్ని రెవెన్యూ కార్యకలాపాల కోసమైనా, లేదా ఇతర అత్యవసర ప్రభుత్వ అవసరాల కోసమైనా వినియోగించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిధులు వృథా కాకుండా, ప్రజల సౌకర్యార్థం ఈ భవనానికి వెంటనే మరమ్మతులు చేసి, వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

## శ్రీకాళహస్తి వడ్డెర సంఘానికి అధ్యక్షుడిగా చంద్రగిరి చంగల రాయులు, ప్రధాన కార్యదర్శిగా తమ్మిశెట్టి రవీంద్ర నియామకం

**వడ్డెర సంఘం కొత్త కమిటీ బాధ్యతలు స్వీకరించిన నాయకులు**



**రేణిగుంట నవంబర్ 9:** తిరుపతి జిల్లా వడ్డెర సంఘం ఆధ్వర్యంలో, రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులు మరియు మాజీ వడ్డ కార్పొరేషన్ చైర్మన్ దేవర్ల మురళి నాయకత్వంలో ఈరోజు సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం లో శ్రీకాళహస్తి నియోజకవర్గానికి సంబంధించిన వడ్డెర కుల సంఘం నూతన పదవుల నియామకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రగిరి చంగల రాయులు ని అధ్యక్షుడిగా, తమ్మిశెట్టి రవీంద్ర ని ప్రధాన కార్యదర్శిగా, అలాగే ఉపాధ్యక్షులుగా మరియు ఇతర బాధ్యతల్లో పలువురిని నియమించారు. రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులు దేవర్ల మురళి మాట్లాడుతూ – వడ్డెర సమాజం అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. యువతలో విద్యాపట్ల ఆసక్తి పెంపొందించి, ప్రభుత్వ పథకాల ద్వారా ఉపాధి అవకాశాలను సాధించాలన్నారు. వడ్డెర సమాజానికి ఉన్న చరిత్ర గర్వకారణమని, ఆ గౌరవాన్ని కాపాడటం మనందరి బాధ్యత అని అన్నారు. ప్రధాన కార్యదర్శి తమ్మిశెట్టి రవీంద్ర మాట్లాడుతూ – తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, వడ్డెర సమాజానికి అంకితభావంతో సేవలు అందిస్తానని తెలిపారు. సమాజంలోని వెనుకబడిన కుటుంబాలకు విద్య, వైద్య, ఉపాధి రంగాల్లో సహాయం అందించేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే గ్రామ స్థాయిలో వడ్డెర సంఘ కమిటీలను బలోపేతం చేసి, సమాజ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే దిశగా పనిచేస్తామని పేర్కొన్నారు. యువతలో ఐక్యత, అవగాహన, సేవా భావం పెంపొందించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘ నాయకులు, చల్ల గంగరాజు,సభ్యులు, మహిళా ప్రతినిధులు, యువ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతన కమిటీకి పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమం సఫలమవ్వడంలో స్థానిక నాయకులు కీలక పాత్ర పోషించారు.

## వివాహ రిసెప్షన్ కు హాజరైన టిడిపి నాయకులు



**యాడికి నవంబర్ 9 :** చిక్కేపల్లి సుధాకర్ రెడ్డి వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరు లను ఆశీర్వదించిన మాజీ మండల అధ్యక్షులు వేలూరు రంగయ్య గారు. మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు గారు మరియు దామినేని నరసింహ చౌదరి. షేక్షావలి. తెల్లాకుల వెంకటేష్ పాల్గొన్నారు

## ఎన్నో ఏళ్ల నిరీక్షణ నేడు శరవేగంగా సాగుతున్న రోడ్డు పనులు

**ఎమ్మెల్యే అమిలినేని కి కృతజ్ఞతలు తెలుపుతున్న వాహన దారులు, ప్రజలు**





**కళ్యాణదుర్గం నవంబర్ 9 :**అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గంలో చాలా వరకు గ్రామాలు కర్ణాటక ప్రాంతానికి ఆనుకుని ఉన్నాయి ఇలాంటి గ్రామాలకు కనీస సౌకర్యంగా రోడ్డు వసతులు కూడా లేక ఆ గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అని ప్రజలు ఎన్నికల సమయంలో ప్రతి గ్రామానికి వెళ్లిన అమిలినేని సురేంద్ర బాబు అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాలకు రహదారులు నిర్మిస్తానని మాట ఇచ్చారు అందులో భాగంగానే ఇప్పటికే జిల్లాలోనే అత్యధికంగా రోడ్ల నిర్మాణానికి అనుమతులతో పాటు నిధులు తీసుకువచ్చి పనులను శరవేగంగా చేపడుతున్నారు.. అందులో భాగమే కొలిమిపాళ్యం, జంబగుంపుల వైపు నుంచి కుందుర్పి మండల కేంద్రానికి దాదాపు 2.60 కోట్లతో తారు రోడ్డు నిర్మిస్తున్నారు..మిగిలిన రోడ్లు కూడా త్వరలోనే మొదలు కానున్నాయి.. దీంతో ఎన్నో ఏళ్లుగా గుంతలు రహదారిలో నానా ఇబ్బందులు పడిన వాహనదారులు, ప్రజలు నేడు కొత్తగా నిర్మిస్తున్న రహదారిని చూసి సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కి కృతజ్ఞతలు తెలిపిన వాహనదారులు ప్రజలు

## పుంగనూరులో ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా ఇద్దరికి తీవ్ర గాయాలు





**పుంగనూరు, నవంబర్ 09 :**పుంగ నూరు ప ట్ట ణ ం లో ని భగత్‌సింగ్ కాలనీ సమీపంలో శని వారం రాత్రి ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే, సర్కిల్ నుంచి మదనపల్లి వైపు వెళ్తున్న ద్విచక్రవాహనం అకస్మాత్తుగా అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఉబేదుల్లా కాంపౌండ్‌కు చెందిన షావలి (26), ఆరిఫ్ (24)లు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే స్థానికులు స్పందించి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. గాయపడిన వారిని పుంగనూరు ఏరియా ఆసుపత్రికి తరలించగా, వైద్యులు ప్రథమ చికిత్స అందించారు. అయితే వారి పరిస్థితి విషమంగా ఉండటంతో మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

# పేదల పెన్నిధి చెవిరెడ్డి - ఘనంగా జన్మదిన వేడుకలు- చిన్నగొట్టిగల్లు లో పార్టీ శ్రేణులు మధ్య వేడుకలు

**భాకరాపేట:** :పేదల కోసం నిరంతరం తపించే నాయకుడు మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అని చిన్నగొట్టిగల్లు మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింహాల మోహన పేర్కొన్నారు. ఆదివారం చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకుని చిన్నగొట్టిగల్లు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో వినాయకుడు కి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం బావాజీ మామిడి కాయల మండి వద్ద బారీ కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా నియోజకవర్గం ప్రజలకు సేవలు అందించిన నాయకుడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్నారు. అక్రమంగా, అన్యాయం గా లిక్కర్ కేసులో ఇరికించి తమ నాయకన్ని 5 నెలలు జైలులో పెట్టడం దారుణం అన్నారు. మా నాయకుడి కూతురు సచ్చిలత గురించి ప్రజలకు తెలుసన్నారు. నియోజకవర్గం లో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి లేనిలోటు ప్రజలు గుర్తించాలన్నారు. ప్రతి సందర్భంలోనూ ఆ కుటుంబం ప్రజలకు అండగా నిలిచిందన్నారు. పండుగ వచ్చినా, కరోనా లాంటి విపత్తు వచ్చిన మేము ఉన్నామంటూ తమ బిడ్డలు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి తో కలసి సేపలు అందించిన



కుటుంబం చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ది అన్నారు. ఆలాంటి కుటుంబం లో జనం నచ్చిన జనం మెచ్చిన నాయకుడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గారు మన మద్యలో లేకుండా పుట్టిన రోజు వేడుకలు జరుపు కోవడం పట్ల చాలా బాధాకరం అన్నారు. దేవుడు మన నాయకుడు త్వరలో బయటకు తీసుకొస్తామన్నారు. ప్రజల మనిషి కి దేవుడి,ప్రజలు ఆశీసులు ఎప్పుడూ ఉంటాయని కొని యాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు సాకిరి భూపాల్, మనోహర్, విజయకుమార్ ,దేవప్రసాద్,మునిరాం,మాజీ సర్పంచ్



భాస్కర్ రెడ్డి, మండల ముస్లిం మైనారిటీ నాయకుడు బావాజీ, పార్టీ నాయకులు సీతాపతి, సుధాకర్, అక్బర్, శశికుమార్ రెడ్డి, రఘు,బాలసుబ్రహ్మణ్యం, షాబాద్, ఆదినారాయణ రెడ్డి, బాబీ, షాజహాన్, నవీన్ కుమార్ రెడ్డి, సుభాస్కర్ రెడ్డి, భాను ప్రసాద్ రెడ్డి, మస్తాన్, గురు శంకర్, అన్సర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# త్వరితగతిన మలుపు విస్తరణ పనులు

**కర్నూలు నవంబర్ 9:** బుధవారపేట మలుపు వద్ద రహదారి విస్తరణ పనుల పరిశీలన ట్రాఫిక్ సౌకర్యం, ప్రజా భద్రతకు ప్రాధాన్యత నగరంలోని ప్రజా భద్రత, సౌకర్యార్థం బుధవారపేట మెడికల్ కాలేజీ మలుపు విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం కమిషనర్ బుధవారపేట మలుపు వద్ద రహదారి విస్తరణకు అడ్డంకిగా ఉన్న షాపులు తొలగించిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఆర్ %డ% బి శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని వెంటనే రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని, డ్రైనేజీ కాలువ అనుసంధానానికి సైతం చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. 4.75 సెంట్లలో ఉన్న 7 షాపులను మసీదు కమిటీ సభ్యులు స్వచ్ఛందంగా తొగించారని, ఆ ప్రదేశంలో రహదారి, డ్రైనేజీ



కాలువ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. తద్వారా ట్రాఫిక్ సాఫీగా సాగేలా ఏర్పాట్లు జరుగుతాయన్నారు. అదేవిధంగా గాయత్రీ ఎస్టేట్ కూడలి కుదింపు పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, వాటిని సైతం త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. ప్రజా భద్రతకు అత్యంత ప్రాధాన్యత



ఇస్తున్నామని, దశాబ్దాలుగా పరిష్కారానికి ఎదురుచూస్తున్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని కమిషనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ గిరిరాజ్, ఇతర ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్ రితీష్ ఆధ్వర్యంలో ఉచిత మెగా శిబిరం

**ఏలూరు, నవంబర్ 9:**హిందూ యువజన సంఘం (వై.యం.హెచ్.ఏ.) ఏలూరు ఆధ్వర్యంలో విజయ హాస్పటల్స్ రితేష్ హార్ట్ కేర్ ఏలూరు వారి సహకారంతో ది. 9-11-2025 ఆదివారం ఉదయం ఏలూరు, వై.యం.హెచ్.ఏ. హాలులో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం (గుండె,నేత్ర మరియు జనరల్ వైద్య విభాగాలు) ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరాన్ని 150 మందికి పైగా నగరవాసులు సద్వినియోగపరుచుకున్నారముందుగా ఉచిత వైద్య శిబిరాన్ని జ్యోతి ప్రకాశంతో ఘనంగా ప్రారంభించారు. ప్రముఖ హృద్రోగ వైద్యనిపుణులు డా? పి. రితేష్ ఎండీ (జనరల్ మెడిసిన్) డి ఎం (కార్డియాలజి) నేతృత్వంలో గుండె పరీక్షలు ఈసీజీ, 2డి ఈ సి హెచ్ ఓ)బీనేత్ర వైద్య నిపుణురాలు డా? జి. తేజస్వి ఎం ఎస్ (ఆప్తల్మాలజి) ఆధ్వర్యంలో కంటి పరీక్షలుబీ ఫిజీషియన్ డా? యం.రాంబాబు ఎం బి బి ఎస్ జనరల్ పరీక్షలు చేయటం జరిగింది. ముందుగా జరిగిన సభా కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఏడాదికి ఒకసారైనా గుండె పరీక్షలు చేయించుకోవాలని. తగు జాగ్రత్తలు తీసుకుంటే ముందుగానే



హార్ట్ ఎటాక్ బారిన పడకుండా ఉంటారని. .అలానే కంటి చూపు విషయంలో అశ్రద్ధ చేయకుండా పరీక్షలు ఎప్పటికప్పుడు చేయించుకోవాలని వైద్యులు తగు జాగ్రత్తలను తెలియజేశారు. వైఎంహెచ్ఏ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు యర్రా సోమ లింగేశ్వరరావు,ప్రధాన కార్యదర్శి కె వి సత్యనారాయణ, కార్యనిర్వాహక కమిటీ అధ్యక్షులు యిరదల ముద్దుకృష్ణ తదితరులు వై ఎం హెచ్ ఏ సంస్థ పక్షాన ప్రజా ఆరోగ్య సంరక్షణ ఉద్దేశంతో నిర్వహించే వైద్య శిబిరాలు మరిన్ని నిర్వహిస్తామని సంస్థ ప్రతినిధులు ప్రసంగించారు. అనంతరం వైద్య బృందాన్ని నిర్వాహకులు శాలువా మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ వైద్య శిబిరంలో గుండెకు సంబంధించి ఈసీజీ, ఎకో, కంప్యూటర్ పై కంటి పరీక్షలు బీపీ, షుగర్,ఉచితంగా నిర్వహించి మందులను అందజేశారు. ఈ కార్యక్రమాలను కార్యనిర్వాహక కమిటీ ఉపాధ్యక్షులు ఎల్ వెంకటేశ్వరరావు (ఎల్వీఆర్) అధ్యంతం పర్యవేక్షించారు. మేనేజ్మెంట్ కమిటీ ఉపాధ్యక్షులు వేమా కోటేశ్వరరావు,సహాయ కార్యదర్శి సిహెచ్ సాయి తేజ, కోశాధికారి కానాల బాల వెంకట రమేష్,సహాయ కార్యదర్శి బొప్పన వెంకటరాజు,సభ్యులు కానాల మురళీకృష్ణ,పెదపాటి రామకృష్ణ ఎం సూర్యనారాయణ యాదవ్,కె హేమంత్ కుమార్,దువ్వి హేమ సుందర్,గండికోట రాజేష్,గుత్తా కౌసలేంద్రరావు,గుత్తా ప్రమీల దేవి, రితేష్ హాస్పిటల్ మేనేజర్ సతీష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేడుకగా చెవిరెడ్డి పుట్టినరోజు వేడుకలు

**అక్షయ క్షేత్రంలో అనాధ పిల్లలకు బ్రెడ్లు, స్వీట్లు, పండ్లు పంపిణీ**

**నవంబర్ 9:**చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు అత్యంత వేడుకగా సాగాయి. తిరుపతి రూరల్ మండలం దుర్గ సముద్రం సమీపంలో గల అక్షయ క్షేత్రంలో ఆదివారం చెవిరెడ్డి పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బి ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు చేపట్టారు. అనేక మంది అనాధ పిల్లల మధ్య భారీ కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. బ్రెడ్ లు, స్వీట్లు పండ్లు అనాధ పిల్లలందరికీ అందజేశారు. ఈ సందర్భంగా వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బి ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ.. దేవుడు




అనుగ్రహం, ప్రజల అండతో చెవి రెడ్డి కుటుంబం రాజకీయంగా రాణించాలని చెప్పారు. చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు కష్టనష్టాల్లో చెవి రెడ్డి కుటుంబం అన్ని రకాలుగా అండగా నిలిచిందని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధికి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎంతో కృషి చేశారని అన్నారు. ఎన్ని కుట్రలూ కుతంత్రాలూ కేసులు పెట్టినా కడిగిన ముత్యంలా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి జనం మధ్యకు వస్తారని ధీమా వ్యక్తం చేశారు. దేవుని అండా ప్రజాభిమానం ఉంటే చంద్రగిరి కోటపై మళ్లీ వైసీపీ జెండాను తప్పక ఎగరేస్తామని వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బి ఓబుల్ రెడ్డి స్పష్టం చేశారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఆయురారోగ్యాలు, రాజకీయ భవిష్యత్తు ఉన్నతంగా కలగాలని శ్రీవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ విద్యార్థి, యువజన సంఘాల నాయకులు ప్రదీప్, వెంకటేష్, మోహన్ రెడ్డి, భూపాల్, శేషాద్రి, మధుసూదన్, ధర్మేందర్ రెడ్డి, భరత్ రెడ్డి, నందకుమార్, తేజరెడ్డి, జేబీ, బల్ల సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు, రామకృష్ణ, చెవిరెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

# కోటిసంతకాల పోస్టర్ ను ఆవిష్కరించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**పుంగనూరు,నవంబర్.07** :పుంగనూరు పట్టణంలో ఆదివారం ఎమ్మెల్యే,మాజీ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి పాల్గొని వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 12న జరగనున్న ర్యాలీకి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా పెద్దిరెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్ర ప్రజలకు లక్ష కోట్ల రూపాయల విలువైన ఆస్తి మెడికల్ కళాశాలల రూపంలో లభించిందని అన్నారు. జగన్ ఒకేసారి 17 వైద్య కళాశాలలను ప్రారంభించడం చారిత్రాత్మకమని, రూ.5 వేల కోట్లు ఖర్చు చేస్తే అవి పూర్తిగా ప్రజల సేవలోకి వస్తాయని తెలిపారు. అయితే ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ కళాశాలలను ప్రైవేటీక రించే ప్రయత్నం చేయడం పేదలకు వైద్య విద్యను దూరం చేస్తుందని



ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ధనవంతులకు మాత్రమే అవకాశాలు దక్కే పరిస్థితి వస్తుందని, ఇది సామా న్యులకు అన్యాయం అవుతుందని విమర్శించారు. ప్రభుత్వ ఆధ్వ ర్యంలోనే వైద్య విద్య కొనసాగితేనే పేదలకు మేలు జరుగు తుందని పెద్దిరెడ్డి



పేర్కొన్నారు. ఈ నెల 12న నియోజకవర్గ స్థాయిలో ర్యాలీ నిర్వహించి,అనంతరం రాష్ట్ర గవర్నర్‌కు వినతి పత్రం సమర్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ రెడ్డెప్ప,రాష్ట్ర కార్యదర్శులు అనీషారెడ్డి, కొండవీటి నాగభూషణం, మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

# సంజు శాంసన్ ట్రేడ్ పుకార్లపై సీఎస్కే మైండ్ బ్లోయింగ్ రియాక్షన్



ఐపీఎల్ 2026 సీజన్ ముంగిట క్రికెట్ అభిమానుల దృష్టినంతా ఆకర్షిస్తున్న అంశం.. రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజు శాంసన్ చెన్నై సూపర్ కింగ్స్ జట్టులోకి ట్రేడ్ అవుతారా లేదా అనేది. ఈ మెగా ట్రేడ్ డీల్‌పై గత కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో, క్రికెట్ వర్గాల్లో ఊహాగానాలు తారాస్థాయికి చేరుకున్నాయి. అయితే, ఈ మొత్తం చర్చపై చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీ తాజాగా ఇచ్చిన 'హింట్' ఇప్పుడు వైరల్ అవుతోంది.ట్రేడ్ వార్తలతో హీటెక్కిన వెదర్..ఐపీఎల్ 2026 సీజన్‌కు ముందు నవంబర్ 15 రిటెన్షన్ డెడ్‌లైన్ దగ్గరపడుతున్న నేపథ్యంలో, సంజు శాంసన్ తనను రాజస్థాన్ రాయల్స్ నుంచి విడుదల చేయాలని కోరినట్లు వార్తలు వచ్చాయి. దీంతో, మహేంద్ర సింగ్ ధోనీ వారసుడి కోసం చూస్తున్న సీఎస్కే యాజమాన్యం శాంసన్‌ను ట్రేడ్ ద్వారా తీసుకోవాలని ప్రయత్నిస్తున్నట్లు కథనాలు వెలువడ్డాయి.కొన్ని నివేదికల ప్రకారం, ఈ ట్రేడ్ డీల్‌లో సీఎస్కే తమ స్టార్ ప్లేయర్‌లలో ఒకరిని రాజస్థాన్ రాయల్స్‌కు ఇచ్చేందుకు కూడా సిద్ధమైందని తెలుస్తోంది. ఇందులో రవీంద్ర జడేజా పేరు ప్రముఖంగా వినిపించింది. దీంతో ఈ ట్రేడ్ జరగడం దాదాపు ఖాయమనే ప్రచారం జరిగింది.సీఎస్కే సీఈఓతో సరదా వీడియో.ఈ పుకార్లకు చెక్ పెట్టే ఉద్దేశంలోనో లేక అభిమానులను కాస్త ఆటపట్టించేందుకో కానీ, చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీ తమ అధికారిక సోషల్ మీడియా ఖాతాలో ఒక ఫన్నీ వీడియోను పోస్ట్ చేసింది.ఈ వీడియోలో సీఎస్కే సీఈఓ కాశీ విశ్వనాథన్ స్వయంగా కనిపించారు. ఆయన తమ మస్కట్ 'లియో'తో కలిసి మాట్లాడుతూ, ఇంటర్నెట్‌లో వస్తున్న ట్రేడ్ పుకార్ల గురించి సరదాగా ప్రస్తావించారు. "సోషల్ మీడియాలో వస్తున్న వార్తల ప్రకారం చూస్తే, నన్నే ఏకంగా ప్రీతి జింటా (పంజాబ్ కింగ్స్) కోసం ట్రేడ్ చేస్తారేమో!" అంటూ కాశీ విశ్వనాథన్ నవ్వుతూ చమత్కరించారు.ఈ వీడియో చివర్లో ఒక టెక్స్ట్ మెసేజ్ కూడా ఉంది. అందులో ఇలా రాసి ఉంది: సంజు రాకపై అభిమానుల్లో ఆసక్తి.ఈ సరదా పోస్ట్ ద్వారా సీఎస్కే యాజమాన్యం తమను చుట్టుముట్టిన పుకార్లకు స్పష్టమైన సమాధానం ఇవ్వకుండా, ఒక సరదా సంకేతం మాత్రమే ఇచ్చింది. అయితే, ఈ పోస్ట్, ఈ ట్రేడ్ వార్తల్లో ఏదో 'నిజం' ఉందనే భావనను మరింత పెంచింది.ధోనీ వచ్చే సీజన్‌కు కూడా అందుబాటులో ఉంటారని సీఎస్కే సీఈఓ ఇప్పటికే ధృవీకరించినప్పటికీ, భవిష్యత్తు కోసం ఒక వికెట్ కీపర్–బ్యాటర్, కెప్టెన్సీ చేసే అవకాశం ఉన్న ఆటగాడి కోసం సీఎస్కే గట్టి ప్రయత్నాలు చేస్తోందనేది మాత్రం స్పష్టం. సంజు శాంసన్ రాకపై తుది నిర్ణయం నవంబర్ 15 రిటెన్షన్ డెడ్‌లైన్ నాటికి వెలువడే అవకాశం ఉంది.

# టీమిండియాకు 440 వోల్ట్‌ల షాక్




భారత జట్టు 2026లో జరిగే టీ20 ప్రపంచ కప్‌లో ఆడాల్సి ఉంది. ఈ ప్రపంచ కప్‌నకు ముందు, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ వంటి జట్లతో జట్టు వన్డే, టీ20 సిరీస్‌లను ఆడుతుంది. ఈ కీలక టోర్నమెంట్, సిరీస్‌లతో భారత జట్టు బిజీగా ఉంది. అయితే ఈలోగా, భారత జట్టు రెండు ప్రధాన ఎదురుదెబ్బలను చవిచూడాల్సి వచ్చింది.టీ20 ప్రపంచ కప్ ప్రారంభానికి ముందే, టీం ఇండియా ఇద్దరు కీలక ఆటగాళ్లను కోల్పోవాల్సి వచ్చింది. ఆ ఇద్దరూ కీలక ఆటగాళ్లు ఎవరో ఒకసారి పరిశీలిద్దాం.టీ20 ప్రపంచ కప్‌నకు ముందు టీమిండియాకు 440 వోల్ట్ షాక్.భారత్, దక్షిణాఫ్రికా మధ్య టీ20 సిరీస్ జరగనుంది. ఈ టీ20 సిరీస్ ప్రారంభానికి ముందే, టీం ఇండియా రెండు పరాజయాలను చవిచూసింది. దీంతో టీ20 ప్రపంచ కప్ వంటి ప్రధాన ఈవెంట్‌లో టీం ఇండియా సమతుల్యతను దెబ్బతీస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు.టీ20 ప్రపంచ కప్‌నకు ముందు గాయపడిన ఇద్దరు భారత ఆటగాళ్లు.వచ్చే నెల నుంచి భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ జరగనుంది. కానీ, దానికి ముందు, టీమిండియాలోని ఇద్దరు కీలక ఆటగాళ్ళు, రజత్ పాటిదార్, శ్రేయాస్ అయ్యర్ గాయపడ్డారు.రజత్ పాటిదార్ గురించి చెప్పాలంటే, ఇండియా ఏ, దక్షిణాఫ్రికా ఏ మధ్య జరిగిన మొదటి టెస్ట్ మ్యాచ్ సందర్భంగా అతను గాయపడ్డాడు. ఇప్పుడు, నివేదికల ప్రకారం అతను రాబోయే నాలుగు నెలల పాటు ఆటకు దూరంగా ఉంటాడు. అతని గాయం కారణంగా, అతను ఇండియా ఏ, దక్షిణాఫ్రికా ఏ మధ్య జరిగిన రెండవ టెస్ట్ మ్యాచ్‌లో పాల్గొనలేకపోయాడు. 2026 నుంచి పాటీదార్ జట్టులోకి రీఎంట్రీ.భారత మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మన్ రజత్ పాటిదార్ గురించి చెప్పాలంటే, అతని గాయం చాలా తీవ్రంగా ఉందని చెబుతున్నారు. ఈ కారణంగా, రాబోయే నాలుగు నెలలు అతను తిరిగి రావడం చాలా కష్టం. దీని అర్థం అతను మొత్తం దేశవాళీ క్రికెట్ సీజన్‌కు దూరమవుతాడు. అతను ఇప్పుడు నేరుగా 2026లో తిరిగి వచ్చే అవకాశం ఉంది.శ్రేయాస్ అయ్యర్ కూడా.రజత్ పాటిదార్‌తో పాటు, టీం ఇండియా మిడిల్ ఆర్డర్ బ్యాటర్, వైస్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ గాయం కారణంగా చాలా కాలంగా జట్టుకు దూరంగా ఉన్నారు. శ్రేయాస్ అయ్యర్ పునరాగమనం గురించి ప్రస్తుతం ఎటువంటి సమాచారం లేదు. టీ20 ప్రపంచ కప్‌ను పరిశీలిస్తే, ఈ రెండు గాయాలు భారత జట్టుకు పెద్ద దెబ్బ2026 టీ20 ప్రపంచ కప్ కోసం భారత జట్టులో శ్రేయాస్ అయ్యర్, రజత్ పాటిదార్ చోటు దక్కించుకుంటారని ఆశలు ఉన్నాయి. కానీ, ఇప్పుడు వారి గాయాల తర్వాత చాలా కష్టంగా కనిపిస్తోంది.

# యాభై దాటితే శతకం పక్కా వన్డే క్రికెట్‌లో ఈ 'ఐదుగురు' చాలా స్పెషల్



ఫార్మాట్ ఏదైనా సెంచరీ కొడితే ఆ కిక్కే వేరు. వన్డేల్లో అయితే శతక వీరులకు ఓ క్రేజ్ ఉంటుంది. అందుకే మూడంకెల స్కోర్ చేయడాన్ని ఒక అలవాటుగా మార్చుకుంటారు కొందరు. ఒక శతకంతోనే సంతృప్తి చెందకుండా వరుసపెట్టి వంద కొట్టేస్తూ అసాధారణ ఆటగాళ్లుగా కీర్తిని గడిస్తారు. శుభారంభాన్ని యాభైగా.. ఆ ఫిఫ్టీని శతకంగా మలిచే అరుదైన ఆటగాళ్లు కొందరున్నారు. అలాంటి ఐదుగురు క్రికెటర్లలో మన విరాట్ కోహ్లీ కూడా ఉన్నాడు. వన్డే ఫార్మాట్‌లో రన్ మెషీన్‌గా, అత్యధిక శతకాల యోధుడిగా ఘనతలు సాధించిన విరాట్.. వచ్చే వరల్డ్ కప్‌లోనూ ఆడితే మరిన్ని రికార్డు బద్ధలవ్వడం ఖాయం. ఫిఫ్టీలను సెంచరీలుగా మలచడంలో దిట్ట అని నిరూపించుకున్న మిగతా నలుగురు ఎవరంటే..?విలువిద్యలో ఏకలవ్యుడు, అర్జునుడు.. వంటి గురి తప్పని వీరుల గురించి చదివాం. యావత్ ప్రపంచానికి వ్యాపించిన క్రికెట్‌లోనూ అలాంటి గురి తప్పని ఆటగాళ్లు కొందరున్నారు. పరుగుల ఖాతా తెరిచి వీళ్లు హాఫ్ సెంచరీ సాధించారంటే.. సెంచరీ గ్యారంటీ అని ఫ్యాన్లు ఫిక్స్ అయి పోతారు. వీరు చెలరేగి ఆడితే దాదాపు తొంభై సందర్భాల్లో యాభై కాస్త వందగా మారాల్సిందే. ఇంతటి ఘనమైన రికార్డు ఏ దిగ్గజ ఆటగాడి పేరు మీదనో ఉందనుకునుకుంటే పొరపడినట్టే. ఎందుకంటే.. వన్డే క్రికెట్‌లో ఈ మధ్యే వెలుగులోకి వచ్చిన స్కాట్లాండ్ క్రికెటర్ పేరిట ఉందీ అరుదైన రికార్డు. అతడి పేరు కైల్ మెక్‌లీడ్‌కుడిచేతి వాటం బ్యాటర్ అయిన మెక్‌లీడ్ వన్డేల్లో సెంచరీల వీరుడిగా పేరొందాడు. ఈ ఫార్మాట్‌లో అతడు అద్భుతమని చెప్పడానికి బ్యాటింగ్ గణాంకలు చూస్తే చాలు. 87 వన్డేలు మాత్రమే ఆడినఈ చిచ్చరపిడుగు పేరిట 13 అర్ధ శతకాలు.. 10 సెంచరీలు ఉన్నాయి. అతడిని యాభై దాటనిస్తే వంద కొట్టేదాకా ఔట్ కాడు. అందుకే మెక్‌లీడ్ 43.48 శాతంతో అగ్రస్థానంలో కొనసాగుతు న్నాడు. దక్షిణాఫ్రికా వికెట్ కీపర్, బ్యాటర్ క్వింటన్ డికాక్ పేరిటే రెండో స్థానంలో ఉన్నాడురెండేళ్ల క్రితం వీడ్కోలు నిర్ణయం వెనక్కి తీసుకొని వన్డే ప్రపంచ కప్ ఆడిన డికాక్.. ఇటీవల చెలరేగి ఆడుతున్నాడు. పాకిస్థాన్‌తో వన్డే సిరీస్ రెండో మ్యాచ్‌లో సెంచరీ బాదిన అతడు.. తన శతకాల శాతాన్ని 41.50కి పెంచుకున్నాడు. ప్రస్తుతం ఈ లెఫ్ట్ హ్యాండర్ ఖాతాలో 31 ఫిఫ్టీలు, 22 శతకాలు ఉన్నాయి. ఈ జాబితాలో దక్షిణాఫ్రికాకే చెందిన మాజీ ఆటగాడు హషీం ఆమ్లా ది మూడో ప్లేస్. ఈ సొగసరి బ్యాటర్ 40.91 శాతం ఉందంటే ఆశ్చర్యపోవాల్సిందేమీ లేదు. ఆమ్లా తన కెరీర్లో 39 అర్ధ శతకాలు, 27 సెంచరీలు బాదాడు.కోహ్లీ 40.48 శాతంతోవన్డేల్లో అత్యుత్తమ ఆటగాడిగా చరిత్రకెక్కిన కోహ్లీ 2017, 2018, 2023లో ఆరేసి శతకాలతో వార్తల్లో నిలిచాడు. రెండేళ్ల క్రితం స్వదేశంలో జరిగిన ప్రపంచకప్‌లో న్యూజిలాండ్‌పై సెంచరీతో సచిన్ టెండూల్కర్ రికార్డు బ్రేక్ చేసిన విరాట్ 40.48 శాతంతో నాలుగో ప్లేస్‌లో నిలిచాడు. ఇటీవల ముగిసిన ఆస్ట్రేలియా పర్యటన చివరి వన్డేలో హాఫ్ సెంచరీ బాదిన కోహ్లీ పేరిట 75 ఫిఫ్టీలు.. 51 సెంచరీలు ఉన్నాయి. ఇక ఆస్ట్రేలియా మాజీ ఓపెనర్ డేవిడ్ వార్నర్ టాప్- 5లో చోటు దక్కింది. ఈ లెఫ్ట్ హ్యాండర్ యాభైలను సెంచరీలుగా మలిచే విషయంలో 40.00 శాతంతో ఐదో స్థానంలో కొనసాగుతున్నాడు. విధ్వంసక ఓపెనర్ అయిన వార్నర్ తన కెరీర్లో 33 అర్ధశతకాలు, 22 సెంచరీలు సాధించాడు.

# మీ క్రెడిట్ కార్డ్ బిల్లు చెల్లించకపోతే ఏం జరుగుతుంది




మీ క్రెడిట్ కార్డ్ బిల్లు చెల్లించడంలో వైఫల్యం అనేక సమస్యలకు దారితీస్తుంది. మీరు ఎప్పుడైనా సకాలంలో చెల్లింపు అసాధ్యం అయిన పరిస్థితిలో ఉంటే పరిష్కారం కోసం వీలైనంత త్వరగా మీ బ్యాంకును సంప్రదించాలి. అలాగే మీ క్రెడిట్ కార్డు.ఈ రోజుల్లో క్రెడిట్ కార్డుల అవసరం, ప్రాముఖ్యత చాలా పెరిగింది. క్రెడిట్ కార్డులు అనేక ప్రయోజనాలను అందిస్తాయి. అందుకే సాధారణ పౌరులు కూడా వీటిని ఎక్కువగా తీసుకుంటున్నారు. భారతదేశంలో క్రెడిట్ కార్డుల వాడకం కూడా నిరంతరం పెరుగుతోంది.%జతీవఎ్ ఝుతీs దీఅశ్రీశ్రీ%: ఈ రోజుల్లో క్రెడిట్ కార్డుల అవసరం, ప్రాముఖ్యత చాలా పెరిగింది. క్రెడిట్ కార్డులు అనేక ప్రయోజనాలను అందిస్తాయి. అందుకే సాధారణ పౌరులు కూడా వీటిని ఎక్కువగా తీసుకుంటున్నారు. భారతదేశంలో క్రెడిట్ కార్డుల వాడకం కూడా నిరంతరం పెరుగుతోంది. అయితే, క్రెడిట్ కార్డులను సరిగ్గా ఉపయోగించడం చాలా ముఖ్యం. వాటిని సరిగ్గా ఉపయోగించకపోవడం వల్ల అనేక తీవ్రమైన సమస్యలు వస్తాయి. ఒక వ్యక్తి తన క్రెడిట్ కార్డ్ బిల్లు చెల్లించకపోతే క్రెడిట్ కార్డ్ మొత్తాన్ని తిరిగి పొందడానికి బ్యాంకులు ఎలాంటి చర్యలు తీసుకుంటాయో చాలా మందికి తెలియకపోవచ్చు. వాటి గురించి తెలుసుకుందాం.అయితే, క్రెడిట్ కార్డులను సరిగ్గా ఉపయోగించడం చాలా ముఖ్యం. వాటిని సరిగ్గా ఉపయోగించకపోవడం వల్ల అనేక తీవ్రమైన సమస్యలు వస్తాయి. ఒక వ్యక్తి తన క్రెడిట్ కార్డ్ బిల్లు చెల్లించకపోతే క్రెడిట్ కార్డ్ మొత్తాన్ని తిరిగి పొందడానికి బ్యాంకులు ఎలాంటి చర్యలు తీసుకుంటాయో చాలా మందికి తెలియకపోవచ్చు. వాటి గురించి తెలుసుకుందాం.క్రెడిట్ కార్డ్ కలిగి ఉండటం, దానిని సకాలంలో చెల్లించడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. అయితే, మీ క్రెడిట్ కార్డ్ బిల్లును ఆలస్యంగా చెల్లించడం వల్ల అనేక నష్టాలు ఉంటాయి. మీ బిల్లును ఆలస్యంగా చెల్లించడం వల్ల గణనీయమైన వడ్డీ ఛార్జీలు విధిస్తాయి బ్యాంకులు. ఇది మీ అప్పును పెంచుతుంది. అదనంగా మీ క్రెడిట్ స్కోరు తగ్గుతూనే ఉంటుంది. మీరు చాలా కాలం పాటు మీ కార్డ్ చెల్లింపులను విస్మరిస్తూ ఉంటే మీ కార్డ్ రుణం గణనీయంగా పెరుగుతుంది.క్రెడిట్ కార్డ్ కలిగి ఉండటం, దానిని సకాలంలో చెల్లించడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. అయితే, మీ క్రెడిట్ కార్డ్ బిల్లును ఆలస్యంగా చెల్లించడం వల్ల అనేక నష్టాలు ఉంటాయి. మీ బిల్లును ఆలస్యంగా చెల్లించడం వల్ల గణనీయమైన వడ్డీ ఛార్జీలు విధిస్తాయి బ్యాంకులు. ఇది మీ అప్పును పెంచుతుంది. అదనంగా మీ క్రెడిట్ స్కోరు తగ్గుతూనే ఉంటుంది. మీరు చాలా కాలం పాటు మీ కార్డ్ చెల్లింపులను విస్మరిస్తూ ఉంటే మీ మీరు మీ క్రెడిట్ కార్డ్ బిల్లు చెల్లించకుండానే బ్యాంకులు తమ బకాయిలను వసూలు చేసుకోవడానికి థర్డ్ పార్టీ రికవరీ ఏజెంట్లను నియమించుకోవచ్చు. ఈ రికవరీ ఏజెంట్ల ప్రవర్తన సాధారణంగా దుర్వినియోగంగా ఉంటుంది. ఇది సమాజంలో మీ ప్రతిష్టను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది.మీరు మీ క్రెడిట్ కార్డ్ బిల్లు చెల్లించకుండానే బ్యాంకులు తమ బకాయిలను వసూలు చేసుకోవడానికి థర్డ్ పార్టీ రికవరీ ఏజెంట్లను నియమించుకోవచ్చు. ఈ రికవరీ ఏజెంట్ల ప్రవర్తన సాధారణంగా దుర్వినియోగంగా ఉంటుంది. ఇది సమాజంలో మీ ప్రతిష్టను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. రికవరీ ఏజెంట్ సమస్యను పరిష్కరించడంలో విఫలమైతే, చట్టపరమైన చర్యకు నోటీసు జారీ చేయడం ద్వారా బ్యాంక్ బకాయి ఉన్న మొత్తాన్ని తిరిగి పొందడానికి ప్రయత్నిస్తుంది. ఈ చర్య విఫలమైతే బ్యాంక్ మీపై దావా వేయవచ్చు. అలాగే మీ ఆస్తిని స్వాధీనం చేసుకునేందుకు ఆర్డర్ కోరవచ్చు.రికవరీ ఏజెంట్ సమస్యను పరిష్కరించడంలో విఫలమైతే, చట్టపరమైన చర్యకు నోటీసు జారీ చేయడం ద్వారా బ్యాంక్ బకాయి ఉన్న మొత్తాన్ని తిరిగి పొందడానికి ప్రయత్నిస్తుంది. ఈ చర్య విఫలమైతే బ్యాంక్ మీపై దావా వేయవచ్చు. అలాగే మీ ఆస్తిని స్వాధీనం చేసుకునేందుకు ఆర్డర్ కోరవచ్చు. మీ క్రెడిట్ కార్డ్ బిల్లు చెల్లించడంలో వైఫల్యం అనేక సమస్యలకు దారితీస్తుంది. మీరు ఎప్పుడైనా సకాలంలో చెల్లింపు అసాధ్యం అయిన పరిస్థితిలో ఉంటే పరిష్కారం కోసం వీలైనంత త్వరగా మీ బ్యాంకును సంప్రదించాలి.మీ క్రెడిట్ కార్డ్ బిల్లు చెల్లించడంలో వైఫల్యం అనేక సమస్యలకు దారితీస్తుంది. మీరు ఎప్పుడైనా సకాలంలో చెల్లింపు అసాధ్యం అయిన పరిస్థితిలో ఉంటే పరిష్కారం కోసం వీలైనంత త్వరగా మీ బ్యాంకును సంప్రదించాలి.

# ఆ ఇన్వెస్టర్లు జాక్‌పాట్ కొట్టేశారు కేవలం 10 నెలల్లోనే అదృష్టం తెచ్చిపెట్టిన 5 స్టాక్‌లు



ఇప్పటివరకు భారత స్టాక్ మార్కెట్ "కూల్"గానే ఉంది. నిఫ్టీ 50 ఇప్పటివరకు 7 శాతం లాభప డింది. బిఎస్ఇ సెన్సెక్స్ 6 శాతం పెరిగింది. మార్కెట్ పుంజుకోకపోయినా కొన్ని స్మాల్-క్యాప్ స్టాక్స్ ముందంజలో ఉన్నాయి. ఈరోజు, అలాంటి ఐదు స్టాక్‌ల గురించి తెలుసు కుందాం. ఈ మల్టీబ్యాగర్ స్టాక్‌లు 3,400 శాతం వరకు రాబడితో పెట్టుబడిదా రులను ఆశ్చర్యపరిచాయి. ప్రత్యేకత ఏమిటంటే ఈ ఐదు మల్టీబ్యాగర్ స్టాక్‌లు రూ. 200 కంటే తక్కువ ధరకే ఉండటం వల్ల అన్ని రకాల పెట్టుబడిదారులకు అందుబాటులో ఉంటాయి. వాటి అద్భుతమైన రాబడి అందరి దృష్టిని ఆకర్షి ంచింది. వాటిలో పెట్టుబడి పెట్టిన వారు జాక్ పాట్ కొట్టేశారు.2025లో బలమైన రాబడిని అందించే స్మాల్-క్యాప్ స్టాక్‌లలో స్వదేశీ ఇండ స్ట్రీస్ అండ్ లీజింగ్ లిమిటెడ్ అగ్రస్థానంలో ఉంది. ఈ మల్టీ-బ్యాగర్ స్టాక్ ఈ సంవత్సరం ఇప్పటివరకు 3,459 పాయింట్లు పెరిగింది. సంవత్సరం కేవలం రూ.2.92తో ప్రారంభమైన దీని ధర ఇప్పుడు రూ.103.95 కి పెరిగింది. గత ట్రేడింగ్ సెషన్‌లో ఈ స్టాక్ 1.99% అధికంగా ముగిసింది. ఈ సంవత్సరం ప్రారంభంలో శ్రీ చక్ర సిమెంట్ లిమిటెడ్ స్టాక్‌లో పెట్టుబడి పెట్టిన వారు కూడా భారీగానే లాభపడ్డారు. ఈ మల్టీబ్యాగర్ స్టాక్ 2025లో ఇప్పటివరకు 2,184% లాభపడింది. జనవరి 2025లో రూ.3.46గా ఉన్న స్టాక్ ధర ఇప్పుడు రూ.79.06కి పెరిగింది. శుక్రవారం స్టాక్ 5% క్షీణించి ముగిసింది.ఈ సంవత్సరం ఎలైట్‌కాన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ స్టాక్ కూడా బలమైన రాబడిని అందిస్తోంది. ఇది 2025 నాటికి పెట్టుబడిదారులకు ఇప్పటికే 1,490% తిరిగి ఇచ్చింది. పది నెలల క్రితం, స్టాక్ ధర రూ.10.37గా ఉంది. ఇప్పుడు అది రూ.164.95కి పెరిగింది. ఈ కంపెనీ పొగాకు, సిగరెట్ ఉత్పత్తులను తయారు చేసి వ్యాపారం చేస్తుంది. టెక్ కంపెనీ ఐస్ట్రీట్ నెట్‌వ ర్క్స్ లిమిటెడ్ స్టాక్ కూడా సూపర్ మల్టీబ్యాగర్ అని నిరూపించింది. ఇది 2025లో ఇప్పటివరకు 1,424% రాబడిని అందించింది. జనవరి 1, 2025న దీని ధర రూ.4.07గా ఉంది. ఇప్పుడు అది రూ.62.03కి పెరిగింది. శుక్రవారం స్టాక్ 4.99% లాభపడి ముగిసింది.రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్, నిర్మాణ సంస్థ అరుణిస్ అబోడ్ లిమిటెడ్ షేర్లలో పెట్టుబడిదారులు భారీగా సంపదను ఆర్జించారు. ఈ సంవత్సరం రూ.7.81 వద్ద ప్రారంభమైన ఈ స్టాక్ ఇప్పుడు దాదాపు 1,200 శాతం పెరిగి రూ.101 వద్ద ట్రేడవుతోంది. ఈ కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.516 కోట్లు, శుక్రవారం నాడు ఈ స్టాక్ 4.44 శాతం లాభంతో ముగిసింది.(నిరాకరణ: ఇక్కడ అందించిన సమాచారం స్టాక్ పనితీరుపై ఆధారపడి ఉంటుంది. స్టాక్ మార్కెట్లో మార్కెట్ రిస్క్‌కు లోబడి ఉంటుంది. అందుకే పెట్టుబడి పెట్టే ముందు సర్టిఫైడ్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్‌ను సంప్రదించాలని సూచిస్తున్నాము.)

# మధ్య తరగతిని నాశనం చేస్తున్న ఒక్క అలవాటు




ముంబై, బెంగళూరు, హైదరాబాద్ వంటి పెద్ద నగరాల్లో ఇల్లు కొనాలనే కల ఖరీదైనదిగా మారింది. ఇక్కడి ఆస్తులు చాలా ఖరీదైనవిగా మారాయి. వాటిని కొనడం సామాన్యులకు అసాధ్యంగా మారిపోతుంది. ఈ ఖరీదైన ఆస్తులను కొనుగోలు చేయడం, రుణాలు తీసుకోవడం, వాయిదాలు చెల్లించకపోవడం వల్ల వారి జీవితాలు నాశనమవుతున్నాయి. ఆర్థికవేత్త సుజయ్ దీని గురించి హెచ్చరించారు. పెద్ద నగరాల్లో ఇల్లు కొనడం ఖరీదైనది. ఇల్లు సంపద సంపాదించడానికి మార్గం కాదని సుజయ్ పేర్కొన్నారు. పట్టణ ప్రాంతాల్లోని భారతీయులు ఇల్లు కొనడం కంటే ఇల్లు అద్దెకు తీసుకోవడం ఎక్కువ లాభదాయకం. ఆస్తి కొనడం అంటే ధనవంతులు కావడం అనే భావన చెదిరిపోయిందని సుజయ్ తెలిపారు. ఆదాయాలతో పోలిస్తే ఆస్తులు ఖరీదైనవి.సుజయ్ ప్రకారం.. నేడు ముంబైలో 2 %దీఎఖ% ఫ్లాట్ ధర రూ.2 నుండి 2.2 కోట్ల మధ్య ఉంటుంది. బెంగళూరులో ధర దాదాపు రూ. 1.2 నుండి 1.4 కోట్లు. ఈ ఇతర నగరాల్లో ఒక కుటుంబం వార్షిక ఆదాయం రూ.20 నుండి 30 లక్షలు మాత్రమే. అందువల్ల ఇంటి ధర కుటుంబ ఆదాయం కంటే 8 నుండి 12 రెట్లు ఎక్కువ.హోమ్ లోన్ ఈఎంఐలపై సుజయ్ తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. గృహ రుణ వాయిదాలు ఒక ఉచ్చు అని ఆయన పేర్కొన్నారు. వారిలో ఎక్కువ మంది ఈ ఉచ్చులో చిక్కుకున్నారు. ముంబైలో రూ.2 కోట్ల విలువైన ఫ్లాట్ కోసం, నెలకు రూ.1.4 లక్షల కంటే ఎక్కువ ఈఎంఐలు చెల్లించాల్సి ఉంటుందని ఆయన అన్నారు. కుటుంబం మొత్తం ఆదాయంలో ఈఎంఐల వాటా 50 నుండి 70 శాతం వరకు పెరుగుతుందని సుజయ్ పేర్కొన్నారు. మధ్యతరగతి వారు ఈ ప్రమాదాన్ని నివారించాలి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆర్థికవేత్తలు, ఆర్థిక సలహాదారులు ఎల్లప్పుడూ ఇంటి అద్దె లేదా ఈఎంఐలు మీ ఆదాయంలో 30 శాతం మించకూడదని సలహా ఇస్తారని ఆయన ఎత్తి చూపారు.

# మెగాస్టార్ చిరంజీవికి క్షమాపణలు చెప్పిన రామ్ గోపాల్ వర్మ



టాలీవుడ్ సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ ఇప్పుడు తన శివ సినిమా రీ రిలీజ్ ప్రమోషన్లలో బిజి బిజీగా ఉంటున్నాడు. అక్కినేని నాగార్జునను స్టార్ హీరోగా మార్చేసిన ఈ సినిమా నవంబర్ 14న మళ్లీ థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ మేరకు నాగార్జునతో పాటు డైరెక్టర్ ఆర్జీవీ కూడా ప్రమోషన్లలో పాల్గొంటున్నారు. ఇక టాలీవుడ్ హీరోలు కూడా శివ-4%ఎ% సినిమా రిలీజ్ ను పురస్కరించుకుని ఆల్‌ద బెస్ట్ చెప్తూ వీడియోలు రిలీజ్ చేస్తున్నారు. ప్రభాస్, మహేష్ బాబు, అల్లు అర్జున్ తదితర స్టార్ హీరోలు ఇప్పటికే వీడియోలు వదిలారు. తాజాగా మెగాస్టార్ చిరంజీవి కూడా శివ సినిమాపై ప్రశంసలు కురిపిస్తూ ఒక వీడియోను పంచుకున్నారు. 'శివ సినిమా చూసి నేను పూర్తిగా ఆశ్చర్యపోయాను. అది సినిమా కాదు. ఒక విప్లవం. ఒక ట్రెండ్ సెట్టర్. శివ తెలుగు సినిమాకు కొత్త నిర్వచనం చెప్పింది. ఒక కొత్త ఒరవడికి నాంది పలికింది. ఆ సైకిల్ చైన్ సీన్ అయితే ఇప్పటికీ జనాల మనసుల్లో అలాగే నిలిచిపోయింది. నాగార్జున ఇంటెన్స్ యాక్టింగ్, ఎనర్జీ ఫెంటాస్టిక్. అమల, రఘువరన్.. ప్రతి ఒక్కరూ ప్రతి ఫ్రేమ్‌కి ప్రాణం పోశారు. ఈ మూవీ రీ-రిలీజ్ అవుతుందని తెలిసి సంతోషించాను. నేటి తరానికి ఈ సినిమా గురించి తెలుసుకోవాలి. ఇదో టైమ్ లెస్ ఫిల్మ్.. రామ్ గోపాల్ వర్మ విజన్, కెమెరా యాంగిల్స్ చాలా కొత్తగా అనిపించాయి. ఈ యువ దర్శకుడు, తెలుగు సినిమా భవిష్యత్ అని అనిపించింది. హ్యాట్సాఫ్ టు రామ్ గోపాల్ వర్మ.. తెలుగు సినిమా ఉన్నంత కాలం శివ, చిరంజీవిలా చిరకాలం ఉంటుంది..' అంటూ విషెస్ చెప్పారు చిరంజీవి. ఇప్పుడు ఇదే వీడియోపై డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ స్పందించాడు. చిరంజీవి వీడియోను ఎక్స్ (ట్విటర్)లో షేర్ చేసిన ఆర్జీవీ.. 'థ్యాంక్యూ చిరంజీవి గారు.. ఈ సందర్భంగా మీకు క్షమాపణలు చెబుతున్నా.. అనుకోకుండా నా మాటలు, చేతలు మిమ్మల్ని బాధపెట్టి ఉంటే క్షమించండి.. మీ పెద్ద మనసుకి థ్యాంక్స్' అంటూ రాసుకొచ్చాడు.కాగా గతంలో పవర్ స్టార్ పవన్ కల్యాణ్, మెగాస్టార్ చిరంజీవిలను ఉద్దేశిస్తూ పలు సెటైర్లే వేశారు రామ్ గోపాల్ వర్మ. ముఖ్యంగా పవన్ కల్యాణ్ పై తరచూ విమర్శనాస్త్రాలు సంధించారు. అయితే ఇవేవీ మనసులో పెట్టుకోకుండా శివ రీ రిలీజ్ నేపథ్యంలో చిత్ర బృందానికి ఆల్ ది బెస్ట్ చెబుతూ వీడియో రిలీజ్ చేశారు చిరంజీవి. ఈ నేపథ్యంలో చిరంజీవికి క్షమాపణలు చెప్పాడు రామ్ గోపాల్ వర్మ.

# ఘట్టమనేని ఫ్యామిలీ నుంచి మరో హీరో




టాలీవుడ్‌లో ఘట్టమనేని ఫ్యామిలీకి ప్రత్యేక గుర్తింపు ఉన్న విషయం తెలిసిందే. సూపర్ స్టార్ కృష్ణ వారసత్వాన్ని ప్రస్తుతం మహేష్ బాబు కొనసాగిస్తుండగా, ఇప్పుడు ఆ కుటుంబం నుంచి మరో వారసుడు సినీ రంగంలో అడుగుపెడుతున్నారు. మహేష్ బాబు అన్నయ్య, దివంగత రమేష్ బాబు కుమారుడు జయకృష్ణ ఘట్టమనేని హీరోగా ఎంట్రీ ఇస్తున్నారు.ఆదివారం ఈ కొత్త సినిమాను అధికారికంగా ప్రకటించారు. సీనియర్ నిర్మాత అశ్వినీదత్ సమర్పణలో, %్రా%. కిరణ్ నిర్మాణంలో 'చందమామ కథలు పిక్చర్స్' అనే కొత్త బ్యానర్ పై ఈ చిత్రం తెరకెక్కనుంది. '%=ఙ%100' వంటి రా రస్టిక్ చిత్రంతో గుర్తింపు పొందిన దర్శకుడు అజయ్ భూపతి ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారుసినిమా అనౌన్స్‌మెంట్ పోస్టర్ ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. పోస్టర్ బ్యాక్‌డ్రాప్‌లో తిరుపతి విజువల్స్ ఉండటంతో ఈ కథ ఆ ప్రాంతం చుట్టూ తిరుగుతుందనే ఊహాగానాలు మొదలయ్యాయి. జయకృష్ణ లుక్ కూడా ఫ్యాన్స్‌లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. సూపర్ స్టార్ మహేష్ బాబు కొడుకు గౌతమ్ సినీ ఎంట్రీ ఎప్పుడన్న దానిపై అభిమానులు ఎదురుచూస్తున్న తరుణంలో, ఆయన మేనల్లుడు జయకృష్ణ ముందుగా హీరోగా రంగప్రవేశం చేయడం ఫ్యాన్స్‌కి సర్‌ప్రైజ్‌గా మారింది.జయకృష్ణ తండ్రి రమేష్ బాబు కూడా గతంలో అనేక చిత్రాల్లో హీరోగా నటించి మంచి గుర్తింపు పొందారు. ఆయన 2022లో మరణించారు. ఇప్పుడు ఆయన కుమారుడు ఘట్టమనేని వారసత్వాన్ని కొనసాగించబోతుండగా, ఈ కొత్త హీరోపై ఘట్టమనేని అభిమానులంతా భారీ అంచనాలు పెట్టుకున్నారు.కాగా, అజయ్ భూపతి ఆర్‌ఎక్స్ 100 సినిమాతో దర్శకుడిగా పరిచయమై,ఈ సినిమాతోనే మంచి విజయాన్ని అందుకున్నాడు . రొమాంటిక్ ఎంటర్టైనర్ గా తెరకెక్కిన ఈ సినిమాతో అజయ్ ఒక్కసారిగా పాపులర్ అయ్యాడు. ఆ తర్వాత చిన్న గ్యాప్ తీసుకున్న అజయ్ భూపతి మహాసముద్రం అనే సినిమా చేసిన ఆశించినంత ఫలితం ఇవ్వలేదు. ఆతర్వాత మంగళవారం అనే సినిమాతో మరో విజయాన్ని అందుకున్నాడు. అజయ్ తెరకెక్కించిన ఈ సినిమాలో పాయల్ రాజ్ పుత్ హీరోయిన్ గా నటించింది. ఇక ఇప్పుడు జయకృష్ణను హీరోగా పెట్టి సినిమా చేస్తుండగా, ఈ సినిమాకు శ్రీనివాస మంగాపురం అనే టైటిల్‌ను ఖరారు చేసినట్లు టాక్ వినిపిస్తుంది. త్వరలో దీని పై అధికారిక ప్రకటన విడుదల కానుందని అంటున్నారు

# ఆ అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే



టాలీవుడ్ ముద్దుగుమ్మ శ్రీలీల గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయంతో ఎంతో మంది మదిని దోచుకునే ఈ చిన్నది, తాజాగా చీరలో తన అదంతో అందరి మనసు దోచుకుంటుంది . ట్రెడిషనల్ లుక్‌లో తనక్యూట్ నెస్‌తో అందరినీ ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.అందాల ముద్దుగుమ్మ శ్రీలీల గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ బ్యూటీ చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చిన చాలా తక్కువ సమయంలోనే మంచి ఫేమ్ సంపాదించుకుంది. అంతే కాకుండా ఫ్లాప్, హిట్స్‌తో సంబంధం లేకుండా వరసగా ఆఫర్స్ అందుకుంటూ, సినిమాలు చేస్తూ ఫుల్ బిజీ అయిపోతుంది.అందాల ముద్దుగుమ్మ శ్రీలీల గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ బ్యూటీ చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చిన చాలా తక్కువ సమయంలోనే మంచి ఫేమ్ సంపాదించుకుంది. అంతే కాకుండా ఫ్లాప్, హిట్స్‌తో సంబంధం లేకుండా వరసగా ఆఫర్స్ అందుకుంటూ, సినిమాలు చేస్తూ ఫుల్ బిజీ అయిపోతుంది.ఇక పెళ్లి సందడి మూవీతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి ఎట్రీ ఇచ్చిన ఈ చిన్నది. మొదటి సినిమాతోనే తన అందంతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది.అంతే కాకుండా తన డ్యాన్స్ , నటనతో మంచి క్రేజ్ సంపాదించుకుంది. ఈ మూవీ తర్వాత ఈ అమ్మడుకు అవాశాలు క్యూ కట్టాయనే చెప్పాలి. దీంతో వరసగా సినిమాలు చేస్తూ టాలీవుడ్ క్రేజీ హీరోయిన్‌గా సత్తా చాటింది.ఇక పెళ్లి సరడమూవీతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి ఎట్రీ ఇచ్చిన ఈ చిన్నది. మొదటి సినిమాతోనే తన అందంతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది.అంతే కాకుండా తన డ్యాన్స్ , నటనతో మంచి క్రేజ్ సంపాదించుకుంది. ఈ మూవీ తర్వాత ఈ అమ్మడుకు అవకాశాలు క్యూ కట్టాయనే చెప్పాలి. దీంతో వరసగా సినిమాలు చేస్తూ టాలీవుడ్ క్రేజీ ఈ మూవీ తర్వాత ఈ ముద్దుగుమ్మ ధమాకా సినిమాలో నటించి, ఓవర్ నైట్ స్టార్ హీరోయిన్ అయిపోయింది. ఇక దీని తర్వాత స్కంద, గుంటూరు కారం ఇలా చాలా సినిమాల్లో నటించడమే కాకుండా పుష్ప2లో స్పెషల్ సాంగ్‌తో అందరినీ ఆకట్టుకుంది. ఈ మూవీలో ఈ అమ్మడు తన గ్లామర్, డ్యాన్స్‌తో అదరగొట్టిందనే చెప్పాలిఈ మూవీ తర్వాత ఈ ముద్దుగుమ్మ ధమాకా సినిమాలో నటించి, ఓవర్ నైట్ స్టార్ హీరోయిన్ అయిపోయింది. ఇక దీని తర్వాత స్కంద, గుంటూరు కారం ఇలా చాలా సినిమాల్లో నటించడమే కాకుండా పుష్ప2లో స్పెషల్ సాంగ్‌తో అందరినీ ఆకట్టుకుంది. ఈ మూవీలో ఈ అమ్మడు తన గ్లామర్, డ్యాన్స్‌తో అదరగొట్టిందనే చెప్పాలి.ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ చేతినిండా సినిమాలతో ఫుల్ బిజీ బిజీగా గడిపేస్తుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ, తన క్యూట్ క్యూట్ ఫొటోస్ షేర్ చేస్తూ తన అభిమానులు ఎంటర్టైన్ చేస్తుంటుంది.ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ చేతినిండా సినిమాలతో ఫుల్ బిజీ బిజీగా గడిపేస్తుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ, తన క్యూట్ క్యూట్ ఫొటోస్ షేర్ చేస్తూ తన అభిమానులు ఎంటర్టైన్ చేస్తుంటుంది.అయితే తాజాగా ఈ బ్యూటీ తన ఇన్‌స్టాగ్రామ్‌లో స్టైలిష్ లుక్‌లో ఉన్న క్యూట్ ఫొటోస్ షేర్ చేసింది. అందులో ఈ ముద్దుగుమ్మ అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. అంతలా చీరకట్టుల చాలా అందంగా ఉంది. ప్రస్తుతం ఈ ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.అయితే తాజాగా ఈ బ్యూటీ తన ఇన్‌స్టాగ్రామ్‌లో స్టైలిష్ లుక్‌లో ఉన్న క్యూట్ ఫొటోస్ షేర్ చేసింది. అందులో ఈ ముద్దుగుమ్మ అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. అంతలా చీరకట్టుల చాలా అందంగా ఉంది. ప్రస్తుతం ఈ ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి

# ఆ సినిమాతో నా చదువు ఆపేయాల్సి వచ్చింది



ప్రేమమ్ సినిమాతో సినీరంగుల ప్రపంచంలోకి అడుగుపెట్టిన అనుపమ.. 2015లో స్టార్ స్టేటస్ అందుకుంది. తెలుగు, తమిళం, మలయాళంలో వరుస ఆఫర్స్ అందుకుని ఈ బ్యూటీ రోజు రోజుకు మరింత పాపులర్ అయ్యింది. చూడచక్కని రూపం.. అద్భుతమైన నటనతో కట్టిపడేసింది ఈ వయ్యారి.ప్రేమమ్ సినిమాతో సినీరంగుల ప్రపంచంలోకి అడుగుపెట్టిన అనుపమ.. 2015లో స్టార్ స్టేటస్ అందుకుంది. తెలుగు, తమిళం, మలయాళంలో వరుస ఆఫర్స్ అందుకుని ఈ బ్యూటీ రోజు రోజుకు మరింత పాపులర్ అయ్యింది. చూడచక్కని రూపం.. అద్భుతమైన నటనతో కట్టిపడేసింది.ప్రేమమ్ సినిమాతో సినీరంగుల ప్రపంచంలోకి అడుగుపెట్టిన అనుపమ.. 2015లో స్టార్ స్టేటస్ అందుకుంది. తెలుగు, తమిళం, మలయాళంలో వరుస ఆఫర్స్ అందుకుని ఈ బ్యూటీ రోజు రోజుకు మరింత పాపులర్ అయ్యిందినెతీ. చూడచక్కని రూపం.. అద్భుతమైన నటన తో కట్టిపడేసింది.కానీ అనుపమకు అనుకున్నంతగా సరైన బ్రేక్ మాత్రం రాలేదు. ఇప్పటివరకు అనేక హిట్ చిత్రాల్లో నటించిన అనుపమకు.. స్టా్ర హీరోల సినిమాల్లో మాత్రం ఛాన్స్ రాలేదు. 2015లో 'ప్రేమమ్' సినిమాతో ఆమె సినీరంగుల జీవితాన్ని ప్రారంభించింది. ఈ మూవీ భారీ విజయాన్ని అందుకుంది.కానీ అనుపమకు అనుకున్నంతగా సరైన బ్రేక్ మాత్రం రాలేదు. ఇప్పటివరకు అనేక హిట్ చిత్రాల్లో నటించిన అనుపమకు.. స్టా్ర హీరోల సినిమాల్లో మాత్రం ఛాన్స్ రాలేదు. 2015లో 'ప్రేమమ్' సినిమాతో ఆమె సినీరంగుల జీవితాన్ని ప్రారంభించింది. ఈ మూవీ భారీ విజయాన్ని అందుకుంది.ఆ తర్వాత తెలుగులో శతమానం భవతి సినిమాతో కథానాయికగా పరిచయమైంది. తెలుగుతోపాటు తమిళం, కన్నడ, మలయాళం భాషలలో పలు చిత్రాల్లో నటించి మెప్పించింది. ప్రస్తుతం సౌత్ ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్లలలో ఒకరిగా మారింది.ఆ తర్వాత తెలుగులో శతమానం భవతి సినిమాతో కథానాయికగా పరిచయమైంది. తెలుగుతోపాటు తమిళం, కన్నడ, మలయాళం భాషలలో పలు చిత్రాల్లో నటించి మెప్పించింది. ప్రస్తుతం సౌత్ ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్లలలో ఒకరిగా మారింది.అనుపమ పరమేశ్వరన్ కేవలం 19 సంవత్సరాల వయసులోనే హీరోయిన్ అయ్యింది. మలయాళ 'ప్రేమమ్' ఆమె జీవితాన్ని మార్చేసింది. ఈ సినిమాలో కనిపించింది కాసేపు మాత్రమే అయినప్పటికీ అందరి దృష్టిని ఆకర్షించింది.అనుపమ పరమేశ్వరన్ కేవలం 19 సంవత్సరాల వయసులోనే హీరోయిన్ అయ్యింది. మలయాళ 'ప్రేమమ్' ఆమె జీవితాన్ని మార్చేసింది. ఈ సినిమాలో కనిపించింది కాసేపు మాత్రమే అయినప్పటికీ అందరి దృష్టిని ఆకర్షించింది.ప్రేమమ్ సినిమా తర్వాత అనుపమకు వరుస ఆఫర్స్ రావడంతో కాలేజీ చదువును సగంలోనే వదిలేయాల్సి వచ్చింది. అనుపమకు సినిమా అంటే చాలా ఆసక్తి ఉండేది. ఆమె 'మణియరళియే అశోకన్' సినిమాకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశారు. ఈ సినిమాలో ముఖ్య పాత్ర పోషించింది.ప్రేమమ్ సినిమా తర్వాత అనుపమకు వరుస ఆఫర్స్ రావడంతో కాలేజీ చదువును సగంలోనే వదిలేయాల్సి వచ్చింది. అనుపమకు సినిమా అంటే చాలా ఆసక్తి ఉండేది. ఆమె 'మణియరళియే అశోకన్' సినిమాకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశారు. ఈ సినిమాలో ముఖ్య పాత్ర పోషించింది.

# సారీ సార్ నేను ఇంటికి వెళ్ళిపోతా



బిగ్ బాస్ సీజన్ 9 నుంచి ఊహించని ఎలిమినేషన్స్ జరుగుతున్నాయి. హౌస్ నుంచి ఇప్పటికే చాలా మంది ఎలిమినేట్ అయ్యి బయటకు వచ్చారు. ఇక గతవారం హౌస్ నుంచి దివ్వెల మాధురి ఎలిమినేట్ అయ్యి బయటకు వచ్చిన విషయం తెలిసిందే.. ఇక ఈ వారం ఏకంగా డబుల్ ఎలిమినేషన్ జరగనుందని తెలుస్తుంది. ఇదిలా ఉంటే నిన్నటి ఎపిసోడ్ లో ఊహించని సంఘటన జరిగింది.. హౌస్ నుంచి రాము రాథోడ్ సెల్ఫ్ ఎలిమినేట్ అయ్యి బయటకు వచ్చాడు. హౌస్ లో ఉండలేకపోతున్నా.. ఒంటరిగా ఫీల్ అవుతున్నా అని ఎమోషనల్ అయ్యాడు రాము రాథోడ్. నాగార్జున ఎంత బ్రతిమిలాడినా కూడా.. నేను ఉండలేనంటూ బిగ్ బాస్ హౌస్ నుంచి బయటకు వచ్చేశాడు రాము రాథోడ్. అయితే వెళ్తూ వెళ్తూ పాట పాడి అందరూ ఎమోషనల్ అయ్యేలా చేశాడు రాము రాథోడ్.బాలయ్యకు లవర్‌గా, తల్లిగా నటించిన యంగ్ హీరోయిన్ ఎవరో తెలుసా.?నాగార్జున రామును హౌస్ లో ఉంచడానికి చాలా ప్రయత్నించాడు. అయినా కూడా రాము వినలేదు.. ఉండలేను సార్.. మా అమ్మ, నాన్న గుర్తొస్తున్నారు సార్ అంటూ ఎమోషనల్ అయ్యాడు రాము రాథోడ్. రాముని కన్వెన్స్ చేయడానికి చాలాసేపు ప్రయత్నించారు నాగార్జున. అయితే రాము ఎంత చెప్పినా కూడా వెళ్తానని తీవ్ర భావోద్వేగానికి గురయ్యాడు. ఇంటిని బాగా మిస్ అవుతున్నావా? ఇంటికి వెళ్లిపోదాం అనుకుంటున్నావా? అని అడిగారు నాగార్జున. అవును సార్.. వెళ్లిపోదాం అనుకుంటున్నా అని రాము ఆన్సర్ ఇచ్చారు.7/జీ బృందావన్ కాలనీ సీక్వెల్‌లో హీరోయిన్ ఈమేనా..! అందం అదిరిపోయిందిగా.ఇప్పుడే వెళ్ళిపోతావా.? అని నాగ్ అడగ్గా.. వెళ్తా సార్.. ఇప్పుడు వెళ్లమంటే ఇప్పుడే వెళ్లిపోతా.. అని చెప్పాడు రాము. సార్.. మాటకంటే కూడా నాకు పాటే ఇష్టం. నా మాటల్లో చెప్పాలనుకున్న భావాన్ని పాటలో చెప్తాను. ఓ నాలుగు లైన్‌లు పాడి వినిపిస్తాను అని చెప్పాడు రాము. పాడు రామూ.. పాడు.. మేమంతా వెయిట్ చేస్తున్నాం.. అని అన్నారు నాగ్. దాంతో తిన్నాతీరంబడుతలే.. కూర్చొన్నా తీరంబడుతలే.. ఏడున్నా తీరంబడుతలే.. అంటూ ఎమోషనల్ గా పాట పాడి వినిపించాడు రాము. దాంతో అందరూ ఎమోషనల్ అయ్యారు. ఆతరువాత రామును హౌస్ నుంచి బయటకు పంపారు. బిగ్ బాస్ స్టేజ్ పైకి వచ్చిన తర్వాత కూడా రాము పెద్దగా ఎవరితోనూ మాట్లాడలేదు. ఇక రాము రాథోడ్ ఒక వారానికి రెమ్యునరేషన్‌గా రూ. 2లక్షల వరకు తీసుకున్నట్లు టాక్ ఉంది.. మొత్తంగా రాము 9 వారాలు హౌస్ లో ఉన్నాడు. దాంతో మొత్తంగా రూ. 18 లక్షలు అందుకున్నట్లు తెలుస్తోంది.

# స్టార్ హీరోలు లేరు స్పెషల్ సాంగ్స్ లేవు దేశంలోనే దుమ్మురేపిన వెబ్ సిరీస్



కొత్త కొత్త సినిమాలు, రకరకాల భాషల్లో అందుబాటులో ఉన్నాయి. అలాగే తెలుగులో డబ్ అవుతున్న సినిమాలు కూడా పదుల సంఖ్యలో ఉన్నాయి. ఓటీటీలో సూపర్ హిట్ సినిమాలతో పాటు అదిరిపోయే వెబ్ సిరీస్ లు కూడా ప్రేక్షకులను అలరిస్తున్నాయి. థియేటర్స్ లో విడుదలైన సినిమాలు నెల రోజులకు ఓటీటీల్లో విడుదలై పేక్షకులను అలరిస్తున్నాయి. ఇక సినిమాలు ప్రేక్షకులను మెప్పిస్తుంటే.. వెబ్ సిరీస్ లు కూడా ఓటీటీల్లో అదరగొడుతున్నాయి. ఓటీటీలో ఇప్పటికే చాలా వెబ్ సిరీస్ లు ట్రెండింగ్ లో దూసుకుపోతున్నాయి. స్టార్ హీరోలు కూడా వెబ్ సిరీస్ ల్లో నటించడానికి ఆసక్తి చూపిస్తున్నారు. అయితే ఇప్పుడు మనం మాట్లాడుకునే వెబ్ సిరీస్ మాత్రం చాలా డిఫరెంట్.బాలయ్యకు లవర్‌గా, తల్లిగా నటించిన యంగ్ హీరోయిన్ ఎవరో తెలుసా.ఇండియాలోనే ఎక్కువ మంది చూసిన సిరీస్ ఇది. ఈ వెబ్ సిరీస్ లో పెద్ద పెద్ద స్టార్స్ లేరు.. కానీ ఓటీటీలో టాప్ లో ఉంది ఈ సిరీస్. ఇంతకూ అది ఏంటంటే.. ఈ వెబ్ సిరీస్ ఓ కోర్టు డ్రామా.. ఎపిసోడ్ ఎపిసోడ్ కు ఊహించని ట్విస్ట్ లు ప్రేక్షకులు సీట్ ఎడ్జ్ పై కూర్చోబెడతాయి. 2025లో ఇండియాలో ఎక్కువ పేక్షకులు చూసిన సిరీస్ గా నయా రికార్డ్ క్రియేట్ చేసింది ఈ సినిమా. ఈ వెబ్ సిరీస్ ఏకంగా 27.7 మిలియన్ల యూనిక్ యూజర్లతో టాప్ ప్లేస్ లో చోటు సంపాదించుకుంది. ఇంతకూ ఈ వెబ్ సిరీస్ ఏదో కాదు.బాలీవుడ్ లో తెరకెక్కిన క్రిమినల్ జస్టిస్: ఎ ఫ్యామిలీ మ్యాటర్. ఈ సిరీస్ లో పంకజ్ త్రిపాఠీ ప్రధాన పాత్రలో నటించారు. ఓర్మాక్స్ మీడియా టాప్ 50 స్ట్రీమింగ్ ఒరిజినల్స్ లిస్ట్ లో క్రిమినల్ జస్టిస్ టాప్ లో ఉంది. ఈ కోర్టు డ్రామా 27.7 మిలియన్ల యూనిక్ యూజర్లను ఆకట్టుకుంది. ఈ ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ జియోహాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. ఇప్పటికీ ఈ వెబ్ సిరీస్ ను ప్రేక్షకులు ఆసక్తిగా వీక్షిస్తున్నారు. తెలుగులోనూ ఈ సిరీస్ అందుబాటులో ఉంది. ఈ సిరీస్ తర్వాత పంచాయత్ సీజన్ 4' 23.8 మిలియన్ల యూజర్లతో, బాబీ డియోల్ నటించిన ఏక్ బద్నామ్ సీజన్ 3 పార్ట్ 2' 27.1 మిలియన్ల వ్యూయర్స్ తో టాప్ లో ఉన్నాయి.

**Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,**

**Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com**